

ఆంధ్రసచిత్రవార పత్రిక

23-11-62 25 నయాపైసలు

[illegible] సీరియల్ ప్రారంభం





చందాదారులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలకు చందాదారులగ చేర్చుకొనుమని మా పాఠకులలో చాలమంది వ్రాస్తున్నారు. మా పాఠకులను ఈ క్రింది సూచనలను గుర్తించి మాతో సహకరించవలసిందిగా కోరుచున్నాము.

1 ఆంధ్ర సచిత్ర వారపత్రికకు గాని, భారతి మాసపత్రికకు గాని 6 నెలల కన్న తక్కువ చందా స్వీకరింపబడదు. క్రింద తెలుపబడిన చందా వివరములకన్న తక్కువ సొమ్ము పంపినచో, మనిఆర్డరు కమీషను తగ్గించుకొని సొమ్ము త్రిప్పి పంపగలము.

2 చందా సొమ్ము ముందుగా చెల్లింపవలెను. చందా సొమ్ము మాకు చేరిన తరువాతనే పత్రికలు పంపించుట ప్రారంభింపగలము. పాత పత్రికలతో ప్రారంభించుటకు వీలుపడదు.

3 ఛెక్కులు, డ్రాఫ్టులు, పోస్టల్ ఆర్డర్లు పంపించువారు "మేనేజరు, ఆంధ్రపత్రిక" కు చెల్లింపబడునట్లు పంపించవలెను.

4 చందాదారులగ చేర్చుకొనబడిన వెంటనే ప్రతివారికి ఒక ప్రత్యేకమైన చందా నంబరు ఇవ్వబడును. మీరు వ్రాయు ప్రతి ఉత్తరములోనూ, పంపించు మనిఆర్డరు కూపనులోనూ మీ చందా నంబరు ఉదహరించవలెను. చందానంబరు ఉదహరించని ఉత్తరముల పరిశీలన గాని, మనిఆర్డర్ల నమోదు గాని త్వరితముగ చేయలేము. కనుక విధిగా చందా నెంబరు ఉదహరించవలెనని కోరుచున్నాము.

చందా వివరములు
(పోస్టుద్వారా)

	1. నెలకు	3. మాసములకు	6. మాసములకు	సంవత్సరమునకు
	రూ.	రూ.	రూ.	రూ.
ఆంధ్రపత్రిక (దినపత్రిక)	2 - 50	7 - 00	14 - 00	28 - 00
ఆంధ్ర సచిత్ర వారపత్రిక	లేదు.	లేదు.	6 - 50	13 - 00
భారతి (మాసపత్రిక)	లేదు.	లేదు.	6 - 00	12 - 00

మేనేజరు,
ఆంధ్రపత్రిక.



నీల్-కాల్ సిరా

సిరాలన్నిటిలో ప్రశస్తమైనది

ఉచితం

నీల్-కాల్ సిరా 2 oz బాటిలు కొన్నవారికి, లక్ష్మి, గణేశ్, వెంకటేశ్వర, వహీదారహమాన్, స్వప్నసుందరి మొదలగు పెద్ద సైజు (19" X 14") వర్ణ చిత్రములలో ఒకటి యివ్వబడును.

కళా పరిషత్ - తెనాలి

నెర్విటాల్

నరముల బలహీనతలకును, రక్తపోటుకును రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5-75, పోస్టేజి 1-75.

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2.

గులాబీ పూల వర్షం



ఒక పౌను గులాబీల నూనె తయారు చేయుటకు సుమారు 4000 పౌనుల గులాబీ పువ్వులు కావాలి.... కాని మనోల్లాసకరమైన గులాబీ పూల వర్షం వలె హాయి గొలుపుటకు మీకు కావలసిందల్లా ఒక గోద్రెజ్ నం. 1. సబ్బు బిళ్ల. గులాబీల మనోహరమైన కమ్మని పరిమళము దివ్యముగా తిరిగి వెదజల్లబడి సబ్బులలో రాజా యనదగు ఈ సబ్బు యందు యంత్ర మూలమున ఇమడ్చబడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతో పాటు ఈ మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు యందలి సాంప్రదాయంగా పరిశుభ్రపర్చునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధిపొందింపజేసినవి.



గోద్రెజ్
నం. 1. టాయిలెట్ సబ్బు
పెద్ద సైజు

అతి శ్రేష్ఠమైనది మరియు చౌకైనది.

గోద్రెజ్ సబ్బులకు సర్వోత్తమ నామచిహ్నము.

ఉత్తరాలు

ముఖచిత్రం

చిత్రము బాగున్నదనే చెప్పాలి. కాని, సినీ నటుడు బాలయ్య నిలబడడము సమంజసముగా లేదు. ఇ. కృష్ణారెడ్డి (బండమీదపల్లె)

* * *

"ఈవారం పత్రికలో శ్రీమతితో వేసిన బాలయ్య గారి ఫోటో హిందీనటుడు కిషోర్‌కుమారుని గుర్తుకి తెచ్చింది.

ఎస్. హెచ్. ప్రసాద శర్మ (హైద్రాబాదు)

* * *

ముఖచిత్రం చాల అసందర్భంగాను, అనుచితం గాను ఉంది. అయినా ఆకర్షణీయంగా కూడా ఉంది.

దన్నపనేని మోహనరంగారావు (సీతానగరం)

* * *

సినీనటుడు బాలయ్యని పరిచయం చేసినందుకు సంతోషం. కాని, ఆయన ఏ కులస్తుడో మాకు తెలియపరచలేదు. త్వరలో పాఠకులకి తెలియపరుస్తారని ఆశిస్తున్నాను.

జి. ఎస్. రావు (హైద్రాబాదు)

కులంతో ప్రమేయం లేదు.

* * *

సీరియల్ కథ

బంగారుపంజరం చాల బాగుగా యున్నది. ముఖ్యంగా "నిర్మల గర్భంపండలేదు. వీణానాదం మరి ఆ ఇంట్లో వినబడలేదు. అంతా శూన్యమే. ఆమె కన్నీ దూరమే అయ్యాయి. సకల సౌభాగ్యాలు ఉన్నాయి......వాటిని చూస్తుంటే దూరంగా పారిపోవాలనిపిస్తోంది. తిరిగి అమావాస్యనాటి చీకటి ఆవరించిం దా గృహంలో. పారిపోవాలి......పారిపోవాలి ఎక్కడికి? ఆమెను బంధిస్తున్నట్లున్న అత్తమామలు, సిగ, మాలతి ముఖ్యంగా వారు ... తను వెళ్ళలేదు. ఇదొక బంగారు పంజరం...తనకు స్వేచ్ఛలేదు"

ఇది చదువుతున్నప్పుడు నాకు ఎదట లేనటువంటి దుఃఖం ప్రజ్వరిల్లింది. కథ చదువుతున్నప్పుడు......"పశేషం" అని చూసి, మిమ్ముల్ను నిజంగా (మనసులో) తిట్టుకొన్నానంటే నమ్మండి.

జి. ప్రభాకర శర్మ (నెల్లూరు)

కథలు

'జీవితం' అనే కథ చదివాను. అది చదివినప్పటి నుండి నా మనస్సు ఆందోళనగ ఉన్నది. మా అన్నయ్యే ఈ కథ వ్రాసినట్లున్నది.

కె. సుమతి (కాకినాడ)

* * *

'బుర్రకథ' చదువుతూంటే ఎటువంటి ఉత్తముడైనప్పటికీ పురుషునివెంట పోరాదని తెలుసుకున్నాము. ఎంతో ధనవంతుడు, విద్యావంతుడు, సద్గుణుడగు హిరణ్మయబాబు ఒక అబల అయిన సంధ్యను ఎవ్వరూ లేని కటికచీకటిలో చెర బట్టబోయి దుర్మార్గానికి పాలు పడడము, రోడీ అయిన సుశేన్ అప్పుడు సంధ్యకు సహాయపడి చెల్లీ! అని సంబోధించి సన్మార్గానికి పాల్పడడము నన్ను ఆశ్చర్య సముద్రములో ముంచివేశాయి.

జి. శాయికుమారి (కమలాపురము)

* * *

"సమ్మక్రదోహం" కథ అత్యుత్తమమైనది. రచయితకి మా అభివందనములు.

శ్రీమతి అన్నపూర్ణ, ఎ. వి. రంగయ్య (గుంతకల్లు)

సరాగమాల

నా విమర్శను సవాలుచేస్తూ రంగారావుగారు "కదన కుతూహల రాగం హరికాంభోజి జన్యం అనీ, ధీరశంకరాభరణ జన్యం కాదనీ" వ్రాసినారు. పైగా నేను పొరబడ్డానని వ్రాసినారు. కదనకుతూహలం రాగంలో కైశిక నిషాదం వస్తుందా? కర్ణాటక సంగీతంలో మురళివాద్యం నేను కృషి చేస్తున్నవాణ్ణి. కదన కుతూహలం మూర్ఛన:—

ద శు చ కా అం పం

—స రి మ ద ని గ ప స—

కా చ పం శు అం చ

— స ని ద ప మ గ రి స—

గ్రంథములలో కొన్నిచోట్ల అచ్చు పొరపాట్లు జరుగవచ్చును. అలాగే ఏకా సుబ్బారావుగారి విద్యాదర్పణములో కూడా జరిగియుండవచ్చును. అయినా వేరొక పుస్తకం చూద్దాం. ఉదాహరణకు శ్రీ పార్థసారధి దంపతులు వ్రాసిన గాన కళాబోధినిలో 665 పేజీలో 34 వ నెంబరు జన్య రాగం "కదన కుతూహలం" (మేళకర్త నెం. 29 జన్యం అని వ్రాసిఉంది) 29 వ మేళకర్త "ధీరశంకరాభరణం." రంగారావుగారు ఎవరైనా సంగీతజ్ఞులను అడిగిచూస్తే సరి. విషయం తెలుసుకోకుండా కర్ణాటక సంగీతంపై దండయాత్ర చెయ్యవద్దు.

జి పి. దాస్ (విజయనగరం)

* * *

"జోల పాడేను నిదురించు బాబు", "నీకు వెలిగింపు", "ఈనాటి హాయి జాబిల్లి రేయి" అను పాటలు "కుంకుమరేఖ" లోనివిగా వింటున్నాము. కాని అవి ఆ సినిమాలో లేవు. సినిమాలో ఇన్ని పాటలు కట్ చేశారంటే చాల ఆశ్చర్యంగా ఉంది. ఈ సందేహాన్ని వెంటనే తీరుస్తారని ఆశిస్తాను.

కె. మాలతి (పాలకొల్లు)

వేసక్టమీ

"వేసక్టమీ" అను వ్యాసం చాలా బాగుంది. డాక్టరుగారు అందరకూ తెలిసేలా సులభశైలిలో వ్రాసి, అసలు విషయాలను తేలికగా అర్థమయ్యేలా విశదీకరించారు. ఈనాడు 'కుటుంబ నియంత్రణం' గురించి చాలామంది యథార్థ విషయాలను తెలుసుకోలేక, అనేక రకాలుగా అపోహలు పడుతున్నారు. ఈ సమయంలో డాక్టరుగారు దానిని గురించి విపులీకరించడం ఎంతో మార్గదర్శకంగాఉంది! అనేక అభిప్రాయ భేదాలతో సతమతమవుతున్న సామాన్య జనానికేకాక, అందరకూ ఈ వ్యాసం ఎంతో జ్ఞానోదయాన్ని కల్గించింది. ఇది చదివిన తరువాత, ప్రతి ఒక్కరూ డాక్టరుగారి సలహా ప్రకారం నడుచుకుంటే బాగుంటుందన్న నిర్ణయానికి వస్తారు.

—తంగెళ్ల పాండురంగశర్మ (విజయవాడ) ★

ఉచితం



వివిధ ఆకర్షణీయమైన రంగులలో నియమిత పరిమాణములలో శాలువలు కొనండి. ధర. రు. 7/—పోస్టేజి రు. 1/50. 2 శాలువలు రు. 13/—పోస్టేజి రు. 2/— 3 శాలువలు రు 18/— పోస్టేజి ఉచితం. ప్రతి శాలువతో ఒకకొత్త సంవత్సరం డైరీ ఉచితం. మీఅడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

HIMALAYAN FABRICS
(APW) Faridabad (Near Delhi)

కుటికురా
ఆయింట్‌మెంట్
చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.




మూటవది సంవత్సరాలు: ఇంతకాలంగా ప్రపంచమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట!

కుటికురా అయింట్‌మెంట్ చర్మంలో నిచ్చే క్రిములను నాశనంచేస్తుంది. మూరేడు కాయలూ, మొటిమలూ, గజ్జి మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్లీ రాకుండా చేస్తుంది. దీనిలోగల క్రిమిసంహార మానెలు, ఒరపును, చమట పొక్కులను, పురుగుల కాట్లనూ నయంచేస్తాయి; కోతలూ, కాల్పులను మాన్పుతాయి.


కుటికురా ఆయింట్‌మెంట్

కుటికురా టాల్కం పౌడరు డబ్బా కొనండి — కుటుంబానికి అంతటికీ ఉపయోగపడే బహుళ వినియోగ టాల్కం పౌడరు



NATIONAL CO

నోపిన్



కాల్ కెమికో వారి బాధా నివారిణి
కండరముల నెప్పి, సియాటికా, గుండె జలుబు మొ॥ వాటికి త్వరగా నివారిణి

మార్గ్యూఎన్టమ్



నీమ్ క్రీమ్

దురదలు, పొంటిమలు, స్ఫోటకపు మచ్చలు, కురుపులు, గాయములు, పుండ్లు, మొ. వాటికి

కాల్ కెమికో వారి వస్తువులు— మార్గ్యూఎన్టము తయారు చేయువారు.

CF-2TL-61

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు—1

కొఠారి వారి సూపర్ ఫాస్ఫేట్

రెడీస్టాకులనుండి లభించును.

పాలిథైన్ లైనింగ్‌గల లేక లేని 100 కిలో లేక 50 కిలో ప్యాకింగులలో సూపర్ ఫాస్ఫేట్ పౌడర్ లేక నూకలు లభించును. ఎక్కువ పరిమాణము కొనువారికి ప్రత్యేకరేట్లు. వివరములకు:

బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఫర్టిలైజర్ డిపార్టుమెంట్, ఓరియంటల్ బిల్డింగ్స్, అర్మీనియన్ వీధి, మద్రాసు-1


వారితోగాని లేక వారి అధికారము పొందిన డీలర్లతోగాని సంప్రదించండి

చెవుడు

కు ఉత్తమ చికిత్సా విధానం మామూలు వినికిడిశక్తిని మరల చేకూర్చగలదు. పరీక్షార్థ కోర్సు రు. 17-97. పూర్తి కోర్సు రు. 147-97.

Dr. Sherman, F.C.S. (U.S.A.)
181, R. N. Guha Road,
Calcutta-28

యూనిటి సేఫ్టీ పిన్నులకు బదులు మరొకటి లేదు



- ★ సాటిలేని నాణ్యత
- ★ తిరుగా చేయబడ్డ పైభాగం
- ★ సూది మొనలు
- ★ దట్టమైన పూర్తి నికెల్ ప్లేట్
- ★ ఒకటో రకపు ఫినిష్

'యూనిటీ' ట్రేడు మార్కుతో భారత దేశంలో తయారుచేయబడినవి

గెస్ట్, కీన్, విలియమ్స్, లిమిటెడ్, పో. బాక్సు నెం. ..., బొంబాయి

'యూనిటీ' రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు నెటిల్‌ఫోల్డ్స్ లిమిటెడ్ వారిది. రిజిస్టర్డ్ వాడకదారు:- గె... కీ..., విలియమ్స్, లిమిటెడ్

ఆంధ్రసచిత్రవార

పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
*
శుక్రవారం: 23—11—62
శుభకృత్ సం॥ కార్తీక॥ బ॥ ద్వాదశి
సంపుటము : 55 సంచిక : 12
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు .
శివలెంక రాధాకృష్ణ
*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రూ. 20.00. (విమానంద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50, ఆస్ట్రేలియా: 135.00.)

*

విడిప్రతి : 25 న.పై.

సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



పద్మనాభం.

మనలోమాట

ఈ వారం అపరాధ పరిశోధకుని అనుభవాల సీరియల్ కథ ప్రారంభిస్తున్నాము. దీనితర్వాత మరికొన్ని యదార్థ గాథలు ప్రచురించగలమని కూడా ఆశిస్తున్నాము.

* * *

'వేసక్టమీ' వ్యాసంమీద చాలా ఉత్తరాలు వస్తున్నాయి. కుటుంబ నియంత్రణ మన దేశానికి చాలా అవసరం అని ఒప్పుకోనివారు ఎవరో కాని ఉండరు. కాని, 'వేసక్టమీ' ఆపరేషన్ విషయమై చాలా అపోహలు ఉన్నాయి. వాటిని పోగొట్టేందుకు ఈ వ్యాసం తోడ్పడితే చాలు.

* * *

రూ 350/- బహుమతి పొందిన నవల త్వరలో ప్రచురణ మొదలుపెడ్తాం. ఈ నవల రచయిత ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు సుపరిచితులే!

లోకంపోకడ



ఏమండోయ్ ! సిపాయిలుగారూ ! దగ్గర్లో ఏదేనా సైనిక భర్తీ కేంద్రం ఉందా ? నేను సైన్యంలో చేర్తాను……

విషయానుక్రమణిక


ఆశాంతి కపోతాన్ని గుండేసి కొట్టేసింది నెహ్రూయే ... నేకాదుసుమా!!
ఆసియా ఐక్యతా వృక్షం
చైనా
దురాక్రమణ
లాహిరియాంకు కెనెడీ మాక్మిలన్ లిద్దర్నీ యింటకొచ్చి ముద్దెట్టు కోవాలని వుందట!
పరవాన సాన్నం కాస్త యిబ్బంది కలిగేస్తుం దేమో?
నేను భోం చేస్తాను. నాపొట్టలో మీరంతా సహజీవనం చెయ్యొచ్చును...
ఆసియాలోని చిన్నరాజ్యాలు
చైనా తిమింగలం

ప్రజల ఉత్సాహాన్ని ఉపయోగించుకోలేని ప్రభుత్వం: రక్షణావసరాలేమిటో తెలియని రక్షణశాఖ

శ్రీ కృష్ణ

ఇప్పుడు చెప్పుకోదగ్గ విషయాలు రెండే ఉన్నాయి. ఒకటి చైనా చేస్తున్న దురాక్రమణ, రెండు దాన్నెదుర్కొనేందుకుగాని, ప్రజల్లో ఉత్సాహం యుద్ధోన్ముఖం చేసేందుకుగాని ప్రభుత్వంతయారు కాకపోవటం.

ఈరోజున కనిపిస్తున్న ప్రజా చైతన్యంతో పోలిస్తే ఆనాడు గాంధీమహాత్ముడు కొనసాగించిన బ్రిటిష్ వ్యతిరేకోద్యమం జోరు తేలిపోతుంది ముతక, మురికి దుస్తులు ధరించిన స్త్రీ పురుషులు వరసల్లో నిలబడి జాతీయ రక్షణ నిధికి వెండి, బంగారం, సొమ్ములు అర్పించటానికి ఈ విలేఖరి ప్రత్యక్షసాక్షి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బీదా బిక్కీయే ఇప్పుడు దేశరక్షణకోసం తనకున్న ధన్నం అంతా కుమ్మరిస్తున్నది. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో ఉద్యోగులంతా ఈ దేశరక్షణ నిధికి తమ శక్తికిమించిన త్యాగాలు చేస్తున్నారు.

పెరల్ హార్బర్ ముట్టడికి తరువాత రోజుల్లో అమెరికాలో సైనిక సమీకరణ కేంద్రంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం ప్రాణాలర్పించ సంసిద్ధులైన యువక సమూహం బారులుతీర్చి నిలబడేవారు. భారత దేశ రక్షణకే గాక వీలైతే చైనాను దాని సరిహద్దులదాకా తరిమికొడ్తామనే ఉద్రేకంతో ఉత్సాహంతో ఉరకలువేస్తూ యువక సమూహం సైనిక సమీకరణ కేంద్రాల్లో బారులుతీర్చి నిలబడి అనుజ్ఞకోసం వేచిఉండటం చూస్తే నాకు పై సన్నివేశం, ఆనాటి సందడి జ్ఞాపకం వచ్చాయి. దేశంలో ఎటువంటి ఇంకా అవాంఛనీయ స్థితి ఏర్పడలేదు. లాభ ప్రధానమైన వ్యాపారవర్గం కూడా ఇంతవరకు నిస్వార్థబుద్ధితోనే ఉంది. దీనికి వ్యతిరేకంగా మహా వటవృక్షపు పార్టీ. ..అదే కాంగ్రెస్... లోని సభ్యులు లోగడ ఎన్ని త్యాగాలు చేశారో ఏమో ఇంకా త్యాగం చేయటానికి, మాత్రం వాళ్ళు ఇష్టపడటం లేదు. అందుకు వాళ్ళు సిద్ధంగాను లేరు. ఉదాహరణకు పార్లమెంటునే తీసుకుందాం. సభ్యులంతా కనీసం ఒకరోజు భత్యమైనా దేశరక్షణ నిధికి ఇచ్చారా? మరి ఈ చైతన్యానికి తగ్గట్టు ప్రధానమంత్రిమాత్రం ఏంచేస్తున్నారు? తన 52 సభ్యుల మంత్రిమండలితో తిరిగ్గా 'పేషన్స్' ఆడటంతో ఆయనకు తీరికే ఉండటంలేదు మరి!

'ఏ పేషన్స్' ఆటకైనా ఆడపా దడపా పేక ముక్కలు కలపాల్సి వస్తుంది. అదే ప్రధాన మంత్రికి ఇష్టంలేనిపని.

స్వాతంత్ర్యం తెచ్చుకున్న తర్వాత ఇప్పటి వరకూ—పార్లమెంటరీ ప్రజాస్వామ్య సత్సంప్రదాయాలను పాటించేందుకుగాను పదవీ త్యాగం చేసిన కాంగ్రెస్ సభ్యులు చాలా అరుదు. ఒకానొక రైలు ప్రమాదంపైన చెలరేగిన విమర్శల దుమారం కారణంగా అప్పటి రైల్వేమంత్రిత్వానికి ఇప్పటి దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా యిచ్చిన విషయం తెలిసింది ఆ సంప్రదాయానికి అంతటితో చెల్లు. మళ్లీ దాని ముఖం చూచినవాడుంటే ఒట్టు! విపరీతంగా రైలు ప్రమాదాలు జరుగుతున్నందున రాజీనామా యివ్వాలని ఒకప్పుడు అంటే అప్పటి రైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రాం, రాజీనామా విషయం దేవుడెరుగు—అలా అన్నవాళ్లమీద విరుచుకుపడ్డారు. ఇంక కేంద్రమంత్రి శ్రీ హాఫీజ్ ఇబ్రహింకేమో విమర్శించేవాళ్లంటే ఒళ్లు మంట. ఒకప్రక్కన దేశంలోని ప్రజలంతా తమ సర్వస్వాన్ని ధారపోస్తుంటే ఈ మంత్రివరులకు కాస్త కష్టపడటమన్నా ఇష్టం లేదు. ఎవర్నన్నా రాజీనామా ఇమ్మని అడగటం తమ ఘరానాకు లోప మన్నట్టు మన ప్రధాని భావిస్తారయ్యో!

కొన్ని వారాలపాటు అనుయాయులు పోరగా పోరగా ప్రధానమంత్రి, శ్రీ కృష్ణమీనన్‌ను రక్షణ శాఖనుంచి తప్పించి ఆయనకో రక్షణ ఉత్పత్తి విభాగం అనే సరికొత్త పదవిని కట్టిపెట్టి తామే రక్షణశాఖ చేబట్టారు

1962 జూన్ 23న, రాజ్యసభలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి "జనవాక్యం కర్తవ్యంగా నడిచే భారతదేశంలో ఏ భారతీయ ప్రభుత్వమూ కూడా ఏ ఒక్క విషయాన్ని విస్మరించలేదని" గమనించవలసిందిగా అమెరికా, బ్రిటన్‌లను హెచ్చరించారు అయినా దేశంలో అధిక సంఖ్యాకులు, ఒక్క కమ్యూనిస్టులు మినహా—అన్ని రాజకీయ వర్గాలూ అర్థించినా, ప్రధాన మంత్రి శ్రీ కృష్ణమీనన్‌కు కొన్నాళ్లపాటు తన మంత్రిమండలిలోనే ఉంచేశారు. ప్రధానమంత్రి ఈ చేతకు వ్యాఖ్యానం ఒక్కటే ఈ దేశంలో జనవాక్య మనేదే లేదనో ఉన్నదానికి తాను అతీతంగా ఉండగలననో ప్రధాన

—55 పేజీ చూడండి



చైనా దౌష్ట్యం భారత ప్రజలలోని దేశభక్తిని ఎంతగానో పెల్లుబికేటట్లు చేసింది. నేడు మన దేశ సమైక్యతకు చిహ్నంగా ఉండగలిగిన వ్యక్తి జవహర్‌లాల్ నెహ్రూ ఒక్కరే అని వేరే చెప్పటం అనవసరం. ప్రజలు ఆయన నాయకత్వం పట్ల చూపుతున్న విశ్వాసం వమ్ముకాజాలదు. ఈ నెల 14వ తేదీన జరిగిన ఆయన 74వ జన్మదినం ఆయన జీవితంలో అపూర్వ విశేషం గలది.

విచిత్ర వివాహం

శ్రీ 'యు'

[ఈ యథార్థ గాథ రచయిత ప్రస్తుతం 'ప్రయివేట్ డిటెక్టివ్'గా పనిచేస్తున్నారు. పోలీసు అధికారిగా పనిచేసి రిటైరయిన తర్వాత ఈ వృత్తి అవలంబించారు. ఈ క్రింది కథ వారి అనుభవాలలో ఒకటి. కారణాంతరాలవల్ల ఆయన నిజమయిన పేరు బదులు 'యు' అనే అక్షరం వాడుతున్నారు. 'యు' అంటే ఇంగ్లీషులో 'మీరు' అని అర్థం వస్తుంది!]

యదార్థమైన అపరాధ పరిశోధక గాథ ప్రారంభం !

ఈ కథ మొదలుపెట్టబోయేముందు నాలుగు మాటలు చెప్పదలచుకున్నాను. నేనేం పెద్ద రచయితను కాను. కవినీ కాను. చెప్పదలచుకున్నదేదో మాటగా చెప్పటమే తప్ప ఓ గాథగాకూడా అల్లలేనేమో. నేను పోలీసు అధికారిగా పనిచేసి రిటైరయ్యాను. నా ఉద్యోగ కాలంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. హత్యలతో సైతం కొన్ని నేరాలను పరిశోధించి నేరస్తులను అప్పగించేవాడిని. ఉద్యోగ విరమణ తరువాతకూడా, కొన్ని బహువిచిత్రమైన నేరాలను పరిశోధించే అవకాశం కల్గింది.

నిత్యజీవితంలో మనం ఊహించలేని అతి స్వల్పమైన విషయాలే అనేక విషమ పరిస్థితులకు ఆటపట్టు కావచ్చు. సమాజంలోని కొన్ని ఇబ్బందులను కొంతమంది స్వార్థపరులు తమ కనుకూలంగా ఉపయోగించుకుని సంసారాలను ఎలా ఛిన్నాభిన్నం చేశారో— ఆ విషయాన్ని ఇప్పుడు నా పరిశోధనా కథనం 'విచిత్ర వివాహం'లో చెప్పదల్చుకున్నాను. ఏనాడో ఓనాడు ఏ కొందరికైనా ఇలాంటి వ్యక్తులు, స్వలాభులు తటస్థపడితే వారినుండి తప్పుకొని తమ భవిష్యత్తులను రక్షించుకుంటారనేదే నా ఆశ.

* * *

వివాహమనేది అతి పవిత్రమైన వ్యవస్థ అనేది అందరికీ తెలిసిందే; అందులోనూ హైందవ కుటుంబాల్లో మరీను. వివాహాలు విధికృతాలని, విధి నిర్ణయాలనీ అంటూ ఉంటారు. మానవుడు తన జీవితాన్ని సుఖప్రదం చేసుకోవాలంటే వివాహమే మార్గంగా ఎన్నుకుంటాడు. ఎవరెవరి తాహతులకు తగినట్లుగా వారు వివాహాలు జరిపిస్తారు. తతంగమంతా ఒకటే. పేదింటి పెళ్లి పసుపుకొమ్ముతో జరిగితే, గొప్పింటితో వేలు, లక్షలు ఖర్చుచేస్తారు.

అయితే ఈరోజుల్లో ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు కావటం చాలా కష్టం. డబ్బుంటే అందంలేదని, చదువు సంస్కారం లేదని, ఇంకా ఎన్నో కారణాలచేత ఎన్నో సంబంధాలు తిరిగిపోతుంటాయి. ఆడపిల్లకు 18 ఏళ్ళు వచ్చాయా అంటే తల్లిదండ్రులకు ఆ పిల్ల పెళ్లి విషయం గుండెలమీద కుంపటి అయి కూర్చుంటుంది. మగపిల్లవాని తల్లిదండ్రుల చుట్టూ తిరగటం, జాతకాలు చూసుకోవటం కష్టంకై అతగలవారు జాతకాలు కుదరలేదని వంకపెట్టో, అమ్మాయి నచ్చలేదనో, సంబంధాలు త్రోసివేయటం పరిపాటై పోయింది.

అలా పెళ్లికాని పిల్లలు ఏంచేస్తారు? పైకి చెప్పలేక లోలోన కుమిలిపోతారు. గుండెలమీద కుంపటిలా ఉన్న కుమార్తెలను ఏ అబ్బాయి చేతిలోనన్నా పెట్టి బరువు దింపుకునేందుకు పిల్ల తల్లిదండ్రులు; అలాగే వధువుకోసం కొంతమంది వరులు వార్తాపత్రికల్లో ప్రకటనలు వేస్తుంటారు. ఈ ప్రకటన పెళ్లిళ్లలో కొన్ని ఫలప్రదాలవుతాయి. మరికొన్ని తుంటరుల, స్వార్థపరుల, ఇలాటి సంఘ—ద్రోహుల ధనార్జన సాధనాలవుతాయి. నేను ఉద్యోగవిరమణచేసిన కొద్దిరోజుల్లోనే ఇలాంటి నేరాన్ని ఒకదాన్ని పరిశోధించాల్సి వచ్చింది. దాన్నే ఇప్పుడు మీకు చెప్తాను.

ఒక రోజున మంచి పేరు ప్రఖ్యాతలుగల ఓ వార్తాపత్రికలో 'వధువు కావలెను' అనే ప్రకటన పడింది. సజ్జనుడు, సంస్కారం కలిగి ఉన్నతోద్యోగంలో ఉన్న రాజా అనే యువకుడికి సత్సంప్రదాయ కుటుంబంనుంచి, వెంటనే వివాహం జరిపించే పద్ధతిమీద వధువుకావాలని ప్రకటనలో ఉంది. ఈ రాజా జర్మనీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాట్ట. నెలకి ఎనిమిదివందలు సంపాదిస్తున్నాడు. ఉన్నత కుటుంబంకు చెందినవాడుట. వయస్సు 35 సంవత్సరాలు మాత్రమే!

ఈ ప్రకటనను ఓ శాస్త్రిగారు చూశారు. ఆయన ఏదో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు 'రోజ్' అని ఒక పిల్ల, సుబ్బు అని 24 ఏళ్ల పిల్లాడు ఉన్నారు. రోజ్‌కు 20 ఏళ్ళుంటాయి. ఇప్పుడు శాస్త్రిగారు వివాహంచేయాలని ప్రయత్నిస్తున్నది ఈ రోజ్ అనే అమ్మాయికే.

రోజ్ చాలా మంచి పిల్ల. తన తండ్రి, వివాహం కోసం చేస్తున్న ప్రయత్నాలు చూచి లోలోపల బాధ పడుతుండేది. తల్లిదండ్రుల అవస్థకు కుంగిపోతుండేది. ఎలాగైనా, తానొక ఇంటిది అయి తల్లిదండ్రులకు బరువుగా ఉండటం తప్పిపోతే అంతే చాలన్నట్లు భగవంతుని ప్రార్థిస్తుండేది.

ఇంక సుబ్బు, శాస్త్రిగారి కొడుకు 24 ఏళ్ళవాడు. ఏదో కాలేజిలో ఓ డిగ్రీ ముక్కైనా తెచ్చుకుందామని ప్రయత్నిస్తున్నాడు. హాయిలా హాయిలాగా కాలం వెళ్ళబుచ్చటమంటే అతగాడికి మహాసరదా! ఇంటి పనులంటే మరీ వళ్ళమంట.

ఇక శాస్త్రిగారి భార్య ఉబ్బసం వ్యాధితో బాధపడుతోంది. ఒక్కొక్కప్పుడు ఆ వ్యాధి ఇట్టే పోయినట్టు పోయి మళ్ళీ విజృంభిస్తుండేది. ఇవ్వాళ కాకపోతే రేపన్న స్థితికివచ్చిందామె. ఎలాగైనా కూతురు మెడలో ఆమూడుముళ్ళు పడితే హాయిగా తనుకన్ను మూయవచ్చుని ఆమె ఆరాటం! పాపం! కూతురుకు ఇంకా సంబంధాలు కుదర్లేదని ఇరుగుపొరుగువాళ్ళు సూటిపోటి మాటలతో వేధిస్తుంటే బాధపడేది.

ఇదీ శాస్త్రిగారి ఇంటి పరిస్థితి. ఒక్కగానొక్క కూతురు వివాహం చేయాలన్నా ఆయనకు కూతురు వివాహంకన్నా ఉద్యోగ ధర్మమే ఎక్కువ. పెళ్ళిసంబంధాలు చూసే తీరిక ఆయనకు లభించటంలేదు మరి! ఇంక కుమారుడు సుబ్బుకు జీవితమంటే ఏమిటో తెలియదు. చీట్లాటలు, పోట్లాటలమీద ఉన్న ఆసక్తి ఇంటి విషయాలమీద తక్కువ. అదీగాక శాస్త్రిగారికి, ఎలాగైనా రోజ్ వివాహం జరిపించి ప్రశాంతంగా కృష్ణా రామా అనుకుంటూ కాలక్షేపం చేయాలనే ఆసక్తి రోజురోజుకీ ఎక్కువ కాసాగింది.

ఈ స్థితిలో శాస్త్రిగారి కుమార రత్నం సుబ్బుకు ప్రఖ్యాత ఇంగ్లీషు దినపత్రికలో రాజా వేసిన ప్రకటన కళ్ళబడింది. వెంటనే ఆ విషయాన్ని తండ్రికి తెలియజేశాడు. శాస్త్రిగారు జ్యోతిష్కులతో సంప్రదించి జాతకాన్ని రాజా చిరునామాకు పంపేశారు. అప్పటినుంచి శాస్త్రి దంపతులకు ఒకటే బాధ: 'రాజా' ఈ సంబంధం ఒప్పుకున్నాడో లేదో ? పిల్ల నచ్చుతుందో నచ్చదో? ఇప్పటికే ఆమెకు పెళ్ళీడు దాటిపోతోందని ఇరుగుపొరుగు ఆక్షేపణలకు తట్టుకోలేకుండాఉన్నాడు తను. ఒకవేళ ఆ అబ్బాయి పిల్లను చూడ్డానికి వస్తే ఏం చెయ్యాలి ?... ఇంట్లో వాళ్ళు దర్జాగా హుందాగా ఠీవిగా రాజా రాగానే ఈ సంబంధాన్ని ఒప్పుకుంటాననేటట్లు చేసేది ఎలా?...ఇంటి విషయాలన్నీ తనకన్న కామజ్యోతికి బాగా తెలుసు. ఇంటిని గురించి భయంలేదు. తన భార్య, ఆ అమ్మాయి కలసి ఇల్లు సరిదిద్దుకోగలరు.

ఇంతకీ రాజా ఏమంటాడో! సంబంధం చూడ్డానికైనా వస్తున్నాడో లేదో ! ఇలాంటి ఆలోచనలతో సతమతమైపోతున్నారు శాస్త్రిగారు.

ఇక్కడ కామజ్యోతిని గూర్చి పరిచయం చేయటం కొంత అవసరం. శాస్త్రిగారింట్లోని గుమాస్తా 'రావు' కుమార్తె కామజ్యోతి. రావుగారి కుటుంబం అతి బీదతనంలోఉన్నా, గుణానికీ సంప్రదాయానికీ మాత్రం పేదలుకాదు. ఆర్థికంగా 'రావు'గారు పడుతున్న ఇబ్బందులు చూచి శాస్త్రిగారు రావుకు తన ఇంట్లో గుమాస్తా ఉద్యోగం ఇచ్చి, తన భార్య ఆరోగ్యం సరిగా లేదు గనుక ఇంట్లో పనిపాటల్లో సాయపడేందుకు ఉపయోగిస్తుందని కామజ్యోతిని తన ఇంట్లోనే ఉండనిచ్చుకున్నారు.

రావుగారి ఏడుగురు ఆడపిల్లల్లో పెద్దఅమ్మాయి కామజ్యోతి. మంచి చురుకైనపిల్ల. చిన్నప్పటి

— 54వ పేజీ చూడండి

రక్షణ నిధి సేకరణ: రాజధాని ప్రజల వితరణ

ఐ. ఎల్. ఎన్.

ఎక్కడ చూసినా, కమ్యూనిస్టు చైనా దురాక్రమణచర్చలే. దానికి సంబంధించిన ఊరేగింపులు, సమావేశాలు, ఉపన్యాసాలూను. హిందూదేశపు భూభాగంమీద, హఠాత్తుగా జరిగిన ఈ దండయాత్రతో, నిస్తబ్ధత ఆవరించుకుపోయిన భారత ప్రజానీకానికి త్రుటిలో చైతన్యం వచ్చినట్లయింది. గాఢనిద్రనుంచి మేలుకొంటున్నట్లు, బిగ్గరగా ఆవలించి కళ్ళువిప్పుకుని, శత్రువువైపుకు భీకరంగా చూసింది భారతజాతి. పిల్లికి బిచ్చంవెయ్యని వాళ్ళుకూడా, దేశరక్షణకోసం, తమంతట తామే, విరాళాలు ఇస్తున్నారు. హైద్రాబాదు, సికింద్రాబాదు పట్నాల్లో, యీ చైతన్యం మరింత ఉధృతంగా ద్యోతకమవుతోంది. దేశభక్తి ప్రదర్శించటంలో, దేశంకోసం యెంతటి త్యాగాన్నైనా చెయ్యటానికి సంసిద్ధంగా ఉన్నామని రాజధాని ప్రజలు జరిపిన ప్రదర్శనలు, ఊరేగింపులు, భారీ ఎత్తున విరాళాల వసూళ్ళ నిరూపిస్తున్నాయి. ప్రభుత్వోద్యోగులు, ప్రయివేటు సంస్థల ఉద్యోగస్తులు ఒకరోజు వేతనం జాతీయ రక్షణ నిధికి విరాళంగా యివ్వటం దేశవ్యాప్తంగా కనబడుతూనే ఉంది. వర్తక ప్రముఖులు, వాణిజ్య సంస్థలు కూడా ఆయా సంఘాల తరఫున వసూళ్ళు చేసి ఎక్కువ మొత్తంగా ఈ విరాళాలు అందజేస్తున్నారు. సికిందరాబాదు పట్టణ పౌరులు ప్రతి జాతీయోద్యమానికి ముందుగా నిలబడి తమ అకుంఠిత దేశభక్తిని చాటుతూ వచ్చారు. ఈ జాతీయ రక్షణ ఉద్యమంలో కూడా ప్రప్రథమంగా విరాళం అందజేసింది సికిందరాబాద్ బంగారం, వెండి వర్తక ప్రముఖులే! పుర వీధుల్లో ఊరేగింపులు జరుపుతూ మహబూబ్ కాలేజీ ఆవరణలో జరిపిన బ్రహ్మాండమైన బహిరంగ మహాసభలో వివిధ పార్టీల నాయకులు, సంస్థల ప్రతినిధులు, దేశరక్షణకోసం, ఎట్టి త్యాగాలు చేయుటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

ఏ ఉద్యమమైనా, నవయువకుల తోడ్పాటు లేకపోతే చప్పగానే ఉంటుంది. వాళ్ళల్లో ఉన్న నిత్య నూత్న చైతన్యం చూస్తుంటే, నీరసంగా పడిఉన్న వాళ్ళకు కూడా ఉత్సాహం కలుగుతుంది. అలాంటి ఉత్తేజం కలిగించే ఊరేగింపు ఉస్మానియా విశ్వవిద్యాలయం తాలూకు కళాశాలల విద్యార్థి బృందం ఒకటి లేవదీసి, పట్నాన్నంతా ఇట్టే కదిపేశారు. ఈ కోలాహలం ఈ ఉత్సాహం చూస్తుంటే 'క్విట్ ఇండియా' రోజులు జ్ఞాపకం వస్తున్నాయి.

ఈ ఊరేగింపు అయిన కొంచెం సేపటితోనే లలితకళ అకాడమీ ఆధ్వర్యాన ఇంకో కోలాహలం బయలుదేరింది. సాధారణంగా ఏదో రాజకీయపార్టీ ఇలాంటి సందర్భంలో ముందుకు వచ్చి మిగతావారి అండదండలతో దేశ ప్రజలను మేల్కొలపటం సర్వసాధారణం. కాని ఈసారి ఈ బాధ్యత లలితకళా అకాడమీ వహిస్తూ అన్ని రాజకీయ పార్టీలవారిని (కమ్యూనిస్టుపార్టీ మినహా) ఆహ్వానించింది. రకరకాల జెండాలతో కమ్యూనిస్టు చైనాను తరిమికొట్టాలనే నినాదాలతో చరిత్రాత్మకమైన చార్మినార్ నుంచి బయలుదేరిన ఈ సంరంభం, పత్తర్ గట్టి, అఫ్జల్‌గంజి, మొజంజాహి మార్కెట్టు ఆబిద్‌సర్కిల్‌ద్వారా సుల్తాన్‌బజార్, క్లాక్ టవర్ దగ్గరకు వచ్చి పరిసమాప్తి అయింది. దారిపొడుగునా, జాతీయ రక్షణ నిధికి వసూళ్ళు చెయ్యటం, శ్రావ్యమైన గొంతులతో, చైనా వాళ్ళను చూసి భయపడతామా, వాళ్ళను వెళ్లగొట్టి తీరుతాము అనే అర్థం వచ్చే ప్రబోధ గేయాలు పాడటం, ప్రజానీకాన్ని బాగా ఆకర్షించింది. మళ్ళీ ఆ సాయంత్రమే ప్రతాప్ గిర్జి కోఠీలో బహిరంగ సభ కూడా జరిపారు. కమ్యూనిస్టుచైనా అకారణంగా, హఠాత్తుగా జరిపిన ఈ దురాక్రమణను ఖండించటానికి మొత్తం మీద అడపా తడపా నాలుగు చినుకులు పడ్డాయే కాని, నేటికీ కూడా ఆటంకం కలిగించలేదు. అయితే మర్నాడు ఉదయం నుంచి సాయంత్రం దాకా ఏకధాటిగా కురిసిన వర్షం చూస్తే అందరూ ఆశ్చర్యపోయారు. ఈ వర్షం క్రిందటి రోజే కురిస్తే ఎంత రసాభాస అయ్యేది అని విస్తుపోయారు. దైవబలం అంటే యిదే గాబోలు అని కొంతమంది సంతృప్తి చెందారు.

* * *

మనిషి ఉన్నప్పుడు విలువ తెలీదు. పోయిన తర్వాత ఇంత వింతలు చేసి చెప్పుకుంటాం అంటారు సాధారణంగా. ఈ అర్థం వచ్చే సామెతలు కూడా చాలా ఉన్నాయి మన తెలుగు గడ్డమీద. అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆ కోవకు చెందిన వ్యక్తి కాదు. ఆయన బ్రతికి ఉండగా ఆయన శక్తి సామర్థ్య లేమిటో భారతప్రజకు చవి చూపించారు. ఆయన పోయిన తర్వాత కూడా అలాంటి వ్యక్తి మన మధ్యనుంచి వెళ్లిపోయాడే అనే విచారాన్ని ప్రతి మనిషియందు కలగజేశాడు. అసమానమైన ఆయన ధైర్య సాహసాలు తలుచుకున్నప్పుడు పురాణ పురుషులు యిట్టే గుర్తుకొస్తారు. నిర్వీర్యమైన యీనాటి జాతి ఆయన్ను సంస్మరించుకోవటం ఎంతైనా అవసరం. ఈ ఆపద సమయంలో ఆయన ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం, అకుంఠిత దీక్ష, అచంచలమైన దేశభక్తి మననం చేసుకోవటం వలన కూడా మనకు మార్గం సుస్పష్టం అవుతుంది. సర్దార్ పటేల్ పేరు వినంగానే శత్రువుల గుండెలు గుభేలుమంటాయి. ఆ పేరులోనే, ఉచ్చారణలోనే అంత గొప్పతనం ప్రతిధ్వనిస్తున్నట్లుంటుంది. ఆయన కేవలం మానవమాత్రుడుగా జన్మించినా ఒక్కొ వ్యక్తి జీవితకాలంలో సాధించలేని ఘనకార్యాలెన్నో సాధించిపెట్టాడు. ఆయనకున్న పట్టుదలతోపాటు సామాన్య మానవుణ్ణి చకితుణ్ణి చేసే ధైర్యం, కార్యసిద్ధికి తోడ్పాటయింది. అనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోట్లాడటంలో గాని, గాంధీజీ నాయకత్వాన అహింసా సిద్ధాంతాన్ని ప్రబోధించటంలో గాని, స్వరాజ్యం వచ్చిన తర్వాత జాతీయ సమైక్యతకు ఆయన చేసిన కృషిలో గాని ఆయన ప్రదర్శించిన దూరదృష్టి, కార్యదీక్ష సాటిలేనివి. పెద్ద పెద్ద సంస్థానాధీశుల్ని కూడా తన మార్గానికి లొక్కుని భారత భూభాగంలో లీనం కావటానికి తగిన వాతావరణం కల్పించటం సామాన్యమైన విషయం కాదు. సుమారు మూడు వందలకు పైగా ఉన్న చిన్న, పెద్ద స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాలు భారతభూమి మీద ఉన్నంతవరకు స్వాతంత్ర్యానికి అర్థంలేదనే నగ్నసత్యాన్ని గ్రహించిన ధీశాలి. అహర్నిశలు, వారి నందర్నీ భారతదేశంలో లీనం చేయుటానికే ఎనలేని కృషి చేసి నవభారత నిర్మాతగా ప్రఖ్యాతి పొందారు.

ఏ చిక్కు సమస్య వచ్చినా సర్దార్ కనక ఈ సమయంలో ఉంటేనా అనిపిస్తుంది. నిజమే మాటలు తక్కువ. చేతలు ఎక్కువ. ఇప్పటి నాయకుల మాదిరిగా, అన్ని విషయాలమీద తెలిసినట్లుగా ఉపన్యాసాలు చేయటం ఆయనకు అలవాటు లేదు. మనస్సులో నిర్ణయం చేసుకోవటం, దాన్ని సాధించేటంతవరకు అవిరళకృషి చెయ్యటం, ఇవే ఆయనకు ప్రధానాంశాలు. హైద్రాబాదు ప్రజలకు ఆయన అత్యంత సన్నిహితుడు. అన్ని సంస్థానాల సమస్యలు వేరు; హైదరాబాదు సంస్థానము సమస్య పెడదోవ పట్టింది. రజాకార్ల మద్దతు చూసి నిజాం నవాబు గంతులు వేశాడు. నిజాంప్రభువు అండ చూసి రజాకార్లు ప్రజల్నందరినీ హింసపెట్టారు. ప్రత్యేకమైన రాజ్యం ఏలుతామని ప్రగల్భాలు పల్కారు. సర్దార్ అన్నింటిని ఆకళింపు చేసుకుని హైదరాబాదు సంస్థానం భారత భూభాగంలో కలియుటానికి తగిన వ్యవధి యిచ్చి చూశాడు. ప్రయోజనం లేకపోయింది. సామ, దాన, భేదోపాయాలు విఫలమయినట్లు గ్రహించిననాడు 'పోలీస్ చర్య' అనే దండోపాయం ప్రయోగించటానికి వెనుకాడలేదు. హైద్రాబాదు ప్రజలకు ముక్తి కలిగింది. దేశంలో నలుగురితోపాటు తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకుని స్వపరిపాలన సాగించగలిగారు. ఆయనంటే ప్రత్యేకమైన అభిమానము, గౌరవము, ఆప్యాయతలు ఉన్నాయి. ఆ ఉక్కు మనిషి తన ఇనుప హస్తాలతో దుష్టశక్తులను నిర్దాక్షిణ్యంగా ఎట్లా అణచివేయగలడో అమాయకపు ప్రజలను చిరునవ్వుతో అంత దగ్గరగా ఆకర్షించగలడు. ఆయనను సంస్మరణ చేసుకోవటం జాతి పటిష్టంకావటానికి ఎంతో దోహదకారిగా ఉంటుంది. ప్రతాప్ గిర్జీలో జరిగిన బహిరంగ సభలో మంత్రులు ఆయన గొప్పతనాన్ని ఉగ్గడిస్తూ ఆయన ప్రతిభా సామర్థ్యాలను ప్రశంసించారు. అంతకంటె కూడా

—53 వ పేజీ చూడండి



"ఇద్దరి మిత్రులు" లో పద్మనాభం, సూర్యకాంతం.

సైకిల్ కోసం సినిమాల్లో చేరిన పద్మనాభం

1943 వ సంవత్సరంలో మండువేసవికాలంలో ఒకనాటి మిట్ట మధ్యాహ్నం—మద్రాసు సెంట్రల్ స్టేషనులో పన్నెండేళ్ళ వయస్సుగల ఇద్దరు అబ్బాయిలు దిగారు. ఆ అబ్బాయి లిద్దరికీ మద్రాసు అంటే బొత్తిగా తెలియదు. సెంట్రల్‌లో దిగుతూనే ఇద్దరూ "హా! ఇంత స్టేషనుందేమిట్రా" అని పావుగంటపాటు మూర్ఛపోయి, తెప్పరిల్లి — కొళాయిదగ్గర నీళ్ళు తాగి, 'బావ్' మని త్రేన్చి—స్టేషనులోంచి బయట పడ్డారు.

ఆ ఇద్దరబ్బాయిలు పేర్లా ఏమిటంటే— పద్మనాభం, సుదర్శనం. శాంతాకారం, భుజగ శయనం పద్మనాభం, సురేశం — అన్నట్టు ఈ ఇద్దరూ బయటికొచ్చి సంశయంలో పడ్డారు. ఎక్కడికి వెళ్ళాలి ? — అనే ప్రశ్న వచ్చింది.

"అబ్బాయ్, నేనో మాట చెబుతాను విను, కన్నాంబ గారింటికి పోదాం, పద" అన్నాడు పద్మనాభం —ముందంజవేస్తూ.

"ఆగవోయ్ — పెద్ద తెలిసినట్టు! అసలావిడ గారిల్లు ఎక్కడో ఏమిటో..." అన్నాడు సుదర్శనం— కాస్త తెలివిగా.

"ఎక్కడో ఏమిటో అంటూ " కూచుంటా వేమయ్యా, ఇక్కడే ఎక్కడో ఉంటుంది. అడిగితే ఆమాత్రం చెప్పరూ పద" అన్నాడు పద్మనాభం. అంతలోనే ఓ రైల్వే పోర్టరు అతన్ని ఢీకొన్నాడు.

"కిందపడితే పడ్డానుగాని—కన్నాంబగారిల్లు చెబుదూ" అన్నాడు పద్మనాభం, లేచి మట్టి దులుపుకుంటూ. పోర్టర్ వినిపించుకోనేలేదు. చరచరా వెళ్ళిపోతున్నాడు.

ఇంక లాభంలేదని — ఇద్దరూ నడవసాగారు మండుటెండలో చల్లగా పాటలు పాడుతూ.

కొంత దూరం పోగాపోగా వాళ్ళకు ఇద్దరు తెలుగు వాళ్ళు కనిపించారు.

"తెలుగువాళ్ళా, తెలుగువాళ్ళా కన్నాంబగారింటికి దారెట్లా?" అని అడిగారు.

"ఇంకా చాలా దూరం పోండి. మాంబళం అని అడగండి" అన్నారు తెలుగువాళ్ళు. కాళ్ళు ఈడుస్తూ రోడ్డుచూస్తూ, బస్సులు కార్లూ తప్పించుకుంటూ ఇద్దరూ ఇంకా కొంతదూరంపోయి, "మాంబళం లోని కన్నాంబగారిల్లు ఎక్కడండీ?" అని అడిగారు. ఇంకా పోవాలన్నాడు అతను.

"దీం దుంపతెగ—ఈ మద్రాసుకు అంతు లేనట్టుందిరో" అన్నాడు పద్మనాభం. మార్గ మధ్యంలో ఇద్దరూ కుళాయిదగ్గర మంచి తీర్థం పుచ్చుకున్నారు.

మొత్తానికి ఈవిధంగా పడుతూ లేస్తూ ఎట్లాగయితేనేం—ఇద్దరూ కన్నాంబగారిల్లు చేరుకున్నారు. చేరుకుని, ఆవిడను చూసి నమస్కరించి—"అమ్మా! మాది ప్రొద్దుటూరు. అసలు ఊరు కడపజిల్లాలోని సింహాద్రిపురం. మా నాన్నగారు ఆ గ్రామ కరణంగారు. నా పేరు పద్మనాభం. నేను ఆగస్టు 20 వ తేది 1931 లో పుట్టాను ఇతను ....." అన్నాడు పద్మనాభం.

"ఐతే ఏమంటారు?" అన్న దావిడ.

"నాకు సైకిలు కొనుక్కోవాలనిపించింది మా ఊళ్ళో నేను ఒకటోఫారం చదువుకుంటున్నాను. ఒకటోఫారంవాడికి సైకిలు ఎట్లా కొంటమో ఏం తెలుస్తుంది? నేను మొన్ననే నేర్చుకున్నాను. అంచేత, ఇక్కడికొచ్చి, నా కొచ్చిన పాటలు పాడి, మీచేత మెప్పులు, డబ్బులూ పొంది, ఆ డబ్బులతో కొనుకుంటాను. ఇదే నా జీవితాశ" అన్నాడు పద్మనాభం. అంతలోనే రెండో కుర్రాడు పాట ఎత్తుకున్నాడు. ఇద్దరూ కలిసి దంచేశారు.

నిజానికి వాళ్ళ పాట బావుంది. కన్నాంబగారికి నచ్చింది. "ఇక్కడే ఉండండి" అన్నది. ఇద్దరూ అక్కడ కొన్నాళ్ళపాటు పని చేశారు. అసలు పద్మనాభం సినిమాల్లో వేషాలు వేదామనే ఉద్దేశంతో మద్రాసు రాలేదు. అతను బాగా పాడతాడు. దానికి తోడు అక్కడా, ఇక్కడా విన్న హాస్యాలు చెబుతాడు. వాళ్ళనూ, వీళ్ళనూ అనుకరిస్తాడు. ఈ విద్యలు చూపించి, మద్రాసులో ఓ సైకిలు కొనుక్కుందామన్న ఏకైక ఆశతోనే అతను మిత్రుడిని తీసుకొని మద్రాసు చేరాడు.

పద్మనాభం—వాళ్ళది పేద కుటుంబం. అంచేత డబ్బుకు ఇబ్బంది పడేవాడు. స్వంత సైకిలుమీద సరదాగా సంచరించాలని మహా ఆశగా ఉండేది అతనికి. దానికి డబ్బు ఉండాలి. ఉండాలంటే సంపాయించాలి. సంపాయించాలంటే ఆ పల్లెలో సాధ్యంకాదు. మద్రాసులో ఐతే పాటలు పాడి సంపాయించవచ్చును! ఈ ఉద్దేశంతోనే అతను ఒకటోఫారం చదువుకు స్వస్తి చెప్పేసి—మద్రాసులో పడ్డాడు.

పద్మనాభం తండ్రిగారు బాగా పాడతారు పద్మనాభానికి కూడా అవిద్య చిన్నతనంలోనే అబ్బింది. ఆరవ ఏటనుంచి అతను, అక్కడా అక్కడా పాటలు పాడటం సాగించేవాడు. కొత్తగా వచ్చిన గ్రామఫోన్

—46 వ పేజీ చూడండి



విశాలనేత్రాలు

పిలకా గణపతిశాస్త్రి

జరిగిన కథ

నిచుళానగరంలో శృంగారమంజరి రెండవ కుమార్తె హేమసుందరిని అర్ధరాత్రి కలుసుకోవవచ్చిన రంగనాయకుడు, కావలివారిని గాయపరిచిపోతాడు. మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకుల రహస్యం హేమసుందరిని వలచిన తన ప్రియుడు తిరుమలరెడ్డికి చెబుతుంది. తిరుమలరెడ్డి ద్రోహం తెలుసుకున్న మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకులు కలుసుకునే ఏర్పాటు చేస్తుంది. రంగనాయకుడు హేమసుందరి శ్రీరంగం పారిపోతారు. తనని గాయపరచవచ్చిన సింహాచలాన్ని చంపివేస్తాడు. విశాలనేత్రాల మొక్కు చెల్లించి వస్తుండగా హేమసుందరీ రంగనాయకులకు రామానుజ యతీంద్రుల దర్శనం కలిగి గాఢాభిమానంగా మారి అంతేవాసులకు అసూయ రేకెత్తిస్తుంది. యతీంద్రుని దయవల్ల రంగనాయకునికి విశాలనేత్రి దర్శనం కలుగుతుంది. రంగనాయకునిలో మార్పు గమనించిన హేమసుందరి రామానుజులను సందర్శిస్తుంది. రామానుజుల పూర్వవృత్తాంతం తెలిసిన అంతేవాసులకు ఆందోళన కలుగుతుంది

25

మధ్యాహ్నం రెండుజాముల పొద్దు తిరిగింది అది మఠవాస్తవ్యులందరు కవంత విశ్రమించే వేళ. కాని యజ్ఞమూర్తికి మాత్రం కొంచెమయినా కన్నుమూసి మేను వాల్చడాని కెక్కడ తీరిక చిక్కలేదు! మఠంలో ప్రతిచిన్న విషయము స్వయంగా పరిశీలిస్తేనేగాని అతని కేమాత్రము తృప్తి కలగదు. ఆచార్యు లేసంగతి ఏమాత్రము పట్టించుకో రని, అయినా ఇటీవల కొన్ని సంవత్సరాలనించి మఠంలో ఆయన ఉనికివల్లనే ఎవ్వరికి ఏవిధమయిన కొరత కలగకుండా అన్ని సవ్యంగా సాగిపోతున్నా యని అతడెరుగును. మఠ నిర్వహణ విషయంలో రామానుజునిది కేవలం నిర్లిప్తమయిన తటస్థ దృష్టి. యజ్ఞమూర్తి ఒక్కొక్కప్పుడు ఆచార్యుని ఆలోచన అనుసరించి నడుచుకోవాలని సంకల్పించు కొంటాడు. కాని చిరునవ్వుతో మేళవించి గంభీర మౌనముద్రమాత్రమే ప్రత్యుత్తరరూపంలో సాక్షాత్కరిస్తుంది! అందుచేత ఆయనమీద ఆధారపడడంవల్ల మరి ప్రయోజనంలేదని నిశ్చయించుకొన్నాడు. కాని ఒక్కొక్కప్పుడు యజ్ఞమూర్తి దాశరథి, కూరేశుడు, అనంతసూరి మొదలయిన ప్రధాన శిష్యుల హితోక్తులనుసరిస్తూ ఉంటాడు. ఇందువల్లనే ఈనాడతడు తన గదిలో కూర్చుని దాశరథి రాకకోసం నిరీక్షించాడు. కాని ఎందు చేతనోగాని అనుకున్న సమయానికి అతడక్కడికి రాలేదు!

47-వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

ప్రాజ్యాలు శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు ఈవిధంగా వ్రాశారు "వేల్‌పిక్చర్స్‌వారి "సీతా కళ్యాణం" లో రావణుని దర్బారులో ఈ పదం (శివ దీక్షాపరురాలనురా) తొలిసారిగా సినిమాలో ప్రవేశ పెట్టారు అప్పటి నాట్యాచార్యుడు సిద్ధాబత్తుల పింఛాఖుపయ్య (తెనాలి)"

"వైష్ణవద్వేషి అయిన రావణుని సన్నిధిలో ఇలా పదం పెట్టడం రావణుని క్రోధన్ని యినుమడింప జేసినట్లవుతుం"దని అప్పటి పండితులు, విమర్శకులు స్వారస్యం తీశారు శ్రీ బి. ఎన్ రెడ్డిగారు రసికులు గనుక ఈ పదాన్ని మరల వెలుగులోకి తీసుకువచ్చారు. అది ముదావహం"

కాలగర్భంలో మరుగున పడిన ఈ సంగతిని తెల్పిన మల్లాది వారికి నా కృతజ్ఞతాంజలి

* * *

ధిమ్మస్వరం : "బంగారుపాప" చిత్రంలో సంగీత దర్శకులు టి వి రాజు డాక్టరు వేషం వేశారు అప్పట్లో నాకు తెలియలేదు. ఈమధ్య మళ్లీ చూసినపుడు తెలుసుకున్నాను

* * *

స్వర్ణమంజరి జి ఇ 35306

ఆంధ్రదేశంలో, పూర్వకాలంలో నాట్యానికి ఎంత ప్రాముఖ్యత ఉండేదో, విజయనగరపు ఆనంద గజపతి మొదలగు మహా రసికుల పోషణలో నాట్యవృక్షం ఎన్ని కొత్త కొమ్మలు వేసి చివురించినదో అను ఊహాలతను ప్రాకించుటకు నాడు వ్రాయబడిన జావళులు, తిల్లానాలు, వేయుని పందిళ్ళు. ఒక్కొక్క జావళి శృంగారరస ఖేలయే గాక సంగీత సాహిత్య నవరసలీలగా ఒప్పారిన ఆ రోజుల్లో, ఒక్కొక్క తిల్లాన మార్దంగిక నైపుణ్యం నిరూపించటానికి, పద లాఘవం చూపించటానికి కట్టసి మండపం అయిన ఆ రోజుల్లో నృత్యసుందరి త్రిలింగదేశంలో త్రిభంగి నిలచి కళా వేణువును పూరించింది

అటువంటి జావళీలు, తిల్లానాలు, సంగీత దర్శకులు ఆదినారాయణరావుగారికి తెలిసినట్లు మరొకరికి తెలియవేమో! ఈ పరిజ్ఞానానికి తార్కాణాలు . విశిష్టమైన పద్ధతిలో రాగ రచన జేసి, స్వరం కల్పించి దరువులు చేర్పించి "అన్నదాత" లో రాగమాలికగా వినిపించిన దశావతార అష్టపది. "అనార్కలి" లోని "రాజశేఖరా", నృత్యగీతా జగత్తుకు కలకాలం వెలుగు నొసగే ఒక అఖండ జ్యోతి "సువర్ణసుందరి" లో "ఈ వసుధను నీకు సాటిదైవము" నే తిల్లాన. ఇప్పుడు "స్వర్ణ మంజరి" లో హిందోళ రాగ గీతం, తిల్లాన వీరికి హిందోళం అంటే ప్రత్యేకాభిమానం "రాజశేఖరా" ఈ రాగమే "సువర్ణసుందరి" లో 'ఈ వసుధ' వినిపించినచోట హిందీ చిత్రంలో ఒక హిందుస్థానీ తరానా (తిల్లానే) ఈ రాగంలోనే విని పించారు. అదే కొంచెం మార్చి వేరే మాటలు వ్రాయించి "స్వర్ణమంజరి" లో ప్రవేశపెట్టారు వీరి హిందోళ రాగ గీతాలు యింత చక్కగా రూపొందటానికి కొంతవరకు కారణం వారు కర్ణాటక రాగాన్ని తీసుకొని, హిందుస్థానీ పద్ధతిని వేస్తున్న కళలు

"మధురమైన గురు దీవెనా, మరపురాని ప్రియ భావనా" అని నాగయ్య మొదలుపెట్టగా సుశీల "కనుమా కొనుమా" అని అందుకొని శ్రోతల మనస్సును చూరగొంటారు. "సరస సంగీత సాహిత్య సీమా, మాకు సరి మేమే గామా" అని ప్రశ్నిస్తారు. నిజమే. వారి సాటి వారే ఈ పాటకు సంగీత దర్శకులు ఆదినారాయణరావు. తిల్లాన సులభంగా నోటికి అలవడేటట్లున్నది. ఇంత చక్కని పాటలో ఈషణ్మాత్ర లోపం రచింపబడిన స్వరం, దరువులు అపూర్వంగా ఉన్నా, చివరి భాగంలో దరువులే పలుకుతున్నప్పుడు రికార్డింగ్ సరిగా లేక తేలిపోయింది. పాటగా ఆనందించటానికి యిది ప్రతిబంధకం కాదనుకోండి.

కొలంబియా అధినేతలకు ఒక ప్రశ్న ఈ పాట ఎత్తుగడ మున్న పల్లవి పాడినది శ్రీ నాగయ్య కదా, వారు ప్రఖ్యాత గాయకులు కదా, వారి పేరు రికార్డుపై లేకపోవటానికి కారణం, వారు హెచ్ ఎం వి. పాటకులు అవటమేనా?

రెండవ ప్రక్కనున్న బృందగానం శాస్త్రీయ పధాన పయనించిన పెళ్లిపాట సాధారణమైన ఈ పాటకు అసాధారణమైన అందాన్ని చేకూర్చింది వాద్య రచనలో మింటి కెగసే నన్నాయి తారాజువ్వలు, సంపెంగ మొగ్గలూ, సన్నజాజి నిగ్గులూ, వెలసిన కంఠాలు సుశీల, జానకి రెండు పాటల రచయిత సీనియర్ సముద్రాల

* * *

పక్ష ప్రశ్న: "మగనాలి జోలి నీకేరా" అనే పదం ఏ చిత్రంలోనిది? పాడిన పాత్ర పేరేమిటి? నేపథ్యగాయని, సంగీత దర్శకులు ఎవరు?

* * *

మచిలీపట్నం బాబ్జీగారికీ, అనంతపురం జె ఆర్. కృష్ణమూర్తిగారికీ ఒకే సందేహం కలిగింది "బాటసారి" చిత్రంలో శ్రీనివాస్, జమునారాణి పాడిన శోకగీతం "మారేనా మనసున ప్రేమ" ఎక్కడ ఉన్నదీ అని. ఆ చిత్రంలో ఆ పాట లేదు ఆపాట త్రిగళగీతంగా (భానుమతితో కూడ) రికార్డు చేసి జానకి, నాగేశ్వరరావు, భానుమతులపై చిత్రించుదామని మొదట అనుకున్నారు శ్రీనివాస్, జమునారాణి పాడిన రోజు భానుమతికి వీలులేకపోవటంవలన ఆమె చరణం రికార్డు చేయబడలేదు. తరువాత చిత్రంలో ఆ సన్నివేశమే తీసివేశారు. జమునారాణి, శ్రీనివాస్ పాడినంతవరకు ట్రాక్ పంపగా రికార్డు వచ్చింది.

బాబ్జీగారి మరొక ప్రశ్న: "గాలిమేడలు" లో "ఈ మూగ చూపేల" పాడినది ఎవరా అని రేణుక. కన్నడ, తమిళ చిత్రాలలో పాడి ఉన్నది అనకాపల్లి నుంచి కె. మంగరాజుగారు వ్రాశారు శాస్త్రీయ సంగీతా న్ననుసరించిన పాటలు సినిమాలలో వచ్చినపుడు వాటిలో అప్పుడప్పుడు స్వరం వినవస్తూ ఉంటుంది. ఆ స్వర క్రమం సినిమా పాటల పుస్తకాలలో వేయటంలేదు పాడుకుందామనే సరదా ఉన్నవారికి పదేపదే విని స్వరం వ్రాసుకోవటం చాలా శ్రమగా ఉంటున్నది ఆ స్వరం పాటల పుస్తకాలలో వేస్తే బాగుంటుందికదా అని. ఎందుకు బాగోదూ, భలేగా ఉంటుంది ఇలా వేయకపోవటానికి ఒక కారణమంటూ లేదు; అడిగేవారెవరులే అనే నిర్లక్ష్యం తప్ప నిజం చెప్పుకోవాలంటే ఈ సినిమా పాటలు, కథ ఉన్న పుస్తకాలు ఎంత చక్కగా నిర్దుష్టంగా రూపొందించవచ్చునో అంత అధ్వాన్నంగా అందజేస్తున్నారు. వాళ్లకు తెలియదు. తెలిసినవాళ్ళ చెప్పితే వినరు మరిక బాధపడేదెట్లా!

పర్లాకిమిడినుంచి వ్రాసిన బండారు సూర్యారాం గారికి "మురిపించే మువ్వలు" చిత్రంలో సావిత్రి బిందె మోసుకుంటూ ఉండగా, పాడుకుంటూ ... పడవలో వచ్చినప్పుడు వినబడిన కంఠం ... రావుది ఈ పాఠకులే మరొక విషయం వ్రాశారు "భార్యాభర్తలు" సినిమాలో పై టైటిల్స్ ము ... తున్నప్పుడు "ఇద్దరు మిత్రులు" లోని "హలో హలో" వినిపించినదనీ, అలాగే "మాంగల్యబలం" లో చాలాచోట్ల నేపథ్య సంగీతంలో "బాటసారి"లో "మానస మిక చాలురా" వినిపించినదని, దానివలన సంగీత దర్శకులు తాము సినిమాలో ప్రవేశ పెట్టబోయే ట్యూను ఎంతకాలం ముందు తయారు చేసుకుని ఉంటారో తెలుసుకోవాలని ఉందని వీరు చెప్పిన వాటిలో మొదటిది ... నుంచి దిగుమతి దాని సంగతి వదిలేయండి ఇక రెండవది: ఎప్పుడో ట్యూను సిద్ధం చేసుకొని, ఒకటి రెండు చిత్రాలలో నేపథ్య సంగీతంలో వినిపించిన తరువాత పాటకు ఆ వరస పెట్టబడుతుందనే ఊహ సరి కాదు సంగీత దర్శకుల మెదళ్లలో ఎన్నో వరసలు కదులాడుతూ ఉంటాయి వాటికి ఒక స్పష్టమైన స్వరూపం రాకముందే వాటిని నేపథ్య సంగీతంలో వాడటం జరుగుతుంది. కొన్నాళ్లకు, ఆ వరుసకు పూర్తి స్వరూపం మనస్సులో స్థిరపడిన తరువాత పాటగా ప్రవేశింప జేయడం కూడ జరుగుతుంది కాని ప్రతిసారీ ఇదేవిధంగా జరుగుతుందని కాని, జరగాలని కాని నియమం ఏమీ లేదు. పైగా రెండిటికీ వేణోగా సంగీత దర్శకులు! ★

చదువుకున్న వారికేనా గర్వం?

యస్. ల [illegible]

ఈ వ్యాసం వ్రాసేముందు నన్ను నేను పరిచయం చేసుకోవడం ముఖ్యం. ఎందువలనంటే తన్నుబట్టి నా అనుభవాలు చదివేవారికి మరింత విపులంగా అర్థం అవుతాయేమో. నేను ఒక [illegible]గారి పెద్దమ్మాయిని. క్రిందటి సంవత్సరమే బి. ఏ 'హై సెకండు క్లాసు' లో పాస యిన్నాను. కాని యూనివర్శిటీకి కారణాంతరాలవల్ల పోలేదు. ఈ వ్యాసం వ్రాసేముందు నాకొక ముఖ్యమైన సందేహం ఉంది. అది "చదువునుబట్టే గర్వం వస్తుందా? నిజంగా చదువుకున్నవారికి గర్వం ఉంటుందా?" అని నా అనుభవాలూ అభిప్రాయాలూ చెప్పిన తరువాత పత్రిక ద్వారా మీ అభిప్రాయాలు అందజేస్తారుకదూ!

నేను బి. ఏ చదివేటప్పుడు నాకు తరచు పేరంటాలలో, పెళ్ళిళ్లలో, విందులలో, పార్టీలలో విని [illegible] "కామెంట్" ఏమిటంటే "చదువుకున్నాను [illegible] ఆ గర్వమూ, ఆ మిడిసిపాటూను" అని [illegible] నన్ను ఉద్దేశించి అనడం విన్నాను, [illegible] అనడం కూడా విన్నాను. నాకు ఆమాట [illegible] అతి పరిచిత వాక్యం [illegible] తెలిసినవాళ్ళూ, పెద్దవాళ్ళూ, ముఖ్యంగా స్త్రీలు ఎందుకట్లా అంటారో, అలా [illegible] గల [illegible] ఏమిటో నా కర్థంకాలేదు. [illegible] నేను పెళ్ళికాలేదు. నేనంటే [illegible] అమ్మగారు, [illegible] ఎందుకు రాలేదని [illegible] అమ్మగారు [illegible] "పెద్దమ్మాయి [illegible] అమ్మగారూ [illegible] "ఏమో! [illegible] మీ అక్కయ్య [illegible] మా ఇంటికి పేరంటానికి [illegible] ఏమి లేదుకదూ! [illegible] "నేను చదువుకున్నానని [illegible]" మా చెల్లెళ్లు నేను [illegible] మొక్కుతుంటున్నా [illegible] అదే (హై టెంపరేచరు) హ్రియుంగావచ్చినప్పుడు 103° జ్వరంతో [illegible] పరిస్థితి అర్థంచేసుకోలేకపోయింది.

ఆ మాటలన్నీ మనిషి చదువుకోవడం [illegible] సరి ఏమీ కాదు కాని అంత ఇంటర్మీడియట్ వరకు సంపాదించిన యింగ్లీషుజ్ఞానం—ఇది [illegible] చాలా బాధవేసింది. చదువుకోనివారు [illegible] వారిని అర్థంచేసుకోలేక [illegible] లేదు, కాని, 'చదువుకున్నవారం' అని అతిశయంగా తిరిగే స్త్రీలు కూడా [illegible] స్త్రీని అర్థం చేసుకో[illegible] దానికి ప్రదర్శించ [illegible] అనిపిస్తుంది!

ఎవరో ఒ [illegible] పెళ్ళిళ్ళ, పేరంటా [illegible] రనుకోవడం దేనికి? [illegible] మా [illegible]గారు అంటుంది "నేను [illegible] చదవలేదు కదా! ఆడపిల్లకి పెద్ద చదువులు దేనికర్రా, అంతే! ఇప్పుడు 'తెలుసు [illegible]' అని. ఇంతకీ [illegible] తెలియవచ్చిన విషయం ఏమిటంటే నేను [illegible] కొకసారి [illegible] వెళ్ళి—బజారు [illegible] వాళ్ళింటికి రావడంలేదని! [illegible] నడచి బజారుకు [illegible] ఎవరికి [illegible] [illegible] రోజూ [illegible] వెళ్ళటం పాపమా? [illegible] అవిడ [illegible] ఎక్కడ [illegible] నేను బి. ఏ పాసవడం [illegible] చూడ డానికి [illegible] రావడంలేదని, ఇదంతా ఆ చదువు తెచ్చిన గర్వమే అనీను.

అసలు మరల దీర్ఘంగా ఆలోచించామంటే చదుకున్నవారికే గర్వం ఉంటుందనడంలో అర్థంలేదు. చదువుకున్నవారు మాత్రమే గర్వం అనే పదంమీద 'సర్వాధికారులు' కాలేరు. కాని నా ఉద్దేశ్యంలో ఉత్తమమైన చదువు, [illegible] గర్వం ఉండదని మరింత విపులంగా [illegible] సంఘంలో మనకు అనేక [illegible] ఎందుకంటే ఏదో చదువుకుని కూడా [illegible] [illegible] అంటారు [illegible] ఏమి చదువుకోకుండా [illegible] ఎదుటివారిని మెప్పించి, [illegible] అందుకోవాలని అన్నారు. వారికి చదువు వలన


[illegible] స్వభావాన్ని [illegible] మనవచ్చు. కాని అందరు [illegible] ఏ ప్రత్యేకతా లేకుండా గర్వపడే వారూ ఉన్నారు.

ఈ కోవకు చెందిన [illegible] నా కొకసారి పరిచయం ఏర్పడింది, ఆవిడ ఏమీ పెద్ద చదువులు చదువలేదు. అందంతో గాని, గుణంతో గాని, ధనంతో గాని, తన హోదాలో గాని, లేక ఏ ఇతర కళలో గాని గర్వపడవలసినంతగా ప్రత్యేకత ఏమీ లేదు. అయినా 'సుపీరియారిటీ కాంప్లెక్సు' అంటారే అది [illegible] ఎక్కువ.

అవిడకి [illegible] చూస్తే తగని [illegible], [illegible] ఎదుటివారిని [illegible] వారు బాధపడుతుంటే తన వాక్చాతుర్యానికి, [illegible] [illegible] గర్వం? [illegible] [illegible]

[illegible] సంస్కారం [illegible] అవిడ [illegible] చదువుకున్నది. [illegible] పెద్ద ఉద్యోగస్థు[illegible] [illegible] దాంభికం, ఆడంబరం, గర్వం [illegible] సింపిల్‌గా, మాటలో [illegible] ఉంటుంది [illegible] గర్వం [illegible] [illegible] గర్వంలేదు. [illegible]

[illegible] చదువుకున్న [illegible] గర్వం [illegible] గర్వం ఉండవచ్చును. [illegible] [illegible] అర్థాన్ని [illegible] స్త్రీలు [illegible] [illegible] ఆశిక్షించడం. [illegible]



భార్యలు బానిసలా?

రత్నగారి ఈ వ్యాసం భార్యలను బానిసలుగా చూచే పురుషులకు గుణపాఠం లాంటిది భార్యాభర్తలిరువురు మంచి స్నేహితులవలె ఉండాలన్న వారి వాదనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను అయితే మరి పురుషులను (భర్తలను) తమ బానిసలుగా చూచే నవనాగరిక విద్యావంతులయిన యువతుల మాటేమిటి! వారిని గూర్చి రచయిత్రి వ్యాసంలో ప్రస్తావించలేదే! కొన్ని ఇళ్లల్లో భర్త భార్యని గౌరవంగా చూస్తుంటే, ఆమె అది అతని అసమర్థతగా భావించి పెత్తనం చెలాయిస్తుండటం కద్దు కనుక ఒకరి నౌకరు అవసర సమయాలలో ఇంటిగుట్టు రచ్చకీడ్చక ఒకరి పనులు వేరొకరు చేస్తే ఆ సంసారం భూలోక స్వర్గం కాగలదు

ఇ. ఉషాహేమచందర్ (హైదరాబాదు)

* * *

ఈ చక్కని వ్యాసము వలన ఈ కాలపు పురుషులు వారి నడవడికలు మార్చుకొని వారి వారి పతిమణులతో హాయిగ, సంతోషముగ కాలము గడుపుదురని ఆశిస్తున్నాను

ఇ. వి. ప్రమీల (తాటిగుంటపాళ్యం)

* * *

భార్యలు బానిసలు ఎన్నటికీ-కారు ఆమె చెప్పినట్లుగా భార్యాభర్తలు రెండు కళ్లలాంటివారు అందులో ఎవరు లోపించినా సంసారం నరకం అవుతుంది చాలామంది భర్తలు భార్యలని (ఈ కాలములో కూడా) బానిసల క్రింద చూస్తున్నారు అది చాలా తప్పు ఆమాటకొస్తే భర్తలే బానిసలు. భార్య డబ్బిచ్చి అతన్ని కొనుక్కున్నట్లుగా కదా అవుతోంది కానీ భార్యాభర్తల్లో ఇలాంటి దురుద్దేశాలే ఉండకూడదని నా ఉద్దేశం అందరు భర్తలూ అలాంటివారు మాత్రం కాదని గుర్తించాలి భార్యాభర్తలిద్దరూ రెండు చక్రాలలాంటివారు ఇద్దరూ కలిసి సంసారమనే బండిని సరిగ్గా లాగితే, ఏ ఒడుదుడుకులూ లేకుండా కాలం వెళ్లిపోతుంది కాబట్టి ప్రతి మగవారు భార్యలు బానిసలు కారుఅని గుర్తించి మెలగమని కోరుతున్నాను

శ్రీమతి పి. రత్నమాల (సికిందరాబాద్)

* * *

'ఇరుసు' బండికి ఎలా ప్రధానమో సంసారంలో 'స్త్రీ' అలాంటిది ఆమెను బానిసగా చూడటం భర్త అవివేకం జోడెద్దులు కలిసి సమానంగా పని చేస్తేనే బండి సాఫీగా పోతుంది అలాగే జీవితంలో భార్యాభర్తలు సమానంగా పనిచేసి (వంతులు వేసుకొని కాదు!) సర్దుకొని పోతుంటే ఆ సంసారం సాఫీగా, సంతోషంగా ఉంటుంది భర్తలు వంట పనిలో సహాయం చెయ్యకపోయినా కనీసం చిల్లర పనులు అంటే—తువ్వాలు, సబ్బు, టూత్ పేస్టు, స్నానానికి నీళ్ళు మొదలైనవి భార్య చేతిమీదుగా తీసుకోకుండా తామే స్వయంగా చేసుకుంటే భార్యలకు కొంత 'రిలీఫ్' ఇచ్చినట్లు ఉంటుంది!

కాకర్లమూడి వెంకట వనజ (రేపల్లె)

* * *

వ్యాసంపై విమర్శ తప్పదు దేవుడు, సృష్టి అనే ప్రస్తావన వచ్చిందిగనుక చెప్పాలి సృష్టిలోనే స్త్రీ, పురుషుల వ్యత్యాసమున్నది ముందు నరుని సృష్టి, తదుపరి నారీసృష్టి నరునిలో నుండి దేవుని ఆనందము కొరకు నరుడు, నరుని ఆనందము కొరకు నారీ సృష్టించబడ్డారు నారిని ఏలుమని నరుని కాజ్ఞాపించెను దేవుడాదిలో (చూడు బైబిలు ఆ కా 3: 16లో) దీని అర్థము తెలిసిన చాలును భర్తతోపాటు భార్యకు సమాన హక్కులు, హోదా కావలెననుట భారత నారీ లోకాని కొక తీరని మచ్చ దీనినిబట్టే అమెరికాలో విడాకుల సంఖ్య అత్యధికం స్విట్జర్లాండ్‌లో స్త్రీలే తమ వోటు హక్కును నిరాకరించిరి అలాగే జాన్‌రస్కిన్ కూడ స్త్రీ కొక స్థానం నిరూపించిరి వారు మేధావులు ఈవిధమైన విమర్శకు 'స్త్రీలోకం' నన్ను క్షమింతురుగాక

ఇ. రాజేంద్రబాబు (తాడేపల్లి)

సిటీలో సినిమాలు

ఏ సిటీలో నైనా అందరికీ ఉన్న ఈ ఇబ్బందును "జగదీశ్వరి" గారు చాలా బాగా వ్రాశారు డబ్బున్నవాళ్లదే ప్రపంచం అయిన ఈ రోజుల్లో సామాన్య మధ్య—కుటుంబీకులు సిటీలలో ఎదుర్కొనే కష్టనిష్ఠురాలు చాలా ఉన్నవి మహిళాభ్యుదయం గూర్చి అభివృద్ధి కావాలంటూ ఇటువంటి చిన్న విషయాలలో అశ్రద్ధ చూపడం చాలా విచారించదగినది సిటీలో సినిమాలకు వెళ్లడం అనేది చాలా కష్టం అదే కుటుంబాలతో అయితే మరీను సిటీలో నివసించేవారికి నగరంలో ఉన్నామనే తృప్తి తప్ప ఇతర విషయాలలో చాలా లోట్లున్నవి సిటీ జీవితం డబ్బున్నవారికి తప్ప మధ్య—తరగతి కుటుంబీకులకు చాలా కష్టం

కుమారి రామధేను వసంత (అలహాబాద్)

* * *

నగరంలోకి కొత్త సినిమా వచ్చిందంటే, టిక్కట్ దొరకక నల్లబజారులో టిక్కెట్లు కొని (బ్లాక్ మార్కెటు), గేటు—ఉద్యోగం కూడా చూచుకుంటూ సినిమా చూసేకన్నా మరి నాలుగు రోజులు గడచిన తరువాత పోయి చూచినచో ఏమి నష్టము? అసలు తెలియక అడుగుతాను, సినిమాలు చూడకపోయినచో (అంత అవస్థపడి) ఏమి ఆపత్తు సంభవించనున్నది? దానినిబట్టి తెలిసే దేమిటంటే, మన నారీలోకము కూడా తప్పుదారులు త్రొక్కుచున్నారని దీనినిబట్టి మన నారీలోకము సినిమాలు అన్నచో అదొక వింతగాను, ఏదో భగవంతుడు అందులో ప్రత్యక్షమవుతాడనిన్నీ, అది చూడకపోయినచో మన బ్రతుకే వ్యర్థమని భావించుచున్నారని, చూచినచో మోక్షము పొందినట్లుగా భావించుచున్నారనిన్నీ తోచుచున్నది ఈ వ్యాసము చదివిన తరువాత జగదీశ్వరిగారి అవస్థలు తలచుకొని జాలిపడుటయా, లేక నారీలోకము ఇంతటి అమాయకపు స్థితిలోనికి దిగజారిపోయిందని బాధపడుటయో తోచుటలేదు

శకుంతలా శర్మ (ఈరోడు)

* * *

"సిటీలో సినిమాలు" చదివిన నాకు చాలా ఆశ్చర్యము కలిగినది హైదరాబాద్ మహానగరంలో సినిమా హాల్ అంత అన్యాయంగా ఉందంటే నేను నమ్మలేకుండా యున్నాను

ఆర్ అమ్మలు (నెల్లూరు)

* * *

సోదరి ఆర్ జగదీశ్వరిగారు ఏదో వ్రాసకోసం పనికిరాని విషయాన్ని పరిగ్రహించి వ్యాసంగా చిత్రీకరించారు పట్టణాలలోని సినిమాల పరిస్థితి అవకతవకలు అన్యాయాలూ ఇదీ ఒక వ్యాసమేనా ?

సిహెచ్ కామేశ్వరి (రామచంద్రపురం)

విమర్శ

ఇకనుండి వనిత లోకం శీర్షిక తీసివేసి ఆ పేజీలు ఇంక దేనికైనా ఉపయోగించండి ఎప్పుడు చూసినా పాడిందే పాట పాచిపళ్ల దాసరా అన్నట్లు స్త్రీలు పురుషులను కించపరచటం తప్ప ఇంకేమి ఉండటం లేదు ఈ వ్యాసాలు చదివి విసుగెత్తిపోతోంది పరిశుభ్రతలాంటి వ్యాసాలు ఉపయోగిస్తాయి కాని ఇలాంటివన్నీ దండగ భర్త కూరలు తరిగిచ్చి వంట చేసిపెడితే అక్కడికి మంచివాడు లేకుంటే చెడ్డవాడు అతనికి కొంత సహాయం చేసేసరికి స్త్రీ బానిస అయిపోతుందా ? బహుశా ఈ వ్యాస రచయిత్రికి వివాహం అయిఉండదు అయిఉంటే ఇటువంటి వ్యాసం వ్రాయరు

కుమారి అయ్యగారి సూర్యకాంతం (రాజమండ్రి)


* * *


చాలామంది వనితలు పేరుకోసం అది బాగుంది, ఇది బాగాలేదని విమర్శించడమే కాని ఎందుకు బాగుంది ? ఎందుకు బాగాలేదు ? అని కూడా సంపూర్తిగా విమర్శిస్తే బాగుంటుంది

శ్రీమతి చటువర్తి కృష్ణవేణి (సూర్యాపేట) ★



తలనొప్పితో బాధపడుతూ ఉంటే ...







సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహము కలిగించును

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా స్వస్థత కలిగించును తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి.



ఒకే ఒక బిళ్ల చాలును

ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

పెద్దవారికి 1 బిళ్ల

పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు :

వాల్టాస్ లిమిటెడ్

JWT VT 3529

హరివంశము

ఉజ్జయినీ పర్వం-6

నగర ప్రాగ్ద్వారమున ఆచార్య సాందీపని ఉజ్జయినిలో ప్రవేశించెను మహారాజు దారుక సారధికమైన రథమును రాజాధిదేవితో గూడ నధిరోహించగా తక్కిన పరివారము గూడ తమ తమ వాహనముల నధిరోహించిరి మహారాజు ఒక్క పురోహితునితో తప్ప మరియొక్కరితో మాటాడ లేదు స్వామి ! కపిలను సిద్ధము చేసినాడు గదా ! అని ఆయనతో మహారాజు అనుటయు "మహారాజ ! సర్వము సిద్ధము చేయబడినది అని ఆయన అనుటయు జరిగినది రథము కదలినది సర్వ పరివారమును కదలినది అమృతమును సాధించుటకు శచీ—సహితుడై పురందరుడు సోపాధ్యాయుడు సపురోహితుడు సానుచరుడు బయలు దేరినట్లు అది యంతయు భాసించినది మహారాజు దారుకునితో నేవో చలోక్తులు పల్కగా మహారాణి రాజాధిదేవి మృదుమధుర మందహాసములతో నా మాటల నంగీకరించుచున్నది పట్టణముయొక్క వినూత్న శోభను తిలకించుచున్నది

నిన్న సాయంతనము తా నీ పట్టణమును చూచినది అప్పుడెంత యందముగ నది యున్నట్లప్పు డనిపించుటలేదు నిన్నటి యందము వేరు నేటి యందము వేరు శుచిస్నాతయైన వృద్ధ బ్రాహ్మణివలె నగరము భాసించుచున్నది నగర మంతయు నష్టాంగసుందరముగ నలంకరింప బడినది ఎచ్చట చూచినను క్రముకవాకములతో కదళీస్తంభములు వీధులు మండితములై యున్నవి ఎచ్చట చూచినను రావియాకులతోడి తోరణములు కట్టబడి యున్నవి వీధులు విశదములు చేయబడి కస్తూరితో అగరుతో కలయంపి చల్లబడి నవాన వాల హారపరీతములై ముత్యముల పొడితోడి కర్పూరముల రజముతోడి విదూ రజముతోడి రంగ వల్లులు తీర్చబడి భూమికి దిగివచ్చిన వికుంఠము వలె శోభాయమానముగ నున్నవి ఇది మహారాజు తనయందు చేయు ప్రేమయో ఆచార్య సాందీపనియందు నెరపు గౌరవమో రాజాధిదేవి కర్థము కాలేదు

మహారాజు సపరివారుడై నగర ప్రాగ్ద్వారమును చేరినాడు వందులును మాగధులును నాయన నచ్చట స్తోత్రము చేసినారు తార్యత్రకములు మ్రోగినవి సద్దుమణగగా మహారాజు బయలు కొలువుండినాడు అమాత్య పురోహితోపాధ్యాయాది ప్రకృతి జనములు యథాస్థానముల నలంకరింపగా నాయన నిట్లన్నాడు: "మరికొంతసేపటికి ఆచార్య సాందీపని సశిష్యుడై వచ్చును మనము ఆయనకు సుస్వాగతి నెరపవలసి యున్నది ఆచార్య లిచ్చట లేక బృహస్పతిలేని స్వర్గమువలె ఉజ్జయిని వెలవెల బోవుచున్నది ఎట్లయిన నేమి నేడా కొరత తీరుచున్నది

అంతలో చారులు వచ్చినారు మహారాజు వారికి సన్నిధిని దయచేసి విషయ మేమని ప్రశ్నించినారు ఆచార్య సాందీపనియు వారి శిష్యులును ఉజ్జయిని పొలిమేరలలో నింకొక అరఘడియలో కాలుపెట్టుదురని వారిప్పుడు శిప్రవగువను ప్రాతః కరణీయములను తీర్చుకొని విశ్రమించి యున్నారనియు తెలియజేసిరి మహారాజు సభార్యుడు సపరివారుడు పాదచారియై యా పొలిమేరల కభిముఖుడై నడచినాడు అట్టులాయన పొలిమేరలను చేరువేళకు సూర్యుడాకాశముపై నల్లంతపైకి పోయియు తీక్షణంకాలేదు శిప్రమీదనుండి నగరోపవనములమీదుగా వచ్చిన చల్లని గాలులు హృదయాహ్లాదములు మనస్సంతోష కారణములునై వీతెంచినవి అప్పటికే ఆచార్య సాందీపనితోడి శ్రీకృష్ణ సారథికమైన రథ మంత దూరములో కన్పించుచున్నది ఆ రథ గమన మతివిచిత్రముగానున్నది అది రథము నడుచుచున్నట్లులేదు ఏదో దేవతలు విమానములో భూమికి దిగుచున్నట్లున్నది ఆ రథ గమనముచూచి రథసారథ్య కుశలుడైన మహారాజు అబ్బా ! అనినాడు రాజాధిదేవిని చూచి మందహాసముచేసినాడు

"రాజాధి ! నీ యీ మేనయల్లుడు భగవంతుడనిగదా మా యాదవులు భావింతురు అదియేమో గాని యతడు లోకాద్భుతకారి రథసారథ్య నైపుణి కలవాడే ! చివరకీతని కెవ్వని సారథియనియో పేరు మిగిలిపోవును అన్నాడు

ఆమె కిలకిల నవ్వినది స్వామి ! తమవన్నియు విడ్డూరపు మాటలు మావాని కొక్కని రథమునకు సారథ్యము వహించవలయు కర్మమేల పట్టును ! అన్నది

ఏమో ! నాకట్లు అనిపించుచున్నది అన్నాడు జయత్సేనుడు

అంతలో ఆచార్య సాందీపనితోడి రథము వచ్చి అచ్చట నాగినది ఆచార్యులు రథము నవతరించినదే తడవుగా మహారాజు జయత్సేనుడు సభార్యుడై యాయనకు సాష్టాంగముగ ప్రణామ మాచరించి నాడు ఆయన కన్నులు ఆనంద బాష్పములతో నిండి పోయినవి ఆచార్యులాయనను తన బిడ్డనువలె అక్కునకు హత్తుకొన్నారు. ఆనంద బాష్పములతో వలని తలను మూర్కొనినారు. ఆచార్యాణి రాజాధి దేవిని దగ్గరకు తీసుకొన్నది

శ్రీకృష్ణదేవుడనినాడు:

ఇచ్చట నందరు మమ్ముంను విస్మరించు చున్నారు నేను ఆచార్యులతో అపుడే అన్నాను. స్వామి! ఉజ్జయిని మా నగరము అచ్చట మమ్ము లను మీరు మరచిపోదురు— అని నంతయు జరిగి నది

అందరును శ్రీకృష్ణునివంక చూచినారు అంద రును కన్నులలో నవ్వులుగా, ముఖములలో ఆనంద ములుగా చూచినారు

రాజాధిదేవి యన్నది:

'నాయనా!

ఆమె మాటాడలేకపోయినది భగవంతుడామె కును మహారాజుకును వందనమాచరించినాడు మహారాజు కొంటెగా నవ్వుచూ ఓసి ! రాజాధి ! మా యాదవులకు మర్యాదలు తెలియునో అన్నాడు

శ్రీకృష్ణదేవు డనినాడు:

'మహారాజ ! మా రాజ్యమున కొంతకాల ముందుముగదా ! మర్యాద లనవేమో ఇచ్చట నభ్యసింతుము

ఆచార్యాణి గల్లున నవ్వినది :

జయత్సేన ! మా తండ్రివద్దటయ్యా నీ మాటల ! అని ఆమె శ్రీకృష్ణదేవుని దగ్గరకు తీసుకుని ఆయన చుబుకమును ముద్దుగొన్నది

శ్రీకృష్ణదేవుడు మరల ఇట్లనినాడు మహా రాజ చేయవలయు పనులు విస్మరించుచున్నారు '

జయత్సేనుడు ఉలిక్కి పడినాడు అంతలో తెప్ప రిల్లినాడు కలకల నవ్వినాడు

ఎట్టులైనను మీరు యాదవులు; అప్రహ తులు తెలివిగలవారు

ఇప్పటికైనను మహారాజు గ్రహించినారు' అన్నది రాజాధిదేవి

మహారాజు ఆచార్య సాందీపని దిక్కై ఇట్లు లనినారు

'ఆచార్య ! తమకోసము మహాకాళవనములో నాశ్రమము నిర్మింపచేసినాను ఆశ్రమ నిర్వాహణకుగాను శిప్రనంటియున్న నంద గ్రామము లను తమకు సమర్పించుచున్నాను ఇప్పుడిదిగో ఈ కపిల నిచ్చి ధారాపూర్వకముగా నీ దానము చేసెదను తమరు స్వీకరించవలయును


శ్రీకృష్ణదేవుడు మందహాసము చేసినాడు

ఆచార్యసాందీపని ఇటు లన్నారు జయత్సేన ! మేము కపిలను స్వీకరింతుము గ్రామములను నీవే చూచుచుండుము నేను నీ ప్రజలలో ప్రజను నా ఆశ్రమమును అట్టిదియ అంతకన్న మా కేమి కావలయును '

మహారాజు మరి మాటాడలేదు ★

లక్షలాది జనులకు ఆనందం కలిగించే ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
ప్రకటనలు వేసి మీ వ్యాపారాభివృద్ధి చేసుకొనండి





ప్రియమైన సలహా!

ఒక సువర్చల సుఖమున
కొక సుబ్బారావు లంచ మొక్కటి బట్టెన్
అకటా! సువ్వర్చల విరు
చుక పడి పో లంచగొండి సుబ్బడ' వనుచున్
ఆవిడ యనునది యేమన
"ఈ విధముగ పొడు లంచ మేలా పట్టన్?
లేవా ప్రోవలు పెక్కులు
కావలసిన సొమ్ము లెల్ల గడియింపంగన్!
ఎప్పుడు కావలసిన మన
మప్పుడు పని చేయవచ్చు నప్పులు కుప్పల్
తప్పేమి గలదు అందున,
అప్పిచ్చెడివాడు తిరిగి యడుగక చనునే?
ఇవ్వనచో నివచ్చును
ఇచ్చినవాడూరకున్న నెగవేయనగున్
వచ్చిన నష్టం బేమిటి?
పుచ్చుకొనిన సొమ్ము మనకు భుక్తంబవదే!
మనలో మన మాట ప్రియా!
అనబో కెచ్చోట, అప్పు లందుట వరకే
మన వంతు తిరిగి ఇచ్చుట
మన వంతా? తీర్చుకొనుట మన తరమగునా?
లంచంబు గొనుట నేరము
ఎంచంగా నప్పు చేసి ఎగనామముతో
ముంచినను కూడ నేరం
బించుకయును గాదు, తిరిగి ఇత్తునటన్నన్"
ఆవిడ బోధకు సుబ్బా—
రావిప్పుడు లంచములను రాబట్టుట లే
దేమైన వలసినప్పుడు
తీవిగ అవి యప్పు దెచ్చి పెక్కుల నిక్కున్

పి. యస్. రంగారావు (భద్రాచలం)

నల్లి ప్రార్థన

ఇందు గల దందు లేదని
సందేహము లేదు నల్లి సర్వోపగతియై
ఎందెందు వెదకి జూచిన
నందందే గలదు నల్లి మహాలోకంటే!

కలదందురు గోడల యెడ
కలదందురు కుర్చి సోఫ మంచములందున్
కలదందు రన్ని దిశలను
కలవరపడి కలయంగ జూడ కాన్పింపదుగా!

'నల్లి' యను రెండక్షరములు
హరియించును రక్తమాంస మనుజుల నిలలో
నల్లీ నీ నామ మహాత్మ్యము
నరములు వణకంగ జేయు నరులకు భువిలో!

ఒక పరి రక్తము పీల్చుచు
నొక పరి కనుచాటు యగుచు కడునేర్పుగ దా
నొక్కొక పరి పెట్టుగ బీల్చిన
నిక్కము కైవల్య పథము పందలు యున్నన్!


వి. వి. రామానుజాచార్యులు,
(సికింద్రాబాద్)

* * *

లంబోదరుడా?

అర్కుం డస్త్రాద్రి కరిగె
వర్కెట్లనని భయమ్ము—వలదెవ్వరికిన్!
తర్కము విడి యొక 'చెక్కడ'
క్లర్కే మన పనులు జేయు—లంబోదరుడా!
తెలివికి ఈ భువి లోపల
కలుగును న్యాయమ్మనుకొని—కాలము గడుపన్
ఫలితమ్ము తెలివి లేనికి
'అలలా' యని జోలపాడు—లంబోదరుడా!
'కాకా' రికమండేషను,
'ఫీకా' యొక చిన్న సైజు—ఫీజు దలంపన్
ఓ కాయిత మీ రెంటికి
'ప్రాకారము' నిశ్చయముగ—లంబోదరుడా!
తప్పులు చేయుట సహజము
అప్పులు విరివిగ నడుగుట— అతి సహజమహా!
అప్పులు తప్పులు భువి కా
రప్పాడి నెయ్యి వెలుగును—లంబోదరుడా!
కథ ప్రచురణ కాలేదని
వ్యథ చెందిన ఫలితమేమి—వాలదు ఒడిలో!
మధురములగు ప్రేమ కథలె
రథములు నుమి కీర్తి కిలను—లంబోదరుడా!
కాలేజీలో చదువులు
లా లోపల జారిపడుట,—లాష్టన పెళ్లో!
లైలా మజ్నూ గతియో
లా లైఫు కథానిక లివి—లంబోదరుడా!
ట్రూ కాపీలకు సైనులు
మాకంటే మాకటంచు—మరి మరి జేరన్
రూకకు షణ్మవసరమని
రాకాసులు నిర్ణయింప్రచి—లంబోదరుడా!
పోష్టుల కష్టాలే చేయుగ
పోష్టల్ ఎక్స్‌పెన్సులకు—పోగా నాష్ట
పోష్టల్ 'ఆర్డర్లయిదుకు'
లాష్టన మొండి చేయియె గతి—లంబోదరుడా!


ప్రోవి రామమోహన శాస్త్రి,
(దొండపాడు)



చిత్రకారుడు : ప్రసన్న (అనకాపల్లి)







'తంబు'

పుల్లావాడి బారసాల రోజున పెట్టిన పేరేమిటో గాని అందరూ వాడిని "సొంబం" అనే పిలుస్తారు. (పిలవగానే ఓయ్ అని వాడు అంటాడు)

నిజం చెప్పాలంటే వాడి మొహంలో సగం భాగం వాడి నోరే ఆక్రమించి ఉంటుంది. మిగిలిన వగరలో ముక్కూ, కళ్ళూ మొదలైనవి సర్దుబాటు అవడానికి పోటీ పడ్డట్టు ఉంటాయి. రంగు సంగతి మాత్రం అడక్కండి మరి.

అదీకాక అస్తమానం నవ్వుతూనే ఉంటాడు. నవ్వినా నవ్వకపోయినా కొట్టొచ్చేటట్టు కనిపించే 'ఎదర పళ్ళు' వాడిలో ప్రత్యేకత.

ఈమాత్రం కొండ గుర్తులు తెలిసినవాళ్ళు సొంబాన్ని సులభంగా గుర్తు పట్టెయ్యొచ్చు.

పోల్చిక పట్టినవాళ్ళు కూడా పనున్నట్టు పారిపోతారు అప్పుడప్పుడు. అంటే పరిచయం లేకా కాదు, పలకరించడానికి మొహమాటపడీ కాదు.

అసలు సంగతి ఏమిటంటే సొంబం నోరు విప్పి మాట్లాడ్డం మొదలుపెడితే ఎదుట మనిషి తడిసిపోతాడు. తప్పించుకోవాలంటే ఇటుకేసి తిరిగి మాట్లాడాలి. అయినా వీపు తడిసిపోతుంది. అంతగా మాట్లాడక తప్పని పరిస్థితి వస్తే గొడుగు వేసుకోవాలి. లేకపోతే వాడు మాట్లాడే టప్పుడు 'ఫౌంటెన్' లాగ తుంపర్లు పడుతూ ఉంటాయి.

అందుకనే వాడికి ఆధునిక 'నైఋతి ఋతు పవనం' అని పేరు పెట్టారు — కాని ప్రచారంలోకి రాలేదు.

అయినా వాడితో మాట్లాడ్డానికి (కాస్త దూరంలో మసలుతూ) నాకు సరదాగా ఉంటుంది.

ఏమీ తోచక 'సొంబం' ఏమి చేస్తున్నాడో చూద్దామని బయల్దేరాను.

నన్ను చూడగానే ఒక్కసారి పాల తప్పేలా కింద పడ్డట్టు నవ్వాడు (అది వాడి పలకరించడం పొగసు)

—40 వ పేజీ చూడండి





జరిగిన కథ

రామచంద్ర పురవాస్తవ్యుడు ప్రసాద రావుగారి కుమార్తె నిర్మలకు అజంతా విహారాలకు వెళ్తుండగా ప్రోఫెసర్‌తో కారు చెడిపోయి ప్రయాణం సాగక బాధ పడుతున్న ఓ శేఖర్ ఆయనభార్య రుక్మిణమ్మతో పరిచయం ఏర్పడుతుంది. రుక్మిణమ్మగారు నిర్మలను తన అక్కగారి కుమారుడు ప్రకాశ్‌తో, వసంతకు కేటకాకాలంలోని బంధువులతో వివాహం జరిపిస్తుంది. కానీ, కుసుమకు కూడా ప్రసాదరావుగారు వివాహం చేస్తారు. కోడంటిక్యం భరించలేని కుసుమను భర్త అనుమతితో ప్రసాద రావుగారు ఇంటికి తీసుకువస్తారు. ప్రకాశ్‌కు మనస్థిమితం తప్పగా బొంబాయి పిచ్చి ఆస్పత్రిలో చేరుస్తారు. రాజారావుగారు తమ కొడుకుకి పిచ్చి ఉందన్న విషయాన్ని వెల్లడిస్తారు. భర్త వ్యసనాలకు లోనయ్యాడని విని కుసుమ ఆత్మహత్యకు పూనుకుంటుంది. ఈ సంగతి విన్న సుబ్బారావు అన్నను ఇంటినుంచి వెళ్ళగొట్టి, భార్యదగ్గరకు బయల్దేర్తాడు. డాక్టరు శాంత నిర్మలకు తనగాథ చెప్తుంది.

10

నిర్మల దైనిక జీవిత విధానమే మారిపోయింది.

ఆ ఇంట్లో సంగీతసాధన తిరిగి ప్రారంభమైంది. నిర్మలకు తోటపని విధిగా చేయటం అలవాటైంది. ప్రొద్దుట ఒకగంట, సాయంత్రం ఒకగంట తోటలో తిరుగుతూ పని చేస్తుండేది. గులాబీ తోటను వేసింది. కొమ్మలను కత్తిరించటం, వాటికి వేయవలసిన ఎరువులు ఏయే రకాల గులాబీలు ఏవిధంగా పెరుగుతాయో అంతా క్షుణ్ణంగా తెలుసుకుంది.

అవి ఏపుగా పెరిగి పూలుపూస్తే, ఆమె హృదయంలో ఆ పూలు పూలమాలలై ఊగేవి. పసిబిడ్డకు చేసే సేవ చేసేది. ఆ పూల అందాలన్నీ, వాటి పరిమళాన్ని ఆస్వాదిస్తూ, ఆనందంతో తన్మయత చెందేది. ఆ కుసుమ—రాజాలు అమ్మల ఒడిలో పవళించవలసినదేగాని, వాటి నాశం కోరదగినది కాదు. బహుశః పుష్ప విలాపం చదివింది కాబోలామె!

ఇంటి బాధ్యతలన్నీ తన భుజాలపై వేసుకుంది. అంతేకాదు; ఇంటిపనన్ను, రేడియోపన్ను ఇలాంటివి కన్నీ దంతా నిర్మలే చూచుకోవటం ప్రారంభించింది. మామగారు ఆమెకు ఆస్తి విషయాలు, ఎంత భూమి ఉన్నదీ, ఎంత ధాన్యం వచ్చేది, ఏ విధంగా అమ్మవలసినది, వారికున్న హక్కులు చెబుతుండేవారు. ఈ విషయాలు తెలుసుకుని బాధ్యతాయుతంగా నడవాలని వారి అభిప్రాయం. ఇవి మాధాయగా తెలుసుకుంటే మంచిదని చెప్పేవారు. నిర్మల, మాలతి అన్ని విషయాలు తెలుసుకుంటూ ఉండేవారు. రాజారావుగారు చెబుతుంటే శ్రద్ధగా వినేవారు.

క్రమబద్ధమైన జీవితం అలవాటు చేసుకుంది. ఆ పెద్ద ఇంట్లో ఆమె కేదో ఒక పని తగులుతూ ఉండేది. పాప పెరుగుతోంది. అత్తగారు మాలతి రాజారావుగారు నిర్మల ప్రవర్తనకెంతో ఆనందించారు. వారి హృదయాలెంతో తృప్తి చెందాయి.

క్లబ్బులకుగాని, మహిళా మండలికిగాని వెళ్ళటం ఆమె కిష్టంలేదు. అక్కడ జరిగే విలాసాలకుగాని, సత్కార్య కలాపాలకుగాని, ఇతరులకు సహాయం చేయటానికిగాని తావులేని ఆ సంస్థల నామె ఏవగించుకుంది.

"ఆమె భర్తకు పిచ్చిట ... ఆడబడుచు కుంటిదిట ... ఉన్నవాళ్ళవమ్మాయి కాదుట ..." ఏవి భరించినా, నిర్మల ఇదిమాత్రం సహించలేదు. అందుకే ఆమె సాధ్యమైనంతవరకు స్త్రీ లోకానికి దూరంగ ఉంటూ, చివరికి పేరంటానికి కూడ అందరూ ఉన్నప్పుడు వెళ్ళటం మానేసింది. ఆమె కెంతసేపూ ఇల్లు, ఇంటి బాధ్యతలు, డాక్టర్ శాంత హాస్పిటల్ తప్ప మరే ఇతర విషయాలపై మనసు పోనిచ్చేది కాదు.

కానీ భర్త విషయమైన చింత పోలేదు. దుఃఖంతో హృదయాధారంతో కుమిలిపోయిన క్షణాలలో డాక్టర్ మాటలు జ్ఞాపకంవచ్చేవి. అనుక్షణం అవి ఆమెకు ఒక విధమైన బలంనిచ్చి ప్రోత్సహించేవి.

సంవత్సరం దాటింది కాని, నిర్మలకు బొంబాయి నించి కబురు రాలేదు. భర్తను చూడాలన్న కోర్కె

33 వ పేజీ చూడండి

కాంబోడియా ఘనత: శిథిలాల్లో దాగిన శిల్పసంపద!

దేశ చరిత్ర పుస్తకాలలోకంటే శిథిలాలలోను, కాల గర్భాన కరిగిపోక నిల్చిన శిల్పాలలోను యెక్కువగా తెలుస్తోందన్నది అందరూ ఒప్పుకొనే మాట.

కాంబోడియా దేశపు గతంఘనత, నాటి సాంకేతిక నైపుణ్యం అక్కడి శిల్ప సంపదను చూస్తే తెలుస్తుంది. మునుపు వీటిఫోటోలు చూడడానికే గాని అక్కడికి వెళ్లి చూడటం పడేది కాదు. కాని రానురాను ఆ మధ్య నుంచీ టూరిస్టులకు అవసరమైన యేర్పాట్లుకూడా చేశారు. సైగాన్‌కు బాంగాక్‌కు మధ్యన ఉన్నది కాంబోడియారాజధాని 'నామ్‌పెన్.'

ప్రఖ్యాతి "అంగ్కోర్ వాట్" శిల్పాలను చూడాలంటే విమానంలో కాంబోడియా రాజధాని చేరుకుని అక్కణ్ణించి వెళ్లాలి. ఈ అంగ్కోర్ 'వాట్' అనేది ఒక పెద్ద శిథిల దేవాలయం. ఇక్కడ ఇది ఒక్కటే కాదు దీనిచుట్టూ అమూల్య శిథిల శిల్ప సంపద ఉన్నది. ఇంతంత పెద్ద రాతి కట్టడాలు యితరత్రా అరుదు. అంగ్కోర్ వాట్‌లోని శిథిలాలను చూడటం కేవలం ఎక్కువ డబ్బుతో కూడిన పని మాత్రమేగాక చాలా సాహసం, ఓపిక వుండాలి. ఈ శిల్పాలను చూడటం ఒక మరుపురాని అనుభూతి, ఒక అడ్వెంచర్!



అంగ్కోర్ వాట్‌లోని శిల్పం.

ఈ అంగ్కోర్ వాట్ పరిసర మంతా చిక్కని దట్టమైన కీకారణ్యాలున్నాయి. అసలీ అరణ్యాల మధ్య యింకా యెన్ని శిథిలమైన అమూల్య శిల్పా లున్నాయో చెప్పడం కష్టం.

అంగ్కోర్ అనేది బ్రహ్మాండమైన శిథిల దేవాలయం. దీని చుట్టూరా భవనాలు, మందిరాలు చాలా ఉన్నా, కీకారణ్యంలో పడి ఉన్నాయి. 9 వ శతాబ్దం నుంచి 14 వ శతాబ్దంవరకూ కాంబోడియాలో గల రాజులు వీటిని కట్టించారు.

ఈ అద్భుత శిథిలాలను ఆనాడు వేలాది కూలీలు, శిల్పులు నెత్తురు ధారపోసి కట్టారు పెద్దపెద్ద యిసుక రాళ్లను దుర్భరమైన పరిస్థితుల్లో వారి ప్రాంతాలకు తీసుకునివచ్చి కొట్టి, ఇటుకలుగా చేసేవారు. అందులో వారొక పేరు తెలియని అడవి మొక్కల ఆకు-రసాన్ని కలిపే వారట ఇక అవి కాంక్రీటుకంటే గట్టిపడిపోయేవట!

ఇవాళ ఇంజనీర్లు యీ పసరు ఏమైఉంటుందా అని తలలు బద్దలు కొట్టుకుంటూంటే, కళారాధకులు, సామాన్యులు యీ శిల్పాల వైదగ్ధ్యానికి ముగ్ధులు అవుతూ ఉంటారు.

గత 50 సంవత్సరాలుగా యిక్కడి శిథిలాల అన్వేషణ కొనసాగిస్తున్నారు. శిలలు, మొక్కలు కలిసి అల్లుకుపోయాయి అనిపిస్తోంది ఇక్కడ.

ఇక్కడ పురాతన మందిరాలు దేవాలయాలు అన్నీ నాటి ఔన్నత్యాన్ని తెలుపుతాయి. సంస్కృతంలో వున్న శాసనాలు యిక్కడ అనేకం ఉన్నాయి.

ఇప్పుడిక్కడ గైడ్లను, టూరిస్టు హౌస్‌లను యేర్పాటు చేశారు; ఇంకా మంచి ఏర్పాట్లు చేస్తున్నారు కూడా. ★



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

23-11-1962 శుక్రవారము మొదలు
29-11-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం బంధుమిత్రులవల్ల అప్పుడప్పుడు కొంత ఇబ్బంది కలుగుతుంది. మీ వృత్తి వ్యాపారాలలో వృద్ధి సూచనలు కనుపించటంవల్ల మానసికంగా ఉత్సాహం పెరుగుతుంది మీ సలహాలవల్లను, వాక్సహాయంవల్లను ఇతరులకు ఉపకారం చేయగలుగుతారు తాత్కాలికంగా ధన విషయాలలో శ్రమ కనుపిస్తుంది మిమ్ములను భయపెట్టి తమ కార్యం సాధించుకొనే మనుష్యులు తటస్థ పడతారు. జాగ్రత్తగా ఉండండి తూర్పు దక్షిణ దిక్కులనుంచి అనుకూలవార్తలు వింటారు రాజకీయాలలో గౌరవప్రదమైన సమయం. ఎప్పటికప్పుడు మీ శక్తికిమించిన బాధ్యతలు పైనపడుతూ ఉంటవి ఆయా సమయాలకి తగినట్లుగా చల్లగా నెరవేర్చుకుంటూ ముందుకు పోగలుగుతారు స్వవిషయంలో శ్రద్ధ వహించలేకపోతూ ఉంటారు 24, 25 తేదులలో శుభకార్యాలు, గౌరవప్రాప్తి

*   *   *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రశాంతమైన కాలం. బుద్ధిబలంతో అందరిని సంతృప్తిపరచుకొంటూ గౌరవం పొందగలుగుతారు. ప్రయాణాలు చేయటంలో శ్రమకరంగా తోస్తుంది వృత్తికి సంబంధించిన విషయాలలో

> **గ్రహస్థితి**
>
> కర్కాటకంలో అంగారక రాహువులు, తులలో శుక్రుడు, వృశ్చికంలో సూర్యబుధులు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, కన్య తుల వృశ్చిక ధనస్సులలో చంద్రుడు.

మిమ్ములను ఆందోళన పరచగల వార్తలు తెలుస్తవి కుటుంబంలో విశేషంగా ఖర్చులు కనిపిస్తవి ఇంతకు ముందు అనేక సందర్భాలలో మిమ్ములను అనుసరించుకొని ఉన్నవారే అకస్మాత్తుగా వ్యతిరేకంగా మాట్లాడటానికి ఆరంభిస్తారు కోర్టు కచేరీలలో గౌరవము, కార్యసిద్ధి లభిస్తవి ముందుముందు జరుపవలసిన పనులను గురించి సరియైన నిర్ణయాలు చేయగలుగుతారు. అజాగ్రత్తవల్ల నష్ట సూచనలున్నవి. 27, 28 భయాందోళనలు. దుర్వార్తలు తెలుస్తవి.

*   *   *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

గ్రహబలం బాగున్నది ఏ విషయాన్ని గురించి ఆలోచించినా ఇతరుల అభ్యంతరంఅనేది ఉండదు. ధన విషయంలో సర్దుబాట్లుమాత్రం శ్రమకరం గానే తోచవచ్చు వృత్తిలో క్రొత్త పద్ధతులను అనుసరించి సంతృప్తికరమైన ఉపయోగం పొందగలుగుతారు స్నేహితులమీద భారంపడరి సహాయం పొందే సందర్భాలలో అనేక సందేహాలు, అభ్యంతరాలు రాగల సమయం క్రమక్రమంగా ధైర్యం లభిస్తుంది సాహసంతో ముందుకు పోగలుగుతారు. దైవకార్యాలకు ఆటంకాలు వస్తవి ప్రస్తుతం మీ అధికారాన్ని మృదువుగా ఉపయోగించుకోవలసి ఉంటుంది. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి అంతస్తును మించి ఆడంబరం నడపవలసిన అవసరాలు ఏర్పడగలవు తొందరపడటం మంచిది కాదు. 28, 29 తేదులలో విలువగల వస్తువులు కొంటారు. అపవాదులు.

*   *   *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

నిరుత్సాహం సూచించే సమయం ఇష్టంలేని పనులలో ప్రవేశించటం, వృధాగా శ్రమపడటం తప్పదు. పెద్దవారి సహాయం లభిస్తుందనే ఆశతో కార్యభారం పైన వేసుకుంటారు కాని, చివరకు అవకాశమున్నంతలో స్వశక్తితో నెరవేర్చుకోవలసి వస్తుంది రకరకాల మనుష్యులతో పరిచయం లభిస్తుంది వారం రెండవభాగం మీకు అన్నివిధాలా పోటీలు, ప్రతిబంధకాలు అధికం కాగల అవకాశాలున్నవి అధికారులవల్ల మాట రాకుండా చూచుకోనండి ప్రయాణాలు సులభంగా జరుగవు ఆహార విహారాలలో కలిగే మార్పులు మీ అసౌఖ్యానికి కారణం అవుతవి క్రొత్తగా ఏ వ్యవహారంలోనూ తల దూర్చతగిన సమయంకాదు 23, 24 తేదులలో శుభకార్యాలు, వృత్తిలో అభివృద్ధి

*   *   *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ధన సంబంధమైన వ్యవహారాలు, వృత్తికి సంబంధించిన పనులు, మొదలయిన బాహ్యవిషయాలలో ఉత్తమ స్థితి, శత్రుజయము లభిస్తవి సంఘంలో ఎదిగుంది మిమ్ములను అభిమానంతో చూస్తారు. ఎదురు చూడని మార్గాలలో ధనరూపంలో విశేషంగా ఫలితం లభిస్తుంది ఏదో ఒక్క సందర్భంలో

మీ మాటను వ్యతిరేకించేవారు తటస్థపడతారు. అయితే ప్రస్తుతం ఏ కార్యము ఆగిపోతుందని అనుకోవలసిన అవసరం కలగదు విద్యా విషయంలో అనుకూల పరిస్థితులు ఉన్నవి కుటుంబవిషయాలలో తరచు కోపాన్ని రేకెత్తించే సంఘటనలు జరుగుతవి తటస్థంగా పోవటం అవసరం ఈ సమయంలో బంధుమిత్రులవల్ల జరుగవలసిన పనులు తాత్కాలికంగా ఆగిపోతవి. యుక్తితో మీ మాటను నిలబెట్టుకోవలసిన సమయం. 24, 25లలో అకస్మాత్తుగా ధన లాభం. గొప్పవారితో స్నేహం.

*　*　*

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

అదృష్టవంతమైన కాలం స్వల్ప శ్రమతో సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి. ఆస్తివృద్ధి ప్రయత్నాలు లాభదాయకంగా జరుగుతవి. పిల్లల మూలంగా సుఖ సంతోషాలు లభిస్తవి తరచు ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొనవలసి వచ్చినా తగినంత విశ్రాంతి లభిస్తుంది దేహసౌఖ్యం లభిస్తుంది మాట తభావతుకువచ్చే మనుష్యులతో ఆరంభించిన వాదేవీలు ప్రస్తుతం మిమ్ములను ఆందోళన పెడుతవి ఆదాయం పెరుగుతుంది కార్యస్థానాన్ని గురువు చూడటంవల్ల అభిమానం సహాయంచేయగల పెద్దమనుష్యులు లభిస్తారు. వృత్తి ఉద్యోగాలలో మీ పొరపాట్లను వెతికేవారుంటారు. జాగ్రత్తగా మసలుకొనండి. 25, 26 లలో అంతరంగంలో భయం, బాహ్యాడంబరం, ధన సంబంధమైన అవసరాలు పెరుగుతవి.

*　*　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ముఖ్య గ్రహాలు అనుకూలస్థానాలలో ఉంటున్న ఈ సమయంలో వ్యవహార జయము, అధికార ప్రాప్తి పొందగలుగుతారు గతకాలంలో మీరుచేస్తున్న ఆలోచనలు కొంతవరకు ప్రస్తుతం అనుకూలిస్తవి శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు తలవని తలంపుగా ధనం చేతికి వస్తుంది ఆప్త బంధువుల వద్దనుంచి ప్రోత్సాహకరమైన వార్తలు వస్తవి సంఘకార్యాలలో ఇంతకుముందు అనుకొనని విధంగా భారం పైన పడుతుంది మిమ్ములను ఎదురుగా స్తోత్రంచేస్తూ, చాటుగా మోసంచేసే వారుంటారు. ప్రయోజనంలేని ఖర్చులు చేస్తారు ఇతరులకు సహాయంచేసే ప్రయత్నాలు ప్రస్తుతం అనుకూలించవు క్రొత్త వ్యాపారాలలో గాని, స్థిరాస్తులమీద గాని విశేషంగా ధనవ్యయం చేయటం వల్ల చిక్కులుపడవలసివస్తుంది 26, 27 తేదులలో ధన నష్టం. నమ్మినవారివల్ల అపకారం.

*　*　*

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ముఖ్యంగా మీ ఆరోగ్యము, మనశ్శాంతి కార్యరంగంలో విజయము లభిస్తవి అనేక విషయాలలో క్రొత్త పద్ధతులను అనుసరిస్తూ మంచి స్థితికి రాగలుగుతారు. కార్యసాధన నిమిత్తం మధ్యవర్తుల మీద ఆధారపడవలసివస్తూ ఉంటుంది కాని, మీరుకూడా శ్రద్ధ వహించటం అవసరం అవుతుంది. మీ పట్టుదలలవల్ల వ్యవహారాలు పెరిగే అవకాశాలున్నవి మీ స్వేచ్ఛకు ఇంతకు ముందున్నటువంటి ప్రతిబంధకాలు పూర్తిగా తొలగిపోతవి మీక్రింద పనిచేసేవారితో ప్రసంగాలు పెరగకుండా చల్లగా పనులు జరుపుకో గలుగుతారు వృధా ఖర్చులుఅనేవి తగ్గిపోతవి. శుభకార్య ప్రయత్నాలు త్వరలో కలిసివస్తవి. 27, 28 తేదులలో దైవకార్యాలు, ఇష్టవస్తుప్రాప్తి, సంచారము

*　*　*

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృధాశ్రమపడవలసిన సమయం. మీ పద్ధతులను అర్థంచేసుకొనేవారు తక్కువ. తలవనితలంపుగా కలహాలు వస్తూఉంటవి ఆదాయమార్గంలో ప్రతిబంధకాలు ఉండవు కాని, ఎంతవచ్చినా చాలని పరిస్థితులు ఏర్పడుతవి మీ బాధ్యతలను జ్ఞాపకంతోను, అతిజాగ్రత్తతోను నిర్వహించటానికి ప్రయత్నించటం అవసరం. మీకు తెలియకుండా మంచి మాటలతో మిమ్ములను పరీక్షించే వారుంటారు. విద్యాభివృద్ధికి తగిన సమయం. అప్పుచేసి ఏ కార్యము ప్రారంభించవద్దు. ఏ విషయమైనా "కీడెంచి మేలెంచటం" అనేది చాలాఅవసరం స్వంత మనుష్యులతో వివాదాలు ఆరంభం కాగలవు సుబ్రహ్మణ్య పూజవల్ల క్షేమారోగ్యములు, శత్రు విజయము లభిస్తవి 28, 29 తేదులలో వృధామాటలు, కార్యభారం అధికం.

*　*　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఉన్నది జారవిడుచుకొనటం, లేనిదానికి తాపత్రయ పడటం. ఒక సమయంలో ఉన్న నెమ్మది మరొక సమయంలో ఉండదు ధైర్యంతో నిలబడటానికి ప్రస్తుత పరిస్థితులు అనుకూలించవు గతవారంకన్నా ఆదాయం తగ్గుతుంది. ప్రయాణాలు చేస్తారు ఎవరితో చేరినా మంచి మాటలతో సరిపెడతారు కాని, సహాయం లభించే అవకాశాలు తక్కువ వారం రెండవభాగంలో వృత్తి వ్యాపారాదులలో ప్రోత్సాహం కనుపిస్తుంది రావలసిన ధనంకూడా క్రమక్రమంగా రాగల అవకాశాలున్నవి కుటుంబంలోనివారి ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం, స్నేహితులు ఎవరు ఏమిచెప్పినా విని ఊరుకొనవలసిన సమయం. తొందరపడటం మంచిదికాదు

*　*　*

—ఈ వారము ధరలు—

బంగారు ధర ఈ వారంఅంతా మందీలో నిలుస్తుంది 28, 29 లలో కొంచెం చురుకుదనం కలుగవచ్చు వెండి ధరలో పెద్ద మార్పులు కనుపించవు మిర్చి ధర హెచ్చే అవకాశాలున్నవి. చింతపండు ధర ముందు పెరిగి, వారం రెండవభాగంలో కొద్దిగా తగ్గుతుంది. నూలు ధర నిలకడగా ఉంటుంది. వేరుశనగపప్పు ధర గతవారంకన్నా కొంచెం మందీ రాగల సూచనలున్నవి. నూవుల ధరలో తరచు హెచ్చు తగ్గులు కనుపించుచుండును.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

జయప్రదమైన కాలం, స్థిరాస్తులకు సంబంధించిన పనులు సుఖంగా జరుగుతవి. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి. అకస్మాత్తుగా వచ్చేవార్తలు మిమ్ము అమిత ఉత్సాహవంతులగా చేస్తవి. సంఘకార్యాలలో మీ అధికారాన్ని, అంతస్తును నిలుపుకొనగలుగుతారు. ఈ సమయంలో కార్యభారంవల్ల సుఖము, ప్రశాంతతకూడా తగ్గుతవి. కుటుంబంలో ఏ సమయంలో జరుగవలసిన పనులు ఆ సమయంలో జరుగవు విచారించి ముందుకు పోవలసి ఉంటుంది. మీ సౌఖ్యం నిమిత్తం ఆహార విహారాలలో జాగ్రత్త, కొంత మార్పు అవసరం. అధికారులతో స్నేహబంధాలు పెట్టుకొనటంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. బాహ్యవిషయాలలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి 23, 24 లలో సంతోషవార్తలు, ఇష్టవస్తుప్రాప్తి.


*　*　*

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ప్రస్తుతం ప్రత్యక్షంగా ఇబ్బందులు ఏమీ లేకపోయినా ముందు ఏమి జరుగుతుందో అనే ఆందోళనమాత్రం కలుగుతూ ఉంటుంది సాహస కార్యాలను గురించిన ఆలోచనలు చేస్తూ ఉంటారు. నీచులమూలంగా మీ ధనం వృధాగా ఖర్చుకావలసిన అవకాశాలున్నవి. దూరపు ప్రయాణాలు చేస్తారు. శుభపుణ్యకార్యాలు సుఖంగా నెరవేరుతవి. లెక్కలు, వ్యవహార కార్యకలాపాలు మొదలయిన సందర్భాలలో జాగ్రత్తగా ఉండండి సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీ అంతరంగిక విషయాలలో ఇతరుల జోక్యం కలిగించుకొనకుండా చూచుకొనండి వారాంతంలో మంచిగా పిలిచి కలహాలకు దారితీసే మనుష్యులు తటస్థపడతారు. ధనాదాయం మందంగా ఉంటుంది వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి ప్రయత్నాలు చురుకుగా నెరవేరవు. ★

మీ అందము రేపు మెరయుట నేటి రాత్రి మీరు ముఖమును
బాగుగా శుభ్రపరచుటమీద ఆధారపడి ఉంటుంది



పరిశుభ్రమైన ముఖ చర్మమే సౌందర్యమునకు పునాది

పాండ్స్ కోల్డ్ క్రీమ్

పూర్తిగా చర్మమును శుభ్రపరుస్తుంది...




ఇవాళ రాత్రి: పాండ్స్ కోల్డ్ క్రీమును మీ ముఖముమీద మరియు కంఠము మీద బాగుగా రాసుకొని వేళ్ళతో క్రిందనుండి పైకి మెల్లిగా రుద్దండి కళ్ళు ముక్కు మరియు పెదిమల దగ్గర బాగుగా రుద్దండి రెండు నిమిషముల తరువాత ఎక్కువగా ఉన్న క్రీమును తుడిచివేయండి పాండ్స్ కోల్డ్ క్రీమ్ చర్మముమీది సూక్ష్మ రంధ్రములలోనికి చొచ్చుకొనిపోయి ముఖముమీద చిన్న చిన్న కళంకములకు తరచుగా కారణమైన మలినమును మరియు పౌడరు మొదలైన వాటి శేషమును తీసివేస్తుంది అంతేకాదు, రాత్రంతా మీ చర్మమును శుభ్రపరుస్తూ మృదువుగా చేస్తూనే ఉంటుంది



రేపు ప్రొద్దున: మీ ముఖవర్చస్సు ప్రొద్దున్న ఎంతో మృదువుగా శుభ్రముగా మరియు అందముగా ఉన్నట్లు చూస్తారు పాండ్స్ కోల్డ్ క్రీమ్ మీ చర్మమునకు పోషణ నిచ్చి, సహజ నూనెలను, భర్తీచేసి చర్మము పొడిగా ఉండుటను, ముడుతలు పడుటను పోగొట్టుతుంది ప్రతిరోజు మీ ముఖ సౌందర్యమును పాండ్స్ కోల్డ్ క్రీమ్‌తో రక్షించుకోండి మీ అందము రేపు మెరయుట నేటి రాత్రి మీరు ముఖమును బాగుగా శుభ్రపరచుట మీద ఆధారపడి ఉంటుందని జ్ఞాపకముంచుకోండి.

సబ్బుతోకూడ వదలని
చర్మ రంధ్రములలో
కనపడకుండా
ఉన్న మురికిని మరియు
పౌడరు మొదలైన వాటి
శేషమును వదలిస్తుంది



చీస్‌బ్రొ-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు ఎస్ ఎ లో స్థాపించబడినది)

డా॥ గాలి బాలసుందరరావు

ఇంతవరకు, జఠరాశయం, ధార్మిక రోగములనే చర్చించాము కాని ఆంగిక రోగములను వివరించలేదు

గేస్ట్రియం (Gastrium) అంటే జఠరాశయము ఐటిస్ అంటే ఇన్‌ఫ్లమేషను ఏ ఇన్‌ఫ్లమేషన్‌కయినా తీవ్రదశ, దీర్ఘదశ (Acute and chronic) అని రెండు దశలుంటవి

గేస్ట్రైటిస్‌లో ప్రధానంగా జఠరాశయం మ్యూకస్ మెంబ్రేను మాత్రమే రోగగ్రస్తమవుతుంది మ్యూకస్ మెంబ్రేనులు ఇన్‌ఫ్లేం కావడమునకు కెటార్ (Catarh) అనికూడా పేరు అందుకని జఠరాశయం ఇన్‌ఫ్లమేషనుకు కెటారల్ గేస్ట్రైటిస్ అనికూడా పేరు

శరీరంలో ఏ భాగం ఇన్‌ఫ్లేం కావలెనన్నా ఏదో రకమయిన ఇరిటేషనుకు అది గురికావాలి ఇరిటేట్ చేసే వస్తువులను ఇరిటెంట్సు. (Irritants) అంటారు ఇవి వేడి, విద్యుచ్ఛక్తివంటి శక్తులు కావచ్చును. సారాయము, ద్రావకములవంటి రసాయనిక వస్తువులు కావచ్చును క్రిమి–జనితములయిన విషపదార్థములు కావచ్చును ఇరిటేట్‌చేసే వస్తువు తీవ్రతనుబట్టి, జఠరాశయము దాని ప్రభావమునకు గురిఅయిన కాలమునుబట్టి, ఇన్‌ఫ్లమేషను తీవ్రత ఆధారపడిఉంటుంది

పళ్లులేనివారూ, ఉండేవాటిని నమలడానికి ఉపయోగించుకునే సదభ్యాసంలేనివారూ, భోజనం నమలకుండానే గబగబా మింగినప్పుడు, దాని గరుకుదనానికి జఠరాశయం మ్యూకస్ పొర ఇన్‌ఫ్లేం కావచ్చును ఘాటయిన సారాయములూ మసాలా పదార్థములూ సాధారణంగా గేస్ట్రైటిస్‌కు కారణములు గోరుచుట్టువంటి హస్త క్రిమిదోషముతో బాధపడేవారు వంటచేసినప్పుడు భోజనం క్రిమి భూయిష్టమై జఠరాశయం వ్యాధిగ్రస్తం కావచ్చును ఏస్పిరిన్ (Aspirin) సోడియం శాలిసిలేట్ (Sodium saly cylate) క్వినిన్‌వంటి ఔషధములు తిన్నప్పుడు అవి పడనివారిలో గేస్ట్రైటిస్ ఏర్పడవచ్చును

పాషాణంవంటి విషపదార్థములు, లైజాల్ డెట్టాల్‌వంటి క్రిమి సంహారక ద్రవ్యములు, ద్రావకములు పొరపాటునగాని ఆత్మహత్యా సంకల్పంతో గాని లోపలికి తీసుకున్నప్పుడు జఠరాశయం ఇన్‌ఫ్లేం అవుతుంది.

ఇన్‌ఫ్లుయెంజా, నెమోనియా, మీజెల్సు, డిఫ్తీరియా, ట్యూబర్‌క్యులోసిస్‌వంటి క్రిమిజనిత విషజ్వరాదుల్లోనూ మూత్రాశయం సరిగా పని చేయక —రక్తంలో యూరియా అనే వస్తువు పేరుకుని ఏర్పడే యురీమియా (Uraemia) వంటి రోగస్థితులలోనూ, ఒక దుష్ఫలితంగా (Complication) జఠరాశయం ఇన్‌ఫ్లేం కావచ్చును

పైన చెప్పిన ఇరిటెంట్సు కడుపులోపల ప్రవేశించగానే ఇన్‌ఫ్లమేషను, దాని ఫలితంగా ఏర్పడే లక్షణములూ ఆరంభిస్తవి ఉదరోపరిభాగంలో (Epigastric region) ఒక నిండుదనం, బాధా ముందు ఏర్పడతవి ఆ ప్రదేశంలో మంటా, దుర్భరమైన బాధ తరువాత ఏర్పడుతుంది అక్కడ నొక్కితే బాధ అంతగా ఉండదు కడుపు ఉబ్బరిస్తుంది ఆకలి పూర్తిగా నశిస్తుంది కాని, దాహం విపరీతంగా ఉంటుంది నాలుకమీద తెల్లని నూగు ఏర్పడి అశుభ్రంగా వుంటుంది నోటినుండి దుర్గంధము బయలుదేరుతుంది నోరు చేదుగా ఉంటుంది తరుచు త్రేన్పులు వస్తవి త్రేన్పినప్పుడు దుర్వాసన బయటికి వస్తుంది ముందు వికారమూ, తర్వాత వాంతి ఏర్పడతవి కాని వాంతితో, కడుపులో బాధ కొద్దిగా ఉపశమిస్తూ ఉంటుంది ఇన్‌ఫ్లమేషను ఆరంభించడానికి ముందు తీసుకున్న ఆహారం మ్యూకస్‌అనే జిగురు పదార్థముతో, ముందు వెళ్లిపోతుంది తరవాత తీగగట్టే జిగురు, ఉమ్మినీరూ, పసరూ అప్పుడప్పుడు రక్తమూ వాంతి కావచ్చును జఠరాశయమును ఇరిటేట్ చేసిన వస్తువు ప్రేగుల్లో ప్రవేశించి భేదులు ప్రారంభం అయ్యేవరకు మలబద్ధకం ఏర్పడుతుంది

రోగి మొగం రక్తహీనమై, పాలి, తెల్లబడిపోతుంది క్రిమిజనితమైన గేస్ట్రైటిస్‌లో తలనొప్పి విపరీతంగా ఉంటుంది ఈ పరిస్థితిలో రోగి మగతగా ఉంటాడు సంధించి పిచ్చిమాటలు మాట్లాడినా మాట్లాడవచ్చును. పెద్దవారిలో జ్వరం కొద్దిగారావచ్చును కాని పిల్లల్లో పెద్దపెట్టునే జ్వరం వస్తుంది నాడి జ్వరానికి తగినట్లుగా కొట్టుకుంటుంది పెదిమలు పగిలి పెళ్లుపడి వుంటవి

తీవ్ర లక్షణములతో యీ వ్యాధి ఏర్పడినప్పుడు, కారణం ఊహించడం చాలా కష్టం. కాని రోగితో వున్నవారు ఏం జరిగిందీ చెప్పినప్పుడు రోగ కారణమును తెలుసుకుని తదనుగుణంగా చికిత్స సాగించాలి కారణమునుబట్టి గేస్ట్రైటిస్ అయిదు రకములు. (1) ఆహార లోపములవల్ల ఏర్పడేది (2) క్రిమి దోషములకు ఫలితంగా ఏర్పడ్డది (3) అకారణంగా శరీరంలోనే ఏదో పడని వస్తువు తయారై ఏర్పడేది (4) ఇరిటెంట్సు లోపలికిపోయి ఏర్పడేది (5) క్రిములు సరాసరి కడుపులోకిపోయి ఏర్పడేది

రోగినుంచి, రోగి సమీపంలో వారినుండీ, వ్యాధి ఎల్లా ఏర్పడిందో తెలుసుకుని, ఏ రకమో నిరూపించి తదనుగుణంగా చికిత్స సాగించాలి.

కడుపు పిక్కటిల్లేలాగా తినడం, మసాలా ద్రవ్యములూ, కారంఉన్న పదార్థములూ ఉన్న ఆహారం తీసుకోడం, సారాయములు అతిగా సేవించడం జఠరాశయంలో ఇన్‌ఫ్లమేషన్ ఏర్పరుస్తవి కారణమైన పదార్థమునుబట్టి బాధ ఏర్పడుతుంది సాధారణంగా ఒక పూట ఉపవసిస్తే రెండు మూడు గంటలలో బాధ తగ్గిపోతుంది త్రేన్పులు, అపాన వాయువులు, విరేచనం కావడంతో బాధ అంతరించిపోతుంది. ఒక చెంచా సోడియం బైకార్బనేట్ (Sodium bicarbonate) ఒక గ్లాసెడు వేడినీళ్లలో వేసుకుని త్రాగితే కడుపులోఉన్న మ్యూకస్ కరిగి, గాలి తగ్గి, ఉపశమనం కలుగుతుంది జఠర ప్రదేశంలో బాధ కేవలం జఠరాశయం ఇన్‌ఫ్లేం అయినప్పుడు మాత్రమే రాదు ఎప్పెండిక్సు ఇన్‌ఫ్లేం అయినప్పుడు కూడా అక్కడ బాధ ఏర్పడవచ్చును అందుకని తొందరపడి విరేచనములకు మందు తీసుకోడం ప్రమాదకరం కారణం నిశ్చయంగా తెలియకుండా, కడుపులో నొప్పిఉన్నప్పుడు విరేచనములకు మందు పుచ్చుకోవడమే కూడని పని

జఠర ప్రదేశంలో బాధ అధికంగా ఉన్నప్పుడు పరిపూర్ణ విశ్రాంతి ఇచ్చి నోటిద్వారా ఏ విధమయిన ఆహారమునూ తీసుకోడం మానెయ్యాలి సోడియం బైకార్బనేట్ నీళ్లలో వేసి కొంచెం కొంచెంగా చప్పరించడం మంచిది అంతటితో బాధ తగ్గకపోతే డాక్టరు దగ్గరకువెళ్ళి కడుపు కడగడమునకు ఉపయోగించే రబ్బరు సాధనముతో, సోడియం బైకార్బనేట్ సొల్యూషనుతో కడుపు కడిగించాలి. ఈ పని చేయడంలో అనుభవమున్నవారే ఈ చికిత్స చేయాలి. తిన్నది విష పదార్థమనే సందేహం కలిగినప్పుడు, అలా కడగగా బయటికి వచ్చిన పదార్థమును ఆల్కహాలులో ఉంచి భద్రం చేయాలి (ఇది శాసనరీత్యా డాక్టరుకు విధి ఈమధ్య ఆహార పదార్థములలో కల్తీ అధికమై, హోటలు భోజనంచేసేవారిలో హఠాత్తుగా జఠరాశయ దోషములు తరుచు ఏర్పడుతున్నవి ఆహార విక్రయం చేసేవారిలో ధనాశ అధికమైనా, ఆహార సంరక్షణ విషయంలో శ్రద్ధ తక్కువైనా, వారిని అదుపులో ఉంచే ప్రభుత్వం అసమర్థమైనదయినా అనేకమందికి తాత్కాలికమయిన బాధనుండి, బహు సంఖ్యాత్మకమయిన మరణందాకా ప్రమాదాలు సంభవించవచ్చును) ఉదరం పైభాగముమీద వేడినీళ్ల పోసిన సంచితో కాచడం ఉపశాంతి కలిగిస్తుంది. అయితే భరించగలిగినంత వేడినీళ్లనే ఉపయోగించాలి. లేకపోతే బాధతోపాటు పొట్టమీద బొబ్బల బాధ ఏర్పడుతుంది వాంతులు అధికమై, శరీరంలో నిర్జల స్థితి ఏర్పడుతున్నప్పుడు (Dehydration)

43 వ పేజీ చూడండి

ఆరోజు మధ్యాహ్నం అడ్వొకేట్ ఆనందరావు కోర్టులో పనిలేకపోవడంతో ఇంటిదగ్గరే కూర్చు న్నాడు గేటు తీసుకు వస్తున్న అతనివైపు ఓసారి తేరిపారిచూసి, "ఓరి బావా! నువ్వా, ఆనవాలు పట్టలేకపోయాను అంత పెద్ద మీసాలు పెంచేస్తే ఆనవాలు పట్టలేకపోయాను అమాంతం ఇలా వచ్చేశా వేమిటి? ఇరవయ్యో తారీఖున వస్తావన్నారు మీ నాన్నగారు—నాకూ నువ్వు అలాగే వ్రాశావు"

"అసలు నేను ఇరవయ్యోతారీఖున వద్దామను కున్నాను అయితే కలకత్తాలో రెండురోజులు ఆగి వద్దామనుకున్నాను తర్వాత ఆ ఉద్దేశ్యం వదలు కున్నాను నిన్న విశాఖపట్నంలో దిగాను ఇవేళ పొద్దున్నే బయలుదేరి వచ్చాను నిన్న విశాఖపట్నంనుంచి టెలిగ్రామ్ ఇచ్చాను నాన్నగారికి "

"ఆ టెలిగ్రామ్ ఇచ్చేది ఓరోజు ముందిస్తే ఎంత బావుండేది!?"

"ఏం. ."

"ఏం లేదూ సంవత్సరన్నర తరువాత మిలిటరీ బావ వస్తుంటే పూలమాలలతో స్వాగతం చెప్పు వాళ్ళం. . స్టేషన్ దగ్గర"

"నువ్వు గులాబీల మాలలు పట్టుకువచ్చి స్వాగతం చెబుతే ఏంలాభంరా . ఎవరైనా నీకు చెల్లెలుంటే పోనీ ఆ దారివేరు "

"మహా! నీకు చెల్లెలుందిలే—నాకుచెల్లెలు లేదుట నీకు ఉందేమిటి?"

"ఎవరూ—రమణరావా!? ఇందాకటినుంచి ఎవరో అనుకుంటున్నాను అసలుఆనవాలు పట్టలేకపోయాను కులాసాగా ఉంటున్నావా!? ఎప్పుడు వచ్చావు" ఆనంద రావు తల్లి రమణరావును పలకరించింది

"ఇప్పుడే వచ్చానండీ—ఓ గంట అవుతుంది ఓ నెల్లాళ్ళ సెలవుమీద వచ్చాను ."

"అదేమిటోయ్ ఓ మరీ పెద్దవాళ్ళలా ఆనవాలు పట్టలేకుండా " అంటూన్న ఆవిడ మాటలకు ఆనందరావు అడ్డువచ్చి,

"ఆ! మరేమిటనుకున్నావ్—మిలటరీ బావ. . భలేగా ఉందిలే బావా జనం భయపడి చస్తారు"

"సరేకాని మన లెక్చరర్ గారేమంటున్నారు . ఉత్తరాలు వ్రాయడు ఇక్కడే ఉంటున్నాడా . ."

"ఇక్కడే ఉన్నాడు, అదేమిట్రా ఇంకా నిలు చునే ఉన్నావు!? నీక్కూడా కూర్చోమని చెప్ప లేమిటి!?"

"ఇప్పుడు ఉత్తరాలు పోస్టు చెయ్యడానికి వచ్చాను ఇంటికివెళ్ళి ఇంకా చుట్టాలింటికి రౌండ్స్ ప్రభా కరాన్ని ఎప్పుడు కలనుకుందాం? రేపు పొద్దున్న కాలేజీకి వెడదామా!? "

"సరే నీకోసం రేపు కోర్టు ఎగకొట్టాలన్న మాట చూస్తాలే "

"చూడటమేమిటి? రేపు పది గంటలకు నీకోసం ఎదురుచూస్తాను .పోతారా, పొద్దున్న పది గంటలకు' ...'మర్చిపోవద్దు అత్తయ్యగారూ—వెళ్ళి పోతున్నానండి "

"అదేమిటోయ్ అప్పుడే వెళ్ళిపోవడమేమిటి!? క్షణేపు కూర్చో" అంది ఆవిడ లోపలనుంచి కేక పెట్టేటప్పటికి రమణారావు వెళ్ళిపోయాడు

* * *

రమణారావూ, ఆనందరావూ, ప్రభాకరరావూ ... ఓ విచిత్రత్రయం ఇంచు మించు సమ వయ స్కులు అందరూ పాతిక సంవత్సరాలకు కొన్ని నెలలు ఇటో అటో—అంతే

రమణారావు బియ్యేస్సీ ఓ రెండు సంవత్సరాలు చదివి ఇంజనీరింగ్‌లో సీటువస్తే వెళ్ళిపోయాడు .



ఇంజనీరింగ్ ప్యాసయి మిలిటరీ ఇంజనీర్ అయ్యాడు ఇంజనీర్ అవ్వడంతో ట్రైనింగ్ అయిన ఓ సంవ త్సరన్నరలోనే కేప్టెన్ అయ్యాడు రమణారావు మిలటరీలో జేరడానికి కారణం వాళ్ళ నాన్నగారే ఆయన డాక్టరుగారు రెండవ ప్రపంచయుద్ధంలో మిలటరీ డాక్టరుగాజేరి 'మేజర్' అయ్యి యుద్ధా నంతరం తిరిగి స్వగ్రామం చేరుకుని ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టారు ఆయన తన మిలటరీ అను భవాలు చెప్పి. . రమణారావుతో మిలటరీ అంటే



అభిమానంపెంచి మిలటరీ ఇంజనీర్ అయ్యేలా చూశారు డాక్టరుగారిపేరు కూడా "రావు" అయితే రమణారావు—'కేప్టెన్' రావు—డాక్టరుగారు 'మేజర్' రావు.

ప్రభాకరం ఎమ్. ఎస్సి. పూర్తిజేసి తను బియ్యేసి చదివిన కాలేజీలోనే లెక్చరర్‌గా జేరాడు.

ఆనందరావు లా ప్రాక్టీసుకు బోర్డు తగిలించాడు

ప్రభాకరం, ఆనందరావూ, రమణారావూ చాలా సన్నిహితులే అయినా ఆనందరావూ రమణారావూ మరి కొంచెం ఆప్తులు. ఒకరికొకరు బంధువులైతే కాకపోవచ్చుకాని అంతకంటే దగ్గరివారే. వాళ్ల కుటుంబాలు తరతరాలనుంచి చాలా దగ్గరిస్నేహితులు. ఆ మాటకొస్తే ఆ రెండుకుటుంబాలూ మూడుతరాలనుంచీ సన్నిహితులు. కేప్టెన్ రావూ.. అడ్వొకేట్ ఆనందరావూ.... వాళ్ల స్నేహానికి తగ్గట్టుగా 'బావా' అని పిలుచుకోవడం అలవాటు—దానికితోడు ఇద్దరికీ చెల్లెళ్లు లేకపోవడంతో ఆ పదాన్ని చాలా మామూలుగా వాడేసేవారు—పైగా ఇద్దరూ ఒకర్నొకరు దెప్పుకోవడంకూడా అలవాటే "నీకు చెల్లెలులేదంటే నీకు చెల్లెలు లేదని"

* * *

సరిగ్గా పదిగంటలకు అడ్వొకేట్ ఆనందరావు కేప్టెన్ రావుని పిలిచాడు వాళ్ళింటికివెళ్ళి. కేప్టెన్ రావు బొద్దుగా ఎదిగిన తనమీసాలను మరోసారి సరిచేసుకొని బయటకు వచ్చేశాడు వెంటనే ఆలస్యం చెయ్యకుండాను.

వాళ్ళిద్దరూ కాలేజీకి వెళ్లేటప్పటికి లెక్చరర్ ప్రభాకరరావు ఓ వలభైమంది 'అమ్మాయిల మధ్యలో....' నడిసముద్రంలో ఓడమునిగిన నావికుడిలా మొహంపెట్టి కూర్చున్నాడు ప్రాక్టికల్ హాల్‌లో ...

అమ్మాయి అందరూ వరండావైపుచూసి చిరునవ్వుముఖంపెట్టి తలవంచేసుకోవడం ఎందుకో అతనికి అర్థంకాలేదు తనూ వరండావైపు చూసే వరకూనూ .

ఓ క్షణం బయటకు తేరబారిచూసి క్లాసు బయటకు వచ్చాడు ప్రభాకరం డిమాన్‌స్ట్రేటర్‌ను క్లాసు చూస్తూ ఉండమని.

కేప్టెన్ రమణరావుచూసి నవ్వుఆగలేదు ప్రభా

మీ ఇంటిలో

సపాట్ మలాము

ఉంచండి.



తామర, గజ్జి, పాదములలోని మరియు కాలి వేళ్ళ మధ్య పగుళ్ళకు, మొటిమ లు, పుండ్లు, వ్రణములకు వాడవచ్చును.


మంటలుండవు
చర్మాన్ని నునుపుగను,
మృదువుగను వుంచును.

తయారుచేయువారు: సపాట్ & కంపెనీ, బొంబాయి-2.

ఏజెంట్లు:
ది ట్రేడ్ ప్రొమోటింగ్ కార్పొరేషన్,
పి. బి. 350, విజయవాడ-2.

కాల్గేట్ టూత్ బ్రష్

మీ దంతములను
ఎక్కువ శక్తివంతముగా
శుభ్రపరుచునట్లుగా
తయారైనది!



శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును.... లోపలిభాగమును, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును! కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా నుంచండి.

4 సైజులు: * పెద్దలకు * చిన్న వారికి * పిల్లలకు * పసిపిల్లలకు
* గట్టివి * ఓమాదిరివి * మెత్తనివి

అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!

TB/G/127

అంతా అమ్మాయికోసం

కరానికి.

"ఎప్పుడు బాబూ రాక!? ఏంబాబూ మీసాల మీద నిమ్మకాయలు నిలబెడతానని పందెంవేశా వేమిటి ఎవరితోనైనా!? ఏమిట్రా ఆ మీసాలూ నువ్వూనూ. ఎంత మిలటరీవాడివై తేమాత్రం...... జనం జడుసుకునేరు...." అనేశాడు నవ్వేస్తూ.

కేప్టెన్ రమణరావు ఏం జవాబు చెప్పలేదు.

"రండి కేంటిన్‌కి పోయి కూర్చుందాం...." అంటూ ఆ ఇద్దర్నీ కాంటిన్ తీసుకుపోయాడు లెక్చరర్ ప్రభాకరం.

వాళ్ళు కేంటీన్‌వైపు తిరిగారోలేదో క్లాసులో ఉన్న నలభైమంది అమ్మాయిలూ ఫక్కున నవ్వారు. అడ్వొకేట్ ఆనందరావుకీ ప్రభాకరరావుకీ వాళ్ళెం దుకు నవ్వి వుంటారో అర్థంఅయ్యింది కాని కేప్టెన్ రావుకి మాత్రం అర్థంకాలేదు.... ఎలాగైనా మిల టరీవారు మామూలు విషయాలంటే అట్టే పట్టించుకోరు.

సంవత్సరన్నర తరువాత కలుసుకున్నారేమో కాంటిన్‌లో ఓ అరగంట పిచ్చాపాటివేశారు ప్రభా కరం తన కాలేజీ గొడవలు, రమణరావు తన మిలటరీ ఉద్యోగం గొడవలూ— ఆనందరావు తనకోర్టు గొడ వలూ—చెప్పుకుంటూను.

"ఇవాళ మధ్యాహ్నం క్లాసులు కేన్సిల్ చేశారు.. మరో గంటవుంటే నేనూ వచ్చేస్తాను. ఈ లోపుగా తక్కినవాళ్ళని కలుసుకుని రాకూడదు" ప్రభాకరం అన్నాడు.

'సరే' అంటూ కేప్టెన్ రావూ, అడ్వొకేట్ రావు వరండాలంట తిరుగుతూ కనిపించిన తెలిసిన వాళ్ళందర్నీ పలుకరిస్తూ మరోగంట తరువాత ప్రభాకరం దగ్గరకు తిరిగివచ్చారు.

"ఒక్కమాటు ఆఫీసుకువెళ్ళి అక్కడినుంచి వెళ్ళిపోదాం" అన్నాడు ప్రభాకరం. కేప్టెన్‌రావూ అడ్వొకేట్ రావూ ఆఫీసుబయట వరండాలో నిలు చున్నారు. లెక్చరర్ రావు ఆఫీసులోకి వెళ్ళాడు.

పక్కనేఉన్న వెయిటింగ్‌రూమ్‌లోకి అమ్మాయిలు అందరూ మెల్లిగా జేరుకుని, తమ పుస్తకాలు సద్దు కుని తిరిగి ఇళ్ళకు వెళ్ళిపోతున్నారు. మధ్యాహ్నం క్లాసులు లేకపోవడంతో. పక్కనే నిలుచున్న కేప్టెన్ రావు వైపూ, ఆనందరావువైపూ ఓసారిచూసి, కేప్టెన్ రావు మొహంవైపు మరోసారిచూసి మొహానికి చేతిగుడ్డ అడ్డు పెట్టుకుని ఎంతో నవ్వు వస్తూంటే ఆపుకుంటూన్నట్టుగా వెళ్ళిపోతున్నారు. వాళ్ళ చూపులు కొంచెం ముందర కంగారు కలి గించినా కొంచెం సేపట్లోనే అలవాటయిపోయింది కేప్టెన్ రావుకి. వచ్చేపోయేవాళ్ళను చూస్తూ నిలు చున్నారు ఇద్దరూను.

ఉన్నట్టుండి కేప్టెన్ రావు ఓ అమ్మాయిని చూపిస్తూ, మెల్లిగా వాట్ బాడ్......ఇలాంటి అమ్మాయిని పెంచుకోకూడదురా మీరు......" అన్నా డు అడ్వకేట్ ఆనందరావుతో.

ఆ అమ్మాయి ఆనందరావువైపు ఓసారిచూసి కేప్టెన్ రావు వైపు చూసి రెండడుగులువేసి ఫక్కున నవ్వింది. అంతక్రితం అతి కష్టంమీద వచ్చేనవ్వును అపుకుంటూన్న, తక్కిన అమ్మాయిలందరూ విరగబడి

నవ్వేశా—

కేప్టెన్ రావుకి అర్థమయ్యింది ఆఅమ్మాయిలందరూ ఎందుకు నవ్వుతున్నారో. అనుకోకుండా చెయ్యి మీసాలమీదకు వెళ్ళింది. "చూడరా మొహం మీద నవ్వేసింది 'అల్లరి పిల్ల'"

ఆనందరావు నవ్వేసి వూరుకున్నాడు.

ఆరోజంతా కేప్టెన్ రావు ఇంట్లోనే గడిపేశారు ప్రభాకరం, ఆనందరావూనూ......

మర్నాడు పొద్దున్నే కేప్టెన్ రావు, "అత్తయ్యగారూ......" అంటూ కేకేసుకుంటూ ఆనందరావు ఇంట్లోకి వచ్చాడు.

హాల్లోకి అడుగు పెట్టగానే ఓ నిముషంలోసగం అక్కడేఉన్న అమ్మాయివైపు చూస్తూ, "నిన్న కాలేజీలో నన్ను చూసి నవ్విన అమ్మాయే. ఇక్కడ ఉందేమిటి చెప్మా" అనుకున్నాడు. అంతవరకూ అక్కడేఉన్న అమ్మాయి "కూర్చోండి" అనేసి లోపలికి వెళ్ళిపోయింది.

ఆనందరావు బయటకు వస్తూనే, "ఏం బావా మిలటరీ పంక్చుయాలిటీ—తొమ్మిదన్నర అంటే తొమ్మిదిన్నరకే వచ్చేశావ్... " పలుకరించాడు కేప్టెన్ రావుని.

అంతలోమళ్ళీ పుస్తకాలు తీసుకొని బయటకు వచ్చింది ఆ అమ్మాయి

"సరూ......వీడెవడో తెలుసా..... మన డాక్టరు మామయ్యగారులేరూ—వాళ్ళ అబ్బాయి. మిలటరీ ఇంజనీర్......ఇది 'సరోజ'రా మా పిన్నమ్మగారి అమ్మాయి. ఇక్కడ బియ్యే సెకండ్ ఇయర్ చదువుతోంది. మా అమ్మ, మా పిన్నమ్మని డబాయించి దీన్ని ఇక్కడ బియ్యేలో జేర్పించింది." ఒకళ్ళ నొకరికి పరిచయం చేశాడు ఆనందరావు.

"నిన్న కాలేజీలో సగంమంది అమ్మాయిలు సరోజను కాల్చుకు తిన్నారుట."

"మీ అన్నయ్యతో కూడా వచ్చిన మీసాలాయన ఎవరే' అంటూ.........

కాలేజీ అమ్మాయిల్లో సగంమందికి నీ మీసాలు చూస్తే భయం వేసిందిట—సగంమందికి నిన్ను చూస్తే నవ్వాగలేదుట......" మళ్ళీ అడ్వొకేట్ రావే అన్నాడు.

సరోజ అక్కడే నిలుచుంది.

కేప్టెన్ రావు, "నా మీసాలుచూస్తే అందరికీ అంత నవ్వొస్తోందా!?" అడిగాడు.

"లేడీస్ వెయిటింగ్ రూమ్‌లో అందరికీ అనుమానం వచ్చిందిట—'అవి నిజం మీసాలా లేకపోతే అతికించుకున్నావా!" అని జవాబిచ్చాడు అడ్వొకేట్ రావు.

"విన్నావరూ చెప్పమనలేదోయ్......!? అందరూ అలా అనుకున్నారా—" మళ్ళీ ప్రశ్నించాడు కేప్టెన్ రావు.

"అన్నీ అబద్ధాలు—నేనేం అలా చెప్పందే!!?"

"పోనీ ఏం చెప్పారూ......!"

"ఊరికే అందరికీ నవ్వొచ్చింది. నవ్వాం అని చెప్పాను. అంతే!"

"వస్తానండీ—కాలేజీకి టైమ్ అయిపోయింది" అంటూ సరోజ కాలేజీకి వెళ్ళిపోయింది.

"నిన్న కాలేజీలోనే చెప్పకపోయావురా మా చెల్లెలే వని. "

"ఎలాగా తెలుస్తుందికదా—ఇవాళ కాకపోతే రేపు. అని ఊరుకున్నాను."

జవాబిచ్చాడు ఆనందరావు......"నేను నీతోపాటు పదిన్నరవరకే ఉంటాను. తర్వాత కోర్టుకి వెళ్ళిపోవాలి......" జ్ఞాపకంచేసి కేప్టెన్ రావుతో బయలుదేరాడు ఆనందరావు.

* * *

రోజులు గడుస్తున్నాయి. కేప్టెన్ రావు ఓవారం పదిరోజులు దగ్గర ఊళ్ళలోఉన్న బంధువులనందర్నీ చూసి వచ్చాడు.

ఆనందరావూ వాళ్ళింట్లోనో, కేప్టెన్ రావు ఇంట్లోనో ఏవో కబుర్లు చెప్తుతూ గడిపేసేవారు ఆ రావుత్రయం. ఆ కేప్టెన్ రావు ఊళ్ళో ఉన్నంత కాలం......మధ్య మధ్యలో సరోజ కూడా కలుస్తువుండేది సరోజ స్వతహాగా, చాలా చలాకీగా ఉంటుంది దాంతో అన్నయ్య కూడా ఉండటంతో చాలా ధైర్యంగా, చలాకీగా మాట్లాడుతూ ఉండేది.

కేప్టెన్ రావు మీసాలు ఊళ్ళో చాలా దుమారం లేపాయి......మేజర్ రావుగారు ఊళ్ళో చాలా మందికి తెలియడంవల్ల కేప్టెన్ రావుని చూసిన వాళ్ళందరూ మేజర్ రావుగారి అబ్బాయి అని చెప్పుకుకునేవారు.

మేజర్ రావుగారు మామూలుగా మీసాలూ, ట్రిమ్మింగ్‌మీదా ఓ అథారిటీ—అటువంటి ఆయనే కేప్టెన్ రావును మార్చలేకపోయారు ఎంతకూ వినకపోవడంతో నవ్వేసి వూరుకున్నారు. 'వాడిఇష్టం' అనేసి, కేప్టెన్ రావు ఎవరి మాటా వినలేదు......

విమర్శకుడు: నీ కావల్సింది అంతా యివ్వలేకపోతే ఆ ప్రభుత్వం ఏం చేయగలదుటా?

కవి: నీకు ఉన్నదంతా తీసుకోగలదు.

వెంకటేశ్వర్లు (పోర్టునోవో)

* * *

కేప్టెన్ రావు 'బర్త్‌డే' ఆరోజు.

మేజర్ రావుగారి డ్రాయింగ్‌రూమ్ కళకళలాడుతోంది.

ఆయన ప్రపంచయుద్ధంతో వివిధ దేశాలూ చూశారని చెప్పడానికి ఆ డ్రాయింగ్‌రూమ్‌లో వివిధమైన వస్తువులే నిదర్శనంగా కనుపిస్తాయి. దానికితోడు దేశంలో నలుమూలలనుంచి సేకరించిన బొమ్మలూ.......చూడ ముచ్చటగా కనుపిస్తుంది.

మేజర్‌రావుగారు ఊళ్ళో పేరుగల డాక్టరుగారు. దేశంలో పలు ప్రాంతాలనుంచివచ్చి ఆ ఊళ్ళో ఉద్యోగం చేస్తున్న పెద్ద ఆఫీసర్లందరూ విధిగా మేజర్ రావుగారికి తెలిసి తీరాల్సిందే.

మేజర్ రావుగారికి......కేప్టెన్ రావు ఒక్కడే కొడుకు. అందువల్ల కెప్టెన్ రావు 'బర్త్‌డే' జోరుగా జరుపుతూ ఉంటారు.

మేజరు రావుగారు కలుపుగోలు తనానికీ—కబుర్లకూ పెట్టిందిపేరు. ఎంతపని తొందరతో వెళ్ళిపోదామనుకుంటూన్నవాడైనా మరో కొంచెంసేపు ఆయనతో మాట్లాడేతే బావుంటుంది అని కాస్సేపు అక్కడే ఉండిపోతాడు ...... దానికితోడు ఏమైనా పార్టీలుఅంటే ఆయనకు ఎక్కడలేని ఉత్సాహం. నలుగురినీ నాలుగు మాటలు అని గోలచేస్తూ ఉంటారు.

సుమారు ఓ ముప్ఫై, నలభైమంది కూర్చున్నారు ఆ విశాలమైన డ్రాయింగ్‌రూమ్‌లో. మేజర్ రావుగారు కాలక్షేపంకోసం ఓ ఆట చెబుతే ఆడుతున్నారు.

ఆ ఆటలో గెల్చిన వాళ్ళేం చెబుతే అది ఓడిన వాళ్ళు చెయ్యాలి—చేసి తీరాలన్నమాట. నానా అల్లరి చేస్తున్నారు. ఒకళ్ళని పాడమంటున్నారు...మరోకరు డాన్సు చెయ్యమన్నారు—మరోకర్ని పదమూడో ఎక్కం అప్పచెప్పమన్నారు. చివరకు కేప్టెన్ రావు ఓడిపోయాడు. .. అతను చెయ్యవలసినపని నిర్ణయించడం 'సరోజ' వంతైంది... ..ఏం చెబుదామా అని ఆలోచిస్తోంది. కేప్టెన్ రావు తల్లి సరోజ చెవులో ఏదో చెప్పింది. సరోజ నవ్వేసి బుర్ర వంచేసింది చెప్పాలా వద్దా అని ఆలోచిస్తున్నట్టు.....

"తొందరగా చెప్పు......ఆలస్యం అయిపోతోంది" మేజరు రావుగారు తొందర పెట్టడం మొదలు పెట్టారు.

"ఊ" చెప్పు. భయమెందుకూ......" తొందర చేసింది మేజర్ రావుగారి భార్య.....పక్కనే కూర్చున్న మేజరు రావుగారి చెవులో ఏదో చెప్పింది.

సరోజకి ఏం చెప్పాలో తోచలేదు. కేప్టెన్ రావు నిశ్శబ్దంగా కూర్చున్నాడు. 'ఏం చెబుతుందో చూద్దాం అన్నట్టుగా'.

"అరేయ్ తను సిగ్గుపడుతోందికాని..... తన తరపున నేను చెబుతాను. నీ బొద్దుమీసాలు—అందర్నీ భయపెడుతున్నాయిట—తీసెయ్యమంటోంది"

పొట్ట చెక్కలయ్యేలా నవ్వేశారు అందరూ...... సరోజ కూడా గొంతు కలిపింది. కేప్టెన్ రావు "మీరు చెప్పటం కాదు. తననే చెప్పమనండి!" నసిగాడు. అందరూ నవ్వుతున్నారు కాబట్టి ఆ గొడవలో 'సరోజ' కూడా మెల్లిగా అనేసింది. దాంతో మరో అయిదు నిముషాలపాటు మళ్ళీ నవ్వులు.

"ఇంకా చూస్తావేరా...... తప్పదు ఏం చేస్తాం..... సంవత్సరన్నరనుంచి పెంచావు పాపం! ఏం చేస్తాం—ఋణం తీరిపోయింది......" మండుతున్న నిప్పులో నూనె పోసినట్టు విసిరాడు ప్రభాకరం మాటలను.

"ఆట అన్న తరువాత ఆ టేరా.....కావాలంటే మళ్ళీ వారం రోజుల్లో మీ ఊరెడతావుగా. అక్కడ పెంచుకుందువుగానిలే" ఓదార్చాడు మేజరు రావుగారు.

కేప్టెన్ రావు మీసాలను 'బావుండలేదు' అని అన్నవాళ్ళందరూ (ఇంచుమించు అందరూ అలా అన్నవాళ్ళే అక్కడ ఉన్నవాళ్ళు) కేప్టెన్‌రావు సరోజ చెప్పినట్టు చేసితీరాలన్నారు. చివరకు కేప్టెన్‌రావుకు మర్నాడు పొద్దున్నవరకూ టైమ్ ఇవ్వడానికి నిర్ణయించారు. మొత్తానికి కెప్టెన్ రావు బర్త్‌డే పార్టీ జోరుగా సాగిపోయింది.

అయితే ఆ పార్టీలో అందరికంటే ఎక్కువ అన్యాయం జరిగింది కేప్టెన్ రావుకే. తను సంవత్సరన్నరపాటు సంతోషపడి పెంచిన మీసాలకూ తనకూ ఋణం తీరిపోయింది. తను ఆ ఆట ఆడకపోయినా బావుండును అనుకున్నాడు. ఏమనుకుంటే ఏం లాభం!? కాని ఒకందుకు కొంచెం సంతోషించాడు. తను ఆ పని చేస్తున్నది 'సరోజ' చెప్పినందుకు.

జలుబు మరియు ఫ్లూ?
పూర్తిగా విముక్తి పొందండి

'ఆనాసిన్'

తీసుకొనండి

నొప్పులు బాధలు, తలనొప్పి, వంటిసలుపు, బహిష్టు నొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి, మొదలైన వాటినుంచి పూర్తిగా విరామం పొందండి.


తిరిగి నిజముగా స్వస్థత పొందండి

నికొలాస్‌వారి (N) తయారు ... మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

Neo.140TEL

అమ్మ నా
కల్జానా
స్వీకరిస్తోంటే
నేను
ఆశ్చర్యపడ్డాను!





కల్జానా-డి

విటమిన్‌తో ఉత్తేజకరమైన కాల్షియమ్

గర్భిణీ స్త్రీలకు, శిశువులను పెంచుతున్న తల్లులకు. ఎదుగుచున్న బాలలకు

GRS 55 TEL

అంతా అమ్మాయి కోసం

మార్నాడు పొద్దున్న కేప్టెన్ రావును ఆనవాలు పట్టడానికి ఓ అయిదు నిముషాలు పట్టింది జనానికి. అడ్వొకేట్ ఆనందరావు ఇంట్లోకి వస్తూన్న కేప్టెన్ రావునిచూసి, "అదేమిట్రా—పాపం మీసాలు తీసేశావేం—ఎంత సరదాపడి పెంచావో!?" సానుభూతి వెలువరిచాడు.

"ఆ! చేసింది నీ చెల్లెలేకదూ.....అయినా పోనీ లెద్దూ. ఏం చేస్తాం!

"ఈ ఊరు వచ్చిన రోజు మొదలు చూస్తూనే ఉన్నాను ప్రతీవాళ్ళూ బాపుండలేదనేవాళ్ళే—వాళ్ళ 'విమర్శ' వినలేక నేనే తీసేద్దామనుకుంటున్నాను. ఈ ఆటవంక పెట్టి తీసేశాను. ఏమయినా జనవాక్యం వినకతప్పదు" అనేశాడు కేప్టెన్ రావు.

సరోజ అటువచ్చి కేప్టెన్ రావునుచూసి, ఎవరో అనుకుని లోపలకు వెళ్ళిపోబోతూంటే "గుడ్‌మార్నింగ్" అని విష్ చేశాడు—కేప్టెన్ రావు.

పరిచితమైన కంఠంవిని వెనక్కి తిరిగి "మీరా! ఆనవాలు పట్టలేకపోయాను" అంటూ పలకరించింది సరోజ.

* * *

తరువాత జరిగిన కథ వివరంగా వ్రాయడం అనవసరం ప్రేమించడం అన్నది లేకపోవచ్చు. కొత్త స్నేహాలు మాత్రం ఏర్పడ్డాయి అంతే.

కేప్టెన్ రావుకి అసలు ఆ సంవత్సరమే మంచి సంబంధంచూసి చేసేద్దామనుకున్నారు మేజర్ రావు గారు. అయితే అది అనుకోకుండా కారణాంతరాల వల్ల వాయిదా వెయ్యబడింది మరో సంవత్సరం వరకూ.

* * *

మేజర్ రావుగారూ—ఆయన భార్య, కేప్టెన్ రావూ, లెక్చరర్ ప్రభాకరం మరికొందరు కేప్టెన్ రావు బంధువులూ రైలు ప్లాటుఫారంమీద నిలు చున్నారు... ..

"ఏం అల్లుడా—కోడలు పిల్లరా లేదేమిటి!?" వంటరిగా వస్తున్న ఆనందరావుని సరోజ రాలేదేం! అని అడుగుతున్నట్టుగా అడిగింది కేప్టెన్ రావుతల్లి.

"ఇప్పుడు ఎందుకండీ!?.... ఏం బావా! సరోజ అక్కయ్యకు ఈ వేసవిలో పెళ్ళి చేసేస్తున్నారు . . నువ్వు మళ్ళీ వచ్చినప్పుడు స్టేషనుకు ఏం ఖర్మ! నీతోనే వస్తుందిలే సరోజ ....అంతవరకూ నీ మొహం అద్దంలో చూసుకున్నప్పుడల్లా నీ చేతులు లనుకోకుండా మీసాలమీదకు వెళ్ళినప్పుడల్లా—సరోజ జ్ఞాపకం వస్తూనే ఉంటుంది కదూ" అంటూ నవ్వేశాడు ఆనందరావు ఆవిడ మాటలకు కేప్టెన్ రావుకి జవాబిస్తూ.

"ఏమయితేనేంకాని . .వచ్చినప్పటినుంచీ చెబితే విన్నాడుకాదు. చివరకు కోడలుపిల్ల సాధించింది" అంటూ నవ్వేశాడు మేజర్ రావుగారు.

గార్డు విజిల్ ఊదటంతో మిలటరీ యూనిఫారమ్‌లోఉన్న కేప్టెన్ రావు రీవిగా—అలవాటు చొప్పున మీసాలు సర్దుకుంటూ (లేనివి ఉన్నాయను కుని) కంపార్టుమెంటులోకి ఎక్కిపోయాడు.

అది చూసిన మేజరు రావుగారు, తక్కినవాళ్ళ నవ్వుతూ అక్కడే నిలుచుండిపోయారు. రైలు వెళ్ళిపోయింది. ★

బంగారు పంజరం

22—వ పేజీ తరువాయి

విజృంభించింది. ఎలాగో అలాగు చూడాలని ఆశతో బయలుదేరింది. రుక్మిణమ్మవద్దనే దిగి కొన్నాళ్ళు పాటు ఉండి భర్త నుచూచి తిరిగి రావాలని ఆమె ఆశ.

నిర్మల—కంపార్ట్మెంటులో వుండే ఒకావె, ఇద్దరు పిల్లలున్నారు. హైదరాబాదులో నిర్మల ఎక్కగానే ఆమెకు మంచి తోడు దొరికిందని ఆనందించింది.

రైలు కదిలిపోతోంది. కొంతసేపు గడిచింది. వారిద్దరు మాటల్లోకి దిగారు. ఆమె పంజాబీ స్త్రీ. వారి స్వగ్రామం ఢిల్లీదగ్గర. భర్తకు ఎంయిర్ ఇండియాలో పని. బొంబాయికి ట్రాన్స్ఫర్ అయింది. భర్త దగ్గరకు వెడుతోంది.

కానీ, ఆమెలో యేదో లోటు, కొరత ఉంది ఆ కళ్ళలో ఏదో దీనత్వం, తెలియని ఆందోళన, నిస్పృహ గోచరిస్తున్నాయి.

మధ్యలో ఆమె బాత్రూంలో కెళ్ళింది బెంచి మీద, పరుపుమీద పడుకునిఉన్న ఏడాది పాప మెల్ల దిగా నిద్రలోనే కదిలింది. నిర్మల గబగబవెళ్ళి చిచ్చి కొట్టింది కానీ, ఆ పాప పడుకోలేదు. చేతులు పైకి చాచిపెట్టి, కాళ్ళు రెండు ఎత్తిపెట్టి ప్రక్కకు దొర్లటం, తిరిగి వీపుమీద పడుకోటం, మళ్ళీ ప్రక్కకు దొర్లటం గిబగిబ చేస్తోంది. ఆ పాప కదలిక ఊపుకు కాళ్ళు, చేతులు బలంగా బెంచికి తగుల్తున్నాయి. సీటు మెత్తగాఉన్నాగాని, పాప కొట్టుకోటంతో ధబ్బు ధబ్బున శబ్దం అవుతోంది. నిర్మల కేం తోచలేదు. విస్తుపోయి చూస్తూ కూచుంది. మెల్లిగా పాపను అదిమిపట్టి జోకొట్టింది పాప తిరిగియథాప్రకారం పడుకుంది.

ఇంతలో ఆమె బైటికి వచ్చి, నిర్మలను చూచి, చిరుగా నవ్వింది. నిర్మల ముఖంలోని భావం అర్థం చేసుకుంది కాబోలు! ఆమె పాప దగ్గర కూచుంటూ అంది, "పాప విసురుగా దొర్లింది కదూ? .... పాపకు ఫిట్స్ అండీ"

నిర్మల కర్థంకాలేదు ఆమెవేపు వింతగా చూస్తోంది ఇలాంటి రకం ఫిట్స్ ఆమె చూడలేదు. ఏడాదిగా డాక్టర్ కాంత హాస్పిటల్కు తరచు వెళ్తుండేది. ఎన్నో రకాల వ్యాధులు చూసేది కాని, చిన్న పిల్లలో ఇలాంటి దెప్పుడూ చూడలేదు.

అంతలో ఆమె నాలుగేళ్ళ కొడుకు కిటికీలోంచి బయటికి చూస్తుతగా, "ఆమో ఆ ఆ" అంటున్నాడు. నిర్మల ఆశ్చర్యంతో వాడివైపు చూచింది. ఇంకా ఏదో చెబుతున్నాడు కానీ, అంతా "అ ఆ" లోనే మాట్లాడుతున్నాడు.

నిర్మల ఆమె నడగలేకపోయింది! బిడ్డ చూస్తే ముద్దొస్తున్నాడు బంగారుముద్దలా ఉన్నాడు. చక్కని వంకీలు తిరిగిన జుట్టుతో ఎంతో అందంగా ఉన్నాడు కానీ .... .ఆమె నిర్మలవైపు చూస్తోంది కళ్ళు రెండూ నిండిపోయాయి భారంగా నిట్టూర్చి అంది. "పాపకు ఫిట్సూ!— వీడ్నాకేమో ఇంకా మాటలు రావు వస్తాయో లేదో .. వస్తాయంటారుగానీ నమ్మకంలేదు."

నిర్మల గుండె కరుడుగట్టింది 'అబ్బ .. .'అంది, ఏదో తెలియని హృదయ బాధ ఆమె నావరించింది

ఆమె చెప్పుకుపోతోంది, "పుట్టినప్పుడు బాగానే ఉన్నాడండీ, నడిచే సమయం వచ్చేటప్పటికి నడవలేక పోయేంతవరకు మాట్లాడేవాడుకాదు. ఎందరో డాక్టర్లకి చూపించాము. ఒక రకమైన చెప్పులు తొడిగించి నడిపించారు. సరిగ్గా మూడేళ్ళు దాటాక ఒక్కొక్క అడుగు వేసేవాడు. ఇప్పుడే నెలక్రితంనించి బాగా నడుస్తున్నాడు. ఇక ఆ చెప్పులవసరం అంటే మానేశాము. నడక వచ్చినా మాటలు వచ్చేవికావు. అందుకోసం కూడ చూపించని తావులేదు. ఏ డాక్టరు పేరుచెబితే ఆ డాక్టరు దగ్గరకు పరుగెత్తుకు పోయేవాళ్ళం పరీక్షచేసి అంతా సరిగ్గా ఉంది ; వయసు వచ్చేకొద్దీ మాటలు వాటంతటవే వస్తాయనేవారు. నాలుగేళ్ళనించి అదే ఆశతో ఉన్నాము. ఓనెల రోజుల బట్టి అమ్మ, ఆజా, అయే అంటున్నాడు భగవంతుని దయఉంటేనే వస్తాయండీ—మేం చేయగల్గింది చేశాము. ఇక దేవుడే మాట్లాడేలా చేయాలి. వాడి

> ఓపనివాడు యజమానిఇంట్లో విందుకు వెళ్లాడు. ఆకలిగా ఉన్నా డేమో ఆపిల్ పళ్ళు రెండు మూడు తిన్నాడు. యజమాని భార్య ఇంకో పండు ఇవ్వబోయింది.
>
> "వద్దండీ! వద్దు! ఇలా అలవాటు గావటం నా కిష్టం లేదు. ముందు ముందు ఇది మరీ ప్రమాదం."
>
> సరోజ (తిరుపతి)

ముద్దుమాటలు విని ఆనందించే సమయం ఎప్పుడొస్తుందా అని అనుక్షణం నిరీక్షిస్తుంటాను.. ."

"మరి పాప?" అంది నిర్మల.

ఆమె నిద్రపోతున్న పాపవైపు చూచింది. కుంచించుకుపోయిన ముఖాన్ని పైకెత్తి నెమ్మదిగా అంది "ఏడాదిక్రితం పుట్టింది పెద్దవాడు ఇలా ఉన్నాడు. పుట్టబోయే రెండో పాపైనా సవ్యంగా పుడుతుందను కున్నాము . కానీ భగవంతుని చిత్తం ఇలా ఉంది"

"పుట్టినప్పటినించి ఇలా ఉందా?" అంది నిర్మల పాపవేపు చూస్తూ

ఆమె తల అడ్డంగా త్రిప్పింది "ఆరు నెలలవరకు మామూలుగానే ఉండేది. తర్వాత అర్థంలేని చూపు చూచేది. తల నెమ్మదిగా ఒణికినట్లుగా ఉండేది ఫిట్సు వచ్చేని ఇలా దొర్లి దొర్లిపోయేది. వెంటనే ట్రీట్మెంట్ ఇప్పించాముగానీ లాభం లేదన్నారు ఏడాది దాటిందికదా? ఆకలి వేసినట్లు తెలియదు. అసలు ఏడవదు. చిన్నపాప! అవి ఫరవాలేదుగానీ, ఆకలి వేసినా ఏడవదండీ. అన్నపు ముద్ద నోటికి తగిలితే నోరుతెరుస్తుంది; తింటుంది. కళ్ళు సరిగ్గా అగుపించవు. ఇకమీదట పూర్తిగా అగుపించకుండా పోవచ్చునట అలా పడకలో ఎంతసేపు పడుకోబెట్టినా దానికేంతెలియదు దగ్గరుగా ఎవ్వరూ ఎత్తుకుని ముద్దాడి, దానిని నా ప్రక్కలో వేసుకున్నా గ్రహించదు. తల్లిప్రేమనకూ? ఉండలేక పాపని ఎత్తుకుని జడవేసి రిబ్బను కట్టి, గట్టిగా హృదయానికి హత్తుకుని, ముద్దాడినా నా ప్రేమను గుర్తించి, తగినట్లుగా ప్రవర్తించలేదు. దానికి తెలీదు......ఏమీ తెలీదు...... పుట్టిన పాపకంటే అన్యాయం. ఇప్పుడు చిన్నది. అంతా నేను చెయ్యగలను. కానీ, పెద్దయితే ఎలాగో ఏమో..... మొదటివాడిలాఉంటే ఈ పాప ఎలా ఉంది . . "

నిర్మల హృదయం గాయపడింది. ఓదార్పుగా యేమోమో లంటూ అంది "పాపని ఏదన్నా ఆశ్రమంలో జేర్పించి, కనీసం తన విషయాలు తను చూచుకునేట్లు చేయకూడదా? మంచి తర్ఫీదు ఇస్తారండీ. వారి కనీసపు అవసరాలైనా వారు తీర్చుకోగల్గితే బావుంటుందికదా?"

"ఢిల్లీలో చూపిస్తే ఇంకొంత పోవాలన్నారు కానీ, ఇది బాగయ్యేదికాదుట. రాను రాను అధ్వాన్నం అయ్యేదే కానీ తగ్గేది కాదుట. అసలు విషయం చెప్పాలంటే పుట్టుకలోనే మెదడులో ఏదో లోపం ఉందని అంటారు డాక్టర్లు "

నిర్మల ఒళ్ళు జలదరించింది. బిడ్డలవైపు మార్చి మార్చి చూచింది. పాప నిద్ర లేచింది. తల్లి ఆ పిల్లను ఎత్తుకుని బిస్కెట్ పెడుతుంటే తింటోంది. ఆ చూపులో అర్థంలేదు. కనుపాపలు వేగంగా తిరుగుతున్నాయి. తల ఊగుతోంది నిర్మల చూడలేక పోయింది ఆ పాపను

ఒక పెద్ద స్టేషన్లో మరొక స్త్రీ యెక్కింది. నడి వయసు దాటిన స్త్రీ ఆమె రైలు కదిలింది. ఆ పెట్టెలో రైలు—చప్పుడుకాక, మరే శబ్దంలేదు. ఆమె ఆ బిడ్డను తదేక దృష్టితో చూస్తోంది. పాప దొర్లటం మొదలెట్టింది. ఆమె గబ గబ వెళ్ళి బిడ్డ మీద చేయివేసి, నెమ్మదిగా పట్టుకుని అంది, "ఎప్పటి నించి ఇలా ఉంది?"


"ఎనిమిది నెలలనించి ఉందండి" అంది ఆ బిడ్డ తల్లి

ఆమె కనుబొమలు ముడిచి అలా చూస్తోంది. "వ్చ్" అంది మెల్లగా. "మీరు డాక్టరా?" నిర్మల అడిగింది.


జవాబుగా ఆమె తల ఆడించింది వారి విషయం అంతా చప్పమంటే ఆ పంజాబీస్త్రీ అంతా వివరించింది. చివరిగా ఆమె అంది "డాక్టర్! మొదటి వా డిలా ఉన్నాడు, రెండో పాప యిలా ఉంది..... కనీసం మూడో పాపైనా సరిగా పుడితే........"

ఆ డాక్టర్ చేయెత్తి ఆపిస్తూ, "ఒద్దమ్మా...... మూడోపాప . .నాలుగో పాప కూడ ఇలాగే పుడితే? మనకేం తెలుసు? తిరా పుట్టాక బిడ్డకు, మీకు ఇద్దరికీ తెచ్చి పెట్టుకున్న మనఃక్షోభ తప్ప ఇంకేమీ లేదు చేతులారా చేసుకోటం దేనికి? మీకు మొదటి బిడ్డ పుట్టాక ఎవ్వరి సలహా కోరలేదా?"

"లేదు......కానీ కొందరు డాక్టర్లుమాత్రం




ఒక ఒక గూడు ఓ పథములకు ఒక టపునుకు ఒక పాకెట్టును ఆహ్వానించెదము



"ఏమిటీ!
ఇంట్లో
అమృతాంజనం
లేదా?

నా తలనొప్పి ఎలా తగ్గుతుంది?"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో ఎప్పుడూ అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు



అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

JWT AM 1881

బంగారు పంజరం

ఇంతటితో సంతానం లేకుండాపోతే మంచిదన్నారు, కానీ, మేమంతగా పట్టించుకోలేదు"

"మీ కుటుంబాలలో ఇలాంటి దెవరికేనా ఉందా?" డాక్టర్ అడిగింది

"లేదు డాక్టర్లు మా ఇద్దరిని పరీక్షించారు. సరిగానే ఉన్నామని చెప్పారు"

"మీ తాత ముత్తాతల సంగతి మీకెలా తెలుస్తుంది చెప్పమ్మా వీరి ముందుతరంలోనన్నాఉండి ఉండాలి లేదా ఈ తరంవాళ్ళు చెప్పకుండా మీనుంచి దాచి ఉంచారేమో"

"అంటే మీ అభిప్రాయం ఇది వంశ పారంపర్యంగా వచ్చే లోపం అంటారా?" అంది నిర్మల

"ఆ ఆరుమాసాలప్పుడు ప్రారంభమై ఈ విధంగా పరిణామం చెందుతుంది"

'ఇక దీనికి మందు లేదా?" నిర్మల ఆతృతతో ప్రశ్నించింది

"లేదు కానీ భగవంతుడొక్క బుద్ధి పెట్టాడు మూడు సంవత్సరాలలోపల బిడ్డలు పోతారో ఈ విషయం మీతో చెప్పలేదా అమ్మాయ్?" అందామె

"చెప్పారు" అంది ఆ పంజాబీ స్త్రీ నెమ్మదిగా,

'పోనీలే" అనుకుంది నిర్మల

"ఈరకం జబ్బు సాధారణంగా వంశపారంపర్యంగా వస్తుందని చెబుతారు ఇరువురివైపు మీకు తెలిసినంతవరకే జబ్బులేదు ఒకవేళ ఉండి ఉండవచ్చు అదీ తెలియదు కాబట్టి ఇంతటితో మీకిక సంతానం కల్గకపోతే మంచిది మీ అబ్బాయికి మంచి మందులు వాడండి బొంబాయిలో నాకు తెలిసిన హాస్పిటల్‌లో ఇలాంటి పిల్లల కన్నీ నేర్పుతారు మాట్లాడటానికి తర్ఫీదు ఇస్తారు గొంతులో ఆపరేషన్ చేయవలసి వస్తే చేస్తారు అబ్బాయి అభివృద్ధికి పాటుబడి ఇంతటితో తృప్తిచెందితే మంచిది ఇంకో పాప, ఇంకో పాప అంటూ పోతే ప్రతివారిలో ఏదో 'డిఫెక్ట్' ఉంటే మీకేగా కష్టం మీ ఫామిలీ డాక్టర్‌నో ఏదైన మంచి ఫామిలీ ప్లానింగ్ క్లినిక్‌కో వెళ్ళి ఈ విషయాలను చర్చించి ఒక నిర్ధారణకు వస్తే మంచిది డాక్టరుని కాబట్టి సంతానాన్ని నిరోధిస్తే మంచిదని చెబుతున్నా అంతే కాదమ్మా వివాహం చేసుకోవటంలో ఉద్దేశ్యం సంతానోత్పత్తి కల్గించటం అనే దొక్కటే కాదుగా బిడ్డలు లేకుండా వైవాహిక జీవితాన్ని ధన్యవంతం చేసుకోలేమా? నాకు సంతానంలేదు కానీ ఉంది అంటే ఇద్దరమ్మాయిలను, ఒక అబ్బాయిని పెంచుకుంటున్నాము నా భర్త, నేను ఇప్పటికీ ఎంతో ప్రేమగా ఉంటాము బిడ్డలులేని లోటు నీవిధంగా తీర్చుకుని మా దాంపత్య జీవితాన్ని సుఖమయం చేసుకున్నాము"

వాళ్ళిద్దరూ కన్నార్పకుండా చూస్తూ వింటున్నారు ఎవ్వరూ మాట్లాడలేదు నిర్మల హృదయంలో వేయి ప్రశ్నలంకురించాయి ఆమె నడగాలని తహతహలాడింది కానీ ఎందుకో అడగలేకపోయింది ఆ ప్రశ్నలామె హృదయాన్ని గాయపర్చి రక్తం కారేలా చేస్తున్నాయి ఉద్వేగంతో అదరుతున్న గుండెల్ని పట్టుకుని మౌనంగా కూచుంది

ఇదేం పట్టనట్లు రైలు శరవేగంతో పోతు

గ్రక్కుతూ, చుక్‌చుక్ మని దూసుకుపోతోంది ఎవరి ఆలోచనల్లో వారు మునిగిపోయారు

*　　　*　　　*

భోజనాలు ముగించుకుని నిర్మల పాపను ప్రక్కలో వేసుకుని విశ్రాంతి తీసుకుంటోంది వసంత పురిటికి వెళ్ళిఉంటుంది ఏం పాపో! ఆడపిల్లైతే బావుంటుంది ఏం తీసుకు వెళ్ళాలి? నిర్మల ఆలోచిస్తూ పడుకుని నిద్రపోయింది

ఎంతసేపైందో మాలతి లేపుతుంటే మెలకువ వచ్చింది మాలతి నిర్మలకు టెలిగ్రాం అందించి, అక్కడినించి వెళ్ళిపోయింది నిర్మల గబుక్కున లేచి కూర్చుని కవర్ తెరచి చదివింది

"వసంతా—వసంతా" అంటూ బావురుమన్నది అత్తగారు, మాలతివచ్చి టెలిగ్రాం చూచారు వసంతకు సీరియస్‌గా ఉందని, వెంటనే రావలసిందని ఉందందులో నిర్మల వెంటనే బయలుదేరింది ఆమె దుఃఖానికి అంతులేదు తన ప్రియమైన చెల్లికి ఏ ఆపద వాటిల్లకూడదని ప్రార్థిస్తోంది

ఇంట్లో అడుగుపెట్టిన నిర్మలకు పసిబిడ్డ ఏడ్పు విన్పిస్తోంది వసంత—గదిలోకి పరుగున వెళ్ళింది అందరూ కన్నీరు కారుస్తూ మంచంచుట్టూ ఉన్నారు లేడీ డాక్టరు ఇంజక్షన్ ఇస్తోంది "వసంతా ఇలాచూడు వచ్చేశానమ్మా" అంటూ నిర్మల గదిలో మంచంమీద అచేతనంగాఉన్న చెల్లితో అంటోంది వసంతలో చలనంలేదు ప్రక్కమంచంమీద పడుకున్న బిడ్డ కెవ్వుకెవ్వున ఏడుస్తున్నాడు

డాక్టర్ నెమ్మదిగా లేచి వెళ్ళిపోయింది ఈ తుది గడియలను చూచే ధైర్యం ఆమెలో లేదు నిర్మల భోరున ఏడుస్తోంది వసంత ఒక్కసారి కళ్ళు తెరచింది అసలు తన పెద్ద అక్కయ్యను నిర్మలను గుర్తించిందో లేదో తెలీదు నిర్మల ఆత్రంగా చెల్లి చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంది ప్రక్క నించున్న భర్త కన్నీళ్ళు దుప్పటిమీద పడ్తున్నాయి అతి ప్రయత్నంతో భర్తవైపు చూచింది చుట్టూ పాలోచనగా పరికించింది బిడ్డమీద కొన్ని క్షణాలు దృష్టి నిల్పింది అంతే ఆమె భౌతిక దేహంమాత్రం మిగిలిపోయింది

నిర్మలను తిరిగి నిర్లిప్తత, ఒంటరితనం నిస్పృహ ఆవరించాయి పరధ్యానంగా కూచుని తెగింపుగానీ, మొదలుగాని, తుదిగాని లేని ఆలోచనలు మనసులో పరుగెత్తుతుండేవి జీవితమే వ్యర్థమనిపించింది తన చెల్లి వసంత లేదు అని అనుకోటానికే భయపడిపోయేది

నెలరోజులు తిరిగిపోయాయిగాని, నిర్మలమాత్రం వెళ్ళే ప్రయత్నం చేయలేదు ఒకరోజు హఠాత్తుగా డాక్టర్ శాంత దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది త్వరలో రమ్మనమని వ్రాసింది డాక్టర్ శాంత మాటలపై పూర్తి విశ్వాసంఉంది ఆమెపైఉన్న గౌరవంకొద్దీ వెంటనే బయలుదేరింది ఆమె తన జీవిత మార్గదర్శి

స్టేషన్‌కు వసంత—భర్తవచ్చాడు మాసి తైల సంస్కారంలేని జుట్టు, పీక్కుపోయిన చెక్కిళ్ళు, లోతుగాపోయి దైన్యాన్ని దుఃఖాన్ని కూడగట్టుకున్న కళ్ళు నిర్మల దుఃఖాన్ని రెట్టింపు చేసినవి

వెయిటింగ్ రూంలో కుర్చీలో కూచున్న నిర్మల నెమ్మదిగా అడుగులువేసుకుంటూ గది బయటికి వచ్చింది

అతను అన్నాడు "వసంత నన్నింత అన్యాయం చేసిపోతుందనుకో లేదండీ పురుడుకూడ మామూలుగానే అయింది కానీ ఆమెలో భయంఉండి ఉండాలి ఒకవేళ నేను తిరిగి రాకపోతే అంటూండేది అలాంటి మాటలనకు అని కోప్పడేవాడిని ఎందుకంత భయమో నా కర్థంకాలేదు "

నిర్మల గబుక్కున అంది "ప్రతి స్త్రీకి పురుడంటే పునర్జన్మే ప్రతివారి కా భయం ఉంటుంది ఆంతమాత్రానికి మీకు అర్థం కాలేదనుకోవటం దేనికి "

"అదికాదు వదినగారూ ఇంటకెళ్ళి అన్ని సర్దుతుంటే వసంత మీకు వ్రాసిన ఉత్తరం అగుపించింది "

"నాకా ?"

ఓ పంతులుగారు అమ్మాయికి మాటలు క్లుప్తంగాఉంటే ఎంత బావుంటుందన్న విషయం మీద ఓ ఉపన్యాసం దంచేశారు ఆశ్చర్యాన్ని, ఆవేదనను స్ఫురింపచేసేట్లు ఓ మాట వ్రాయమన్నాడు.

ఓ విద్యార్థి వెంటనే పంతులుగారిక ఓ కాగితం అందించాడు అందులో ఇలా వుంది

"రక్షించండి, రక్షించండి, చచ్చిపోతున్నాం!"

భాయాదేవి (మద్రాసు)

"ఔను "

"ఏది తెచ్చారా ?"

"తెచ్చాను ముందు ఇది వినండి తనకు చనిపోతానని ముందే తెలుసులాఉంది లేకపోతే ఈ కడసారి ఉత్తరం యెందుకు రాస్తుంది ? నాకు తెలియకుండా యేదో జబ్బుతో బాధపడ్తూ, ఆర్థిక స్తోమతలేని నేను సరైన మందిప్పించలేనని, నన్ను కష్టపెట్టకూడదని అలా దాచిఉంచిందా ? ఆ జబ్బే పురిటిలో పోయేలా చేసిందా? ఇందులో నా తప్పు యెంత ఉంది ? అది నిజమేఅయితే వసంతను నేను క్షమించలేను ఇంత జబ్బులో ఉందని తెలిస్తే ఆ యింటిని, నా సమస్తాన్ని అమ్మి ఆమెను బతికించుకునే వాడిని "

అతని మాటలు పూర్తిగా విని గాద్గదికంగా అంది: "వసంత కే యితర జబ్బులేదు డాక్టర్‌ను కనుక్కున్నాను. మీ తప్పులేదు గర్భపాతం వల్ల మనల్ని విడిచిపోయింది చెప్పానుకదూ— ప్రతి స్త్రీకి ఆ భయం ఉంటుందని తను ఒకవేళ పోతే తన బిడ్డగతి, తన భర్త స్థితి, తన బాధ్యతలు యింకొకరి కప్పజెప్పి పోవాలని కోరుతాము ముఖ్యంగా తదనంతరం బిడ్డల గతి యేమవుతుందోనని భయపడ్తుంది అందుకే చనిపోయేముందు ప్రతివారు తమ మనసులోని విషయాలను, కోరికలను బైటపెట్టి ఒక్కొక్క బాధ్యత ఒక్కొక్కరికప్పగించిపోతారు వారి కడసారి కోర్కెల నందరూ నెరవేర్చరుకదండీ—ఎవరిపై పూర్తిగ నమ్మకంఉందో వారి కప్పగించాలనుకోవటంలో వింతేమీ లేదు వారు బ్రతికుండగా—ఫలానా పనులు చేయమని చెబితే మనం నవ్వేస్తాము—నేను చచ్చిపోతే అని మొదలుపెట్టి యేదైనా చెప్పబోతే పట్టించుకోము అమంగళకరమైన మాటలు మాట్లాడకని వారిస్తాము అందుకే అలా ఉత్తరం వ్రాసిపెట్టిందేమో బ్రతికిఉంటే దాన్ని చింపేసేదే బహుశః పోయినసారికూడ వ్రాసే ఉంటుంది అది మీ కంట పడలేదు ఏదీ ఆ ఉత్తరం యిలా తెండి"

అతను జేబులోంచి నలిగిపోయిన కాగితం తీసిచ్చాడు నిర్మల దాన్ని తీసుకుని లోపలికెళ్ళి కూచుంది

ఆ కాగితం మడతలు ఊడిపోయేలా ఉన్నాయి టేబిల్‌మీద అతి భద్రంగా పరచింది ఆ ఉత్తరం మొదలుపెట్టే పెట్టకుముందే కన్నీళ్ళు సుళ్ళు తిరిగి పొరలుక్రమ్మి అక్షరాలను కన్పించకుండా చేసినై నిర్మల హృదయంలో ఒక్కొక్క అక్షరం లోతుగా నాటుకుపోయింది ఆమె దుఃఖంతో కన్నీరు కారుస్తూ చదవటం పూర్తిచేసింది

ఆ లేఖ చాలా చిన్నది వసంత-భర్త దాన్నియెన్ని సార్లు చదివాడో !

నిర్మల కళ్ళు తుడుచుకుని గబగబ బయటికి వెళ్ళింది అక్కడ తండ్రి, పాప తప్ప యింకెవ్వరు లేరు తండ్రి నడిగింది "వెళ్ళిపోయాడమ్మా వెళ్ళిపోయాడు" అంటూ ఆయన కన్నీళ్ళు తుడుచుకున్నాడు

నిర్మల నిర్ఘాంతపోయి చూస్తుండిపోయింది

"ఏం కావాలమ్మా—అతని కేం చెప్పాలి ?"

నిర్మల తండ్రివైపు చూడకుండానే అంది "వసు—చనిపోకముందు నాకు రాసింది నాన్నా తన బిడ్డలకుగాని భర్తకుగాని యే అన్యాయం జరుగకూడదని, ముఖ్యంగా భర్త మళ్ళీ పెళ్ళి చేసుకుంటే బిడ్డలిద్దరికీ యే కష్టం కలక్కుండా చూడమని, నామీద తనకున్న నమ్మకం, ప్రేమకొద్దీ ఈ బాధ్యత అప్పగిస్తున్నానని రాసింది "నాకేమైనా అయితే అంటూ రాసింది " నాన్నా! మీకు బాబును పెంచటం కష్టమైతే నేను తీసుకువెళ్తాను" అంది చివరగా

ప్రసాద్‌గారు కొన్నిక్షణాలు మౌనం దాల్చారు తర్వాత నెమ్మదిగా అన్నారు "అక్కడ వాళ్లేమైనా అనుకోరా తల్లీ ?"

"లేదు నాన్నా— వాళ్ళేమీ అనరు ఆ ధైర్యం ఉంది—తీసుకెళ్ళమంటే తీసుకెళ్తాను"

ప్రసాద్‌గారు యేమనుకున్నారో ఫరవాలేదు

న్నారు నిర్మల ఒత్తిడి చేయలేదు బహుశా తండ్రి దగ్గర్లోనే ఉంటాగు కావలసినప్పుడు చూసుకోటానికి రామచంద్రపురం అయితే వీలుగా ఉంటుంది అదీకాక వసంత—భర్త నడగటానికి కతను దగ్గర్లోలేడు ఆ విషయం అంతటితో ఆగిపోయింది

హైదరాబాద్ చేరగానే నిర్మల డాక్టర్‌శాంతకు కబురుపెట్టింది గాని ఆమె మదనపల్లికి వెళ్ళినట్లు తెలిసింది తనను రమ్మనమని వ్రాసి ఆమె మదనపల్లికి యెందుకు వెళ్ళినట్లు బహుశా తన కర్తవ్యాన్ని, తన విధులను గుర్తుచేయటానికి కాబోలు ? అక్కడ ఉంటే తన ధర్మాన్ని విస్మరించి తిరిగి పూర్వంలా అయిపోతానని కాబోలు అనుకుంటోంది

పక్షంరోజులు దాటిపోయాయి నిర్మల తన పూర్వపు జీవిత విధానానికి లొంగిపోయింది దినాలు సాఫీగా యథాలాపంగా గడిచిపోతున్నాయి

ఒకనాటి సాయం సమయంలో డాక్టర్ శాంత దగ్గరనుంచి చిన్న చీటివచ్చింది ఆమె ఆవేళ పొద్దుట దిగినట్లు, సాయంత్రం ఆరుగంటలు దాటాక ఒకసారి యింటికి రావలసిందని వ్రాసింది

నిర్మల కొకవిధమైన ఆనందం కల్గింది డాక్టర్ శాంతపై ఆమెకంతటి అభిమానం, ప్రేమ, గౌరవం ఆమె వచ్చిందనగానే తన సుఖదుఃఖాలలో పాలు పంచుకుని తనకొక్కింత ఉపశమనం గల్గించే వారొకరున్నారని హృదయం యేదో తెలియని సంతృప్తితో నిండిపోయింది

సాయంత్రం ఆరుగంటలు దాటీదాటకముందే బయలుదేరింది డాక్టర్‌యింట్లోనేఉంది వసంత—సంగతంతా చెప్పిచెప్పి విలపించింది డాక్టర్ నిర్మల—వీపు తడుతూ ఓదారుస్తూ కూచుంది చాలాసేపుగా గంటసేపు వారిద్దరు అలాగే— కూచుండిపోయారు ఇంతలో ఫోన్ గణగణ మోగింది డాక్టర్ రిసీవర్‌నందుకుని యేదో మాట్లాడి గబగబ బైటికొచ్చి నిర్మల—చేయి పుచ్చుకుని అంది "అర్జంటుగా రమ్మని చెబుతోంది నర్సు — నీవూ రాకూడదు నిర్మలా ?" అంది

నిర్మల డాక్టర్‌వైపు విస్తుపోయి చూస్తోంది డాక్టర్‌ముఖంలో యేదో తీరనిబాధ వ్యక్తమవుతోంది "పదండి— పోదాం" అంటూండగానే గుమ్మంలో వాళ్ళ కారాగింది ఇద్దరూ కలిసి నర్సింగ్ హోమ్‌కు వెళ్ళారు

డాక్టర్ నిర్మల నొక గదిదగ్గరకు తీసుకెళ్ళి బైట నుంచోబెట్టి లోపలికెళ్ళింది ఎది పదిహేను నిముషాలు దాటాయి తలుపు తెరవబడింది ఒక నర్సు బైటికి తొంగిచూచి నిర్మలకు సైగజేసింది రమ్మని నిర్మల నెమ్మదిగా లోపలికెళ్ళింది లోపల మంచం మీద ఒకామె కళ్ళుమూసుకుని పడుకునిఉంది డాక్టర్‌శాంత నరంలో యింజక్షన్ యిస్తోంది ప్రక్కన ఉయ్యాలలో దినాల పాప పడుకునిఉంది

నిర్మల వారందర్నీ చూచాక తన దృష్టిని డాక్టర్ వైపు మరల్చింది ఆమెకు వసంత, పాప ఊరికే జ్ఞాపకానికొస్తున్నారు ఈ మంచంమీదివ్యక్తి పొంగరి చాలా తెల్లగాఉంది వివరీతమైన తెలుపు— రక్తం లేదు కాబోలు—పాలిపోయిన ముఖంలో అవ్యక్తమైన బాధను చూస్తున్న నిర్మల హృదయం దడదడ కొట్టుకుంటోంది ఆ మనిషిలో చలనంలేదు

బంగారు పంజరం

అసలు బ్రతికున్న కళలేదు కానీ ఆమె జీవించిఉన్నట్లు గుర్తుగా డాక్టర్ ఆమెకు యింజెక్షన్ యిస్తోంది

డాక్టర్‌శాంత స్టూల్‌బల్ల చూపించి కూచోమని సైగజేసింది గదంతా నిశ్శబ్దంగా ఉంది నర్స్ నింపి యిస్తుంటే ఆమె ఒకదాని తర్వాత యింకో యింజక్షన్ ఇస్తోంది సూదులు గుచ్చుతున్నా, బాధకూడా తెలియనట్లేఉంది ఆమెలోని జీవకళ సన్నగిల్లుతోంది

నిర్మల శిలాప్రతిమలా కూర్చుని అంతా చూస్తోంది ఎంతసేపైందో ! "రాధా— రాధా" అని నెమ్మదిగా ప్రేమపూర్వకంగా పిల్చిందామె రోగిలో యెక్కడో ప్రాణంఉంది కొద్దిగా కదిలింది— కొన్ని క్షణాలకు భారంగా మూతబడిన కళ్ళు కొద్దిగ తెరచుకున్నాయి

ఇద్దరు మిత్రులు కలుసుకున్నారు "గవిటి జూరీలని గురించి మాట్లాడుతున్నావేం! అసలు ఏ జ్యూరీ అయినా తప్పు డభిప్రాయం పడ్డదీ అంటే అది ఒక్క నా విషయంలోనే.

'పాపం! నీ కెన్నేళ్ళు వేశారేమిటి' సానుభూతితో అడిగాడు మిత్రుడు

"అబ్బే! వదిలేశారు" అతి తాపీగా సమాధానం చెప్పాడు మొదటి పెద్దమనిషి.

నాగేశ్వరరావు (నాగాయలంక)

డాక్టర్‌శాంత ఆమెతో నెమ్మదిగా మాట్లాడుతోంది "ఈమె రాధా! అటు చూడు ఈమే నిర్మల! యిలా దగ్గరగా రా ఈమెవైపు చూడు ఫరవాలేదమ్మా రాధా నీ కేం భయంలేదు నిశ్చింతగా ఉండు నీ బాధ నాకు తెలుసమ్మా ఏమో చెప్పాలనుకుంటున్నావు నాకు తెలుసు నీకు విచారం దేనికి? నీకు మాటయిచ్చాగా పడుకో"

ఆమె రాధచేతిని మృదువుగా తడుతూ అంటోంది రాధ నిర్మలవైపు కన్నార్పకుండా చూస్తోంది ఆమె ముఖంలో దుఃఖం అగపడుతోంది కళ్ళలో నీళ్ళు తిరిగినై ఏదో మాట్లాడాలని ప్రయత్నించింది హృదయం ఆయాసంతో లేస్తూ పడ్తూ ఉంది సన్నని పాలిపోయిన పెదాలు చిరునవ్వుతో మెలిదిరిగినై అప్పటికి ఆమె ముఖంలో స్పష్టమైన సంతృప్తిని, ఆనందాన్ని చూస్తున్న నిర్మల నివ్వెరపోయింది ఆమె అలాగే చూస్తోంది !

డాక్టర్‌శాంత ఉయ్యాలలోని బిడ్డను చేతుల్లోకి తీసుకుని నిర్మలకు దగ్గరగా వచ్చి బిడ్డను నిర్మలకిస్తూ "నిర్మలా ! పీడు నీకొడుకు కన్నతల్లిలా పెంచి తల్లిలేని లోటు దీర్చి నీ మాతృత్వాన్ని నిరూపించుకోమ్మా" అంది

నిర్మల స్థాణువువలె వింటుంది అప్రయత్నంగా చేతులు చాచింది ఆక్షణంలో వేయిప్రశ్నలు, సమస్యలు సూదులలై ఆమెను బాధిస్తున్నాయి ఎవరీ పాప ? ఈమె ఎవరు? తండ్రి యెవరు? అసలు తండ్రి ఎవరో చెప్పుకోలేని స్థితిలో పుట్టిన వాడా ? ఆమె విధవా? ఆమెక, డాక్టర్‌కు తెలిసిన రహస్యాలేమిటి? తన అత్తమామల యిష్టం తెలియకుండానే బిడ్డను—అదీ యెవరో బిడ్డనుపెంచటమా? వారు తనకిచ్చిన స్వాతంత్ర్యాన్ని హద్దు లేకుండా వినియోగించటమా? హఠాత్తుగా తను ఆ బిడ్డతో యింటికెళ్ళటమా ? అసంభవం కానీ ఆ తల్లి ముఖంలో యెంత ఆనందం! డాక్టర్ తనమీద యెంత నమ్మకముంచో యీ బాధ్యతను తన కప్పగిస్తోంది ఆమె యిష్టానికి వ్యతిరేకంగా నడవటం తనకు చేతకాదే నిర్మల బిడ్డవైపు చూస్తూ ఆలోచిస్తోంది

డాక్టర్‌శాంత నిర్మల హృదయంలోని అనుమానాలను గ్రహించింది కాబోలు నెమ్మదిగా అంది. పావిత్రమ్మ, రాజారావుగారు సమ్మతించారమ్మా నిర్మలా!"

నిర్మల—ముఖం సిగ్గుతో కుంచించుకుపోయింది కళ్ళలో నీళ్ళుతిరుగుతుంటే "నన్ను క్షమించండి" అన్నట్లు డాక్టర్‌వైపు చూచింది బిడ్డను ప్రేమపూర్వకంగా హృదయానికి హత్తుకుంది

డాక్టర్‌శాంత రాధవైపు చూచింది ఏదో అనుమానం కల్గింది చేయిపట్టుకుని నాడి పరీక్షించింది అలాగే కూచుని నిర్మలతో అంది "నీవు, కొడుకు వెళ్ళండి నిన్ను ఎలిపించిన పని అయిపోయిందమ్మా నిర్మలా !"

నిర్మల రాధవైపు చూచింది "ఊఁ" అంది ఒక్కసారి డాక్టర్ మాట్లాడలేదు నర్స్ నిర్మలను బైటికి నడిపించుకు వెళ్ళి కారెక్కించి యింటికి పంపించి వచ్చింది

రాధ దేహంవైపు చూస్తోంది డాక్టర్‌శాంత. తను అనుకున్న పని నెరవేరింది తన కర్తవ్యం కొనసాగించింది ఇక బాధలేదు

రాధ ఎవరు ? రాధ— పదిసంవత్సరాల్క్రితం తన యింటిపక్క ఉండేది ఆమె, ఆమె తలిదండ్రులు తను కొత్తగా హైదరాబాద్‌కు వచ్చినప్పు డెంతో ఆదరించి కన్నకూతురిలా ప్రేమించేవారు రాధ అప్పటికి చాల చిన్నది పదహారేళ్ళకంతా ఎళ్ళి చేశారు భర్త డాక్టర్‌పనికి చదువుతూ పోయాడు సవతి—తల్లివల్ల అతని కా మరణం సంభవించిందనీ, ఆస్తి అంతా తన బిడ్డలకు రావాలని చేతుడిచేయించి మందుపెట్టిందని అనుకునేవారు అదెంతవరకు నిజమో కాని, అతని మరణానంతరం కోడలికి ఆ ఇంట్లో స్థానం లేకపోయింది అంతటితో ఆగలేదు, అంతా మామగారి సంపాదనవల్ల వచ్చిన ఆస్తి కాబట్టి రాధకు చిల్లిగవ్వకూడ రాలేదు ఆమె యిచ్చినీయ్య లేదు రాధకు తలిదండ్రులు పోయారు అనాధ

అయిపోయింది భర్త పోయినప్పటికి ఆమెకు రెండో నెల మామగారింట్లో పురుడయ్యేదాకైనా ఉండ లేకపోయింది మామ—అత్తగారు రాధను కట్టు గుడ్డలతో కనీసపు ఖర్చులుకూడా లేకుండ తరిమింది కొడుకు మరణానంతరం ఆమె గర్భందాల్చిందన్న కళంకాన్నాపాదించి లోకందృష్టిలో తన తప్పును సమర్థించు కుంది రాధ—మాట వినేవారు లేరు డాక్టర్‌దగ్గర కెళ్ళి పరీక్ష చేయించి నిజం తెలుసు కునేవారు లేరు రాధకు యీలాంటి పరిస్థితిలో డాక్టర్ శాంత జ్ఞాపకానికొచ్చింది రాధకు ఆమె తల్లితో సమానం

వెంటనే టిక్కెట్టు లేకుండానే నిజామాబాద్ నించి హైదరబాద్‌కు వచ్చేసింది డబ్బులు అడు క్కుని డాక్టర్ శాంతకు ఫోన్‌చేసింది ఆమె కారులో వచ్చి టిక్కెట్టు డబ్బులు కట్టి, రాధను తీసు కెళ్ళింది రాధను తనదగ్గర పెట్టుకోలేదు హైదరా బాద్‌లోనే చిన్నయిల్లు అద్దెకు తీసుకుని రాధ నందులోఉంచి సహాయానికొక ముసలమ్మను కుది ర్చింది రాధ బాగోగులు, ఆమెను గూర్చిన విషయా లన్నీ రహస్యంగా ఉంచాలని ఆమె భావం రాధకు పుట్టిన బిడ్డఅయినా సురక్షితంగా ఉండాలని ఆమె కోరింది అందుకే రాధ విషయం ఎవ్వరికి తెలియ నివ్వకుండా కాపాడింది పురిటికి రాధ పరిస్థితి అధ్వా న్నంగా ఉంటే నర్సింగ్‌హోమ్‌కు తీసుకొచ్చింది

రాధ-విషయం బహిర్గతంకాదు ఈ విషయా లన్నీ తెలిసిన వ్యక్తి ఆమెతోఉన్న ముసలమ్మమాత్రమే రాధ—కొడుకు నిర్మల—ఇంట్లో పెరుగుతున్నాడని యెవ్వరుకూడ కనుక్కోలేరు ఎందుకంటే అసలు పేరు రాధకాదు ఆమెపేరు ముంతాజ్ బేగం

నిర్మల కారులో కూచుని బిడ్డను ఒళ్ళోపడుకో బెట్టి ఆలోచిస్తోంది ఎంత ముద్దుగా ఉన్నాడు ? అత్తమ్మ, మామయ్య వారి అంగీకారాన్ని తెలియ జేశారుట ఇక తనకే భయంలేదు బిడ్డను గూర్చిన విషయాలు, యేవీ తను తెలుసుకోనవసరం లేదు అవి తనకక్కర్లేదు బిడ్డ ఆరోగ్యంగా సర్వాం గాలు సలక్షణంగా ఉన్నాడు ఇక తనకే విషయాలు పట్టవు భగవంతుని సృష్టికి మచ్చుతునకలాఉన్న పసిబిడ్డను పసిబిడ్డలా చూచి ప్రేమించాలి— అంతేగాని ఆ బిడ్డను గూర్చి తెలుసుకోవాలన్న కాంక్షతో మనసు వికలం చేసుకుని అవి తెలుసు కున్నాక బిడ్డను త్యజించకూడదు తలిదండ్రులు లేని కొరతనుదీర్చి ఆ పాపడిని పెంచాలి

బిడ్డను ప్రేమతో హృదయానికి హత్తుకుంది అంధకారం ఆవరించిన ఆమె హృదయంలో వెన్నెల కురిసింది బిడ్డను పొదివిపట్టుకుని కారు ఆగగానే యెంతో సంతోషంతో కారు దిగుతుంటే మాలతి చిరునవ్వుతో యెదురెళ్ళి వదినె చేతుల్లోంచి బిడ్డను తీసుకుని మెట్టుమీద కూచుంటూ నవ్వి, "వదినా ! అచ్చు నీలాగే ఉన్నాడు అల్లుడికి యేం పేరు పెడదాము ?" అంది

నిర్మల అత్తగారి రాక గమనించి చిరుగా నవ్వుతూ మౌనం దాల్చింది తనకుతప్ప బిడ్డవిషయం అంద రికీ తెలుసన్నమాట !

"నిజమేనమ్మాయ్ మనవడు నిర్మలలాగానే ఉన్నాడు—తల్లీ స్వర్ణా! ఇడుగో తమ్ముడు ఏం పేరు పెడదామమ్మా"

పాప తమ్మునివైపు ప్రేమతో చూస్తూ చిన్నగా ముద్దుపెట్టి "లాజా— లాజ్ కుమాల్" అంది

పాప పెట్టింపేరు రాజ్‌కుమార్

"బాగుంది పరే రాజ్‌కుమార్— రాజా" అంది బామ్మ

బిడ్డకర్థమైంది కాబోలు మెరపు మెరసినంత సేపు నవ్వాడు

* * *

పాప—స్వర్ణ, బాబు పెరుగుతున్నారు కొడుకులేని వెలితి పోయినట్లుగా ఉంది నిర్మలకు చేతి నిండుగా పని ఉంది తీరికే లేదు


రాజ్‌కుమార్ రాధ—కొడుకని అందరికీ తెలును కాని, ముంతాజ్ బేగమ్ పుత్రుడని ఆ యింట్లో యెవ్వరికీ తెలియదు రాధ జీవితచరిత్ర తెలుసు కోవాలన్న కోర్కె కలిగినా దాన్ని నిర్మల త్రోసిపారేసింది బాబు తన బిడ్డ స్మృతులతో పనిలేదు బాబు—తల్లి సజీవంగా ఉంది

ఆ ఇంట్లో పసిబిడ్డయేడ్పు ప్రతిధ్వనిస్తుంటే ప్రతివారు ఆనందంతో తమ మనఃక్షోభను మర్చి పోయారు

కొన్ని నెలలు సాఫీగా దొర్లిపోయాయి బాబుకు జ్వరంవచ్చింది డాక్టర్ శాంత నిర్మలను చూచేందు కని మదనపల్లి కెళ్ళింది అందుకని బాబును తీసు కుని గవర్నమెంట్—హాస్పిటల్‌కు వెళ్ళింది

అక్కడ పనిచేస్తున్న డాక్టర్‌ను చూడగనే నిర్మలకు చటుక్కున యేదో జ్ఞాపకంవచ్చింది కొంతకాలంక్రితం ఆమెను క్లైక్‌లో చూచింది ఆమె నిర్మలను గుర్తించలేదు మామూలుగా బిడ్డను పరీక్షించి మందు—చీటి వ్రాసిచ్చింది

మందు—సీసా తీసుకుని కారులో వచ్చి కూచుంది. కాని ఆమెలో ఏదో ఆరాటం, అశాంతి యేర్ప



డింది ఏవేవో ప్రశ్నలు తరుముకువస్తున్నాయి వాటి జవాబులకోసం యెంత ప్రయత్నించినా ఆమెకు ఆ జవాబులు దూరంగానే ఉన్నాయి తన జ్ఞానానికి మించిన విషయాలవి తుఫాను రేగి అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలా ఉందామె మనసు ఈ సమస్యలు, ప్రశ్నలు అలల ధాటికి తాళలేని నౌకలా ఆమె హృదయం కొట్టుకుంటోంది

తప్త హృదయంతో ఇల్లు చేరింది డాక్టర్ శాంత రాకకోసం వేయికళ్ళతో ఆశగా ఎదురు చూస్తోంది క్లైన్‌లో— ఆ పంజాబీ స్త్రీ, ఆమె బిడ్డలు, తన మనోవీధిలో స్పష్టంగా మెదులుతున్నారు ఏదో భయం ముంచుకొచ్చి గజ గజ ఒణికిపోయింది తను చూచిన డాక్టర్‌మాటలు యిప్పటికి చెవుల్లో గింగురు మంటున్నాయి

డాక్టర్‌శాంత తెల్లారి దిగినట్లు కబురు తెలిసింది పదిగంటలు దాటాక ఆమెయింటికి బయలు దేరింది

ఆ సమయంలో నిర్మల రాక ఆమె సత్యాశ్చర్య పర్చింది "ఇలా వచ్చావేమ్మా ? అంతా కులాసానా ? రాజా యేమంటున్నాడు ?" అంది మామూలు ధోరణిలో

నిర్మల అంతా బాగున్నారని చెప్పింది కానీ ఆమె వాలకం చూడగానే ఏదో అనుమానంతగిలింది ఏడాదిగా నిర్మలలో ఉన్న చురుకుదనం, కార్యదీక్ష, యెటు పోయాయో అనిపించింది ఆమెకు

మేఘావృతమైన ఆమె ముఖంకేసి చూస్తుండిపోయింది ఏదో భయం డాక్టర్ శాంత నావరించింది తిరిగి నిర్మల పూర్వంలా కాలేదుకదా ! ! ఆమె గుండె గుబగుబలాడింది

నిర్మల ఎదురుగా ఉన్న వేజ్‌కేసి చూస్తూ అంది "మీతో కొన్నివిషయాలు మాట్లాడాలి ఎంతసేపు పడుతుందో నాకోసం కొన్ని గంటలిక్కడే ఉండగలరా ?"

ఆమె ఆలోచించి అంది "తప్పకుండా ఉంటా కానీ ఒకావిడ ప్రసవించబోతోంది ఆ కాన్పు కష్టమైతే నేను వెళ్ళాల్సివస్తుంది అందుకోసం నర్సింగ్‌హోమ్‌లో నా గది కెళ్దాము అక్కడే కూచుని మాట్లాడుకోవచ్చు"

డాక్టర్ ఫ్లాస్కునిండా కాఫీ తీసుకుని నిర్మలతో కలిసి తన గది కెళ్ళింది అక్కడ మంచము, గాడ్రెజ్ సోఫాసెట్, టేబిల్ హీటరు, కొన్ని పాత్రలు, ఫాన్, కుళాయి, సింక్, స్నానాల గది—అంతా చిన్న యిల్లులా ఉంది నిర్మల కా వాతావరణం బాగా నచ్చింది

ఇద్దరూ సోఫాలో కూచున్నారు

"ఇక చెప్పు ఏమిటి విశేషం" అందామె

నిర్మల జాగుసేయక సూటిగా వేసింది ప్రశ్న "కొన్ని వ్యాధులు వంశానుక్రమంగా వస్తాయంటారుకదా ? ఎలా వస్తాయి ? దాన్నుంచి తప్పించుకునే మార్గంలేదా ? మొదటితరంలో కనబడనివి రెండుమూడు తరాలానంతరం కన్పిస్తుంటవి— ఎందుచేత మరి "

డాక్టర్ నిశ్చేష్టితయై తదేకంగా నిర్మలవైపు చూస్తుండిపోయింది. నిర్మల ఆపటంతో ఆమె

బంగారు పంజరం

ఆలోచనల కంతరాయుంగల్గి మెల్లిగా నవ్వింది . "ఆగు—ఆగు బాణాలు వదిలినట్లు అన్ని ప్రశ్నలు వెంటవెంటనే వేస్తున్నావు అందులో మీలాంటివారికి, అంటే వైద్యం, మానవ దేహస్థితి తీరు తెలియనివారికి అర్థంఅయ్యేలా విశదపర్చటం మరీ కష్టం సరేగానీ నిర్మలా ఇప్పుడివన్నీతెలుసుకోవటం దేనికి?" ఆమె నిర్మల కళ్ళల్లోకి సూటిగా చూస్తూ సీరియస్‌గా అడిగింది

నిర్మల మాట్లాడలేదు గుటకలు మింగుతూ కూచుంది

ఫ్రెంచి రాజు లూయీకి జ్యోతిషంమీద మహా పిచ్చి. ఓ జ్యోతిష్కుడు లూయీ రాజుగారి మిత్రుడు ఫలానా రోజున చచ్చిపోతాడని చెప్పాడు. మిత్రుడు చనిపోవటం జరిగింది. జ్యోతిష్కుడే మంత్ర తంత్రాలతో తన మిత్రుణ్ణి చంపాడని లూయీ జ్యోతిష్కుని బంధించాడు.

"ఏమయ్యా! ఇప్పుడు నీ గతేమిటో చెప్పుకో చూద్దాం" అని వెక్కిరించాడు.

"మహారాజా! మీకు మూడు రోజులు ముందుగా నేను చచ్చిపోతాను" అని చెప్పాడు

అంత లూయీ అతణ్ణి వదిలిపెట్టి సౌకర్యాలన్నీ కల్పించాడు

సాంచారమ్మ (నాగలాపురం)

"పాప విషయం తేల్చుకుందామనా ?"

అవునన్నట్లు తలూపింది.

"అంటే— మంచి డాక్టర్లదగ్గరకు తీసుకెళ్ళి పరీక్షచేయించి బిడ్డలో ఏ లోపం లేదని నిర్ధారణ చేసుకోవాలనా ?"

"ఊ" అంది తలయెత్తకుండానే.

డాక్టర్‌ముఖం గంభీరమైంది బొమ ముడిపడింది తలెత్తి గిర్రున తిరుగుతున్న ఫాన్‌కేసి చూస్తుండి పోయింది ఆమె జవాబుకోసం నిర్మల యెదురు చూస్తోంది కానీ డాక్టర్ మాట్లాడలేదు

"ఏం డాక్టర్ మాట్లాడరేం ?" అంది

"ఏం లేదమ్మా ఆ విషయాలింకా డాక్టర్ల దృష్టికి మరుగుపడి ఉన్నాయి"

ఆమె చటుక్కున తలెత్తి కాస్త ముందుకువంగి అంది "అంటే డాక్టర్లు చెప్పలేరా ?"

"స్పష్టమైన వంశచరిత్ర కొన్ని తరాలది తెలియందే నిర్ధారణగా చెప్పటం కష్టం"

"ఎందువల్ల"

"వంశానుక్రమంగూర్చి పరిశోధించే శాస్త్రజ్ఞులింకా తెలుసుకోలేదుగనుక"

"అస లీ శాస్త్రం అంటూ ఒకటుందా ?"

"ఉంది నిర్మలా— దాన్ని జెనెటిక్స్ అంటారు"

"ఓహో మరివారు కొంతైనా తెలిసికొని ఉంటారుగా ?

"సుమారుగా తెలుసుకున్నారు"

నిర్మల చెంపలకు చేతులానిచ్చి తివాసీకేసి చూస్తూ మెల్లిగా—అంది "అసలు పిచ్చిఅంటే యేమిటి ? ఎందుకొస్తుంది ?"

డాక్టర్ గబుక్కున నిర్మలవైపు పూర్తిగా తిరిగింది నిర్మల కళ్ళు వాల్చేసింది కానీ డాక్టర్ ఆమె బాధను గ్రహించగల్గింది నిర్మలవీపు నెమ్మదిగా చరుస్తూ అంది "శరీరానికి వ్యాధులు వచ్చి జబ్బు పడినట్లే మనసుకూడ జబ్బు పడ్తుందమ్మా నిర్మలా— అంటే 'మెంటల్ యిల్‌నెస్' అన్నమాట వైద్యవృత్తిలో ఉన్నవారు పిచ్చివాళ్ళను 'మాడ్' అనరు తెలుసా? పూర్వకాలం పిచ్చివాళ్ళను గొలుసులతోకట్టి బంధించి క్రూర మృగాలను చూచినలా చూచేవారు కానీ 18వ శతాబ్దిలో ఫిలిప్పీపినెల్ అనే ఫ్రెంచి గణిత శాస్త్రజ్ఞుడు, వైద్యుడు వాళ్ళని బంధవిముక్తులుగా జేసి వ్యాధిగ్రస్తులకు చికిత్సచేసినలా వీరికి కూడ తగిన చికిత్స చేశాడు ఆ పిచ్చివాళ్ళు కొంతవరకు బాగయ్యారు ఆతని చికిత్సా విధానాన్ని అనుసరించి ప్రస్తుతపు చికిత్స చేస్తున్నారు

"ఎందుకొస్తుందా?— కొంతవరకు వంశపారంపర్యంగా వచ్చినా రావచ్చు, లేదా పరిసరాలనుబట్టి కూడ కానీ యెంతవరకిది పైవారినుంచి సంతానానికొస్తుందో తెలీదు కొన్నిసందర్భాలల్లో మరుగుపడిపోయిన కొన్ని తరాలుగా అలాఉన్న 'జీన్' గబుక్కున బహిర్గతం కావచ్చు తల్లిదండ్రులిద్దరికీ ఉంటే బిడ్డలందరికీ రావచ్చు పుట్టుక సమయంలో యేదైన గాయంతగిల్తే, మెదడుకు జబ్బుచేస్తే, తలలో నీరువస్తే వ్యాధివస్తే, సృష్టిలోనే మెదడుపైన ఉండే సన్నటిపొర సరిగా లేకపోతే, మెదడు తక్కువగా ఉంటే ఈ వ్యాధి— అంటే పిచ్చివస్తుంది"

నిర్మల తను క్లైన్‌లో చూచిన ఆ పంజాబీ కుటుంబాన్ని గూర్చి అంతా పూసగ్రుచ్చినట్లు చెప్పింది డాక్టర్‌శాంత శ్రద్ధగా విన్నాక అంది "ఆ పిల్ల విషయంలోకూడ అంతేనమ్మా— ఒక తరంలో లేనివి, లేక కొన్నితరాలలో కనబడని అవలక్షణాలు ఈ బిడ్డల్లో బైటపడినై"

నిర్మల సాలోచనగా అంది "ఇంకో బిడ్డ పుట్టినా అలాగే ఉంటాడా ?"

"చెప్పలేము పుట్టవచ్చు— పుట్టకపోవచ్చు ఫరవాలేదుగానీ, పుడితేనో !"

మళ్ళీ నిశ్శబ్దం ఎవ్వరూ మాట్లాడటంలేదు నిర్మల హృదయంలోంచి ఒకప్రశ్న పొడుచుకు

వస్తుంది ఆమె అడగాలి అందుకోసమే యింత నాంది జరిపింది ఆ జవాబు యేలాంటిదో— నవనాడులు బిగుసుకుపోయాయి గుటకలు మ్రింగింది అతి ప్రయత్నంతో అంది "మా సంతానానికి వచ్చే అవకాశం యెంత ఉంది డాక్టర్"

ఆమె నిర్మలవైపు చూడలేదు అనవసరంగానే లేచి ఫేన్ వేసి వచ్చి కూచుంది

"నిర్మలా చెప్పా కదూ ? దీనికి జవాబు చెప్పటం దుస్సాధ్యం గణితశాస్త్రరీత్యా కొంతవరకు అంచనావేయటానికి వీలుంది గానీ నిర్ధారణగా చెప్పటం కష్టతరం ఇదంతా యెలాఉంటుందంటే ఒక నాణేన్ని యెగరేశామనుకో అది రాజుగా గాని, అచ్చుగా గాని పడుతుంది అదేనాణేన్ని పదిసార్లు ఎగరేస్తే 5 సార్లు రాజుగా, 5 సార్లు అచ్చుగా పడొచ్చని అంచనా వేస్తాం అంటే సరిగా పుట్టవచ్చని అంచనావేస్తాం కానీ పదిసార్లు రాజు పడినా, పదిసార్లు అచ్చుపడినా పడొచ్చు కానీ అటువంటి అవకాశం కొద్దిమాత్రమే అలాగే నాణేలెక్కువయ్యేకొద్దీ రాజు, అచ్చులు పడే అవకాశాలు మారుతుంటాయి అన్నీ రాజులుగాను, అన్నీ అచ్చులుగాను పడలేవుగదా పడొచ్చుకూడా ఎవరికి తెలుసు ? అలాగే జీన్స్‌అన్నీ అసంఖ్యాకములు గనుక ఏవిధంగా బిడ్డలో తల్లిదండ్రులనుంచివచ్చిన లక్షణాలు రూపొందుతాయో చెప్పలేము వేలాది జీన్స్ అనే నాణేలు రాజులుగా పడి మంచి లక్షణాల నివ్వవచ్చు, లేదా అచ్చులుగా పడి అవలక్షణాల నివ్వవచ్చు ఇది మన విజ్ఞానానికి దుస్సాధ్యమైన విషయం ఒక్కొక్క బిడ్డలో యీ జరగలేదుఅనేవి జరుగుతై అప్పుడు బిడ్డ ఇలా తయారవుతాడు అన్నట్టు ఆ డాక్టర్ ఏదో సలహా ఇచ్చిందన్నావుకదూ ? ఇవి మనకు తెలియని అజ్ఞాతమైన విషయాలు బిడ్డ తీరా పుట్టాక అవలక్షణాలు కల్గిఉంటే బిడ్డకు తలిదండ్రులకు కష్టం అందుకని ముందుగానే అట్టి విషమ పరిస్థితిని వీలైతే ఆపటం మంచిది"

నిర్మలకు చటుక్కున యేదో జ్ఞాపకంవచ్చింది

"డాక్టర్—ఆరోజు నాకు అబార్షన్ అయితే తప్పడిగారు—నిర్మలా యిది నీవు కోరితెచ్చుకున్నావా అని— ఇందుకేనా ?"

"ఔనమ్మా— వైద్యులు తలిదండ్రులు, బిడ్డల మేలు కోరి సమయోచితంగా సలహా ఇస్తారు కానీ తప్పనిసరిగా ఇది-చేయవలసినదని శాసించరు ఆ బాగోగులు సర్వసాధారణంగా సలహా పొందేవారి యిష్టాయిష్టాలకు వదిలేస్తారు సలహా పొందిన వారు వైద్యసలహాను పాటిస్తే మంచిది— అని మాత్రం విశ్వసనీయంగా చెప్పగలను ఆ తర్వాత వారిష్టం"

నిర్మల కళ్ళు పెద్దవిచేసి డాక్టర్‌వైపు తిన్నగా చూస్తూ అంది "అంటే మీ అభిప్రాయం "

"ఔను నిర్మలా! ఏ విషయంలో నా అభిప్రాయమదే నీ ఇష్టం"

కొంతసేపు తర్వాత నిర్మల వెళ్ళిపోయింది

(సశేషం)

అ లు క ల చి లు క

కోడూరి ఆంజనేయులు

ఓహోహో మామయ్యా-వగల మామయ్యా
చాలు నీ సరసాలు - చాలు పోవయ్యా
పదిమందిలో నేను - పరువుగా వుంటేను
మొగరుగా నువ్వొచ్చి - యేమిటో కల్పించి
నువ్వు నవ్వేస్తావు - నన్ను నవ్విస్తావు
ఓహోహో మామయ్య

జొన్నసంకటిపైన - గోంగూరపచ్చడిని
అచ్చంగ మొన్నతో - ఆరగిస్తుంటేను
పొత్తో స్తనంటావు - తినిపిస్తనంటావు
ఓహోహో మామయ్య

పసు మొగులుమెల్లి - పొలములోబతుతుంటె
గట్టిగా చెయిబట్టి - బుగ్గపై చిటికొట్టి
ప్రేమ వినిపిస్తావు - నన్ను బాధిస్తావు
ఓహోహో మామయ్య

ప్రేమలకు మంగిదని - దూరంగ నేనుంటే
పద్దుగా నా మీగ - హద్దుగా సరిచూచి
అద్దాన నా రూపు ముద్దెట్టుకుంటావు
ఓహోహో మామయ్య

నీ గిలిపి చేష్టలకు నీ పొదుపు మాటలకు
చిగుకోపమున నేను చురచురా చూచితే
మూతి సొట్టంటావు - ముక్కు లేదంటావు
గుంతకండ్లంటావు - గూనిమెడలంటావు
ఓహోహో మామయ్యా - వగల మామయ్యా
చాలు నీ సరసాలు - చాలు పోవయ్యా!



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1 25న పైలకు మాత్రము వి పి గా పంపగలము (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము వివరములు మా పూచీపైన పంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt Dev Dutt Shastri, Raj Jyothishi (W P) JULLUNDUR CITY



ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా?

ఆల్బో-సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు
సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను
వైజ్ఞానికంగాను బలపరచును

టీ, కాఫీ పాలు, గంజి, పళ్ల రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతైన రుచిగలది అల్బో సాంగ్ శిశువులకు, ఎదిగే పిల్లలకు చంటి బిడ్డ తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి వృద్ధులకు బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తులై కోలుకుంటున్న వారికి దివ్యమైనబలవర్ధక ఆహారము.



పౌడర్‌గాను, బిళ్లలుగాను దొరుకు చున్నది.

జె అండ్ జె. డిషేన్
హైదరాబాద్

సాంబం కథ

20-వ పేజీ తరువాయి

"ఏంరోయి బాగున్నావా ?" అనడిగాను

"ఆ" అంటాడేమో అనుకున్నా మామూలుగా, కానీ వినిపించిందేమిటంటే "సా రీ గా మా"

ఉలిక్కిపడ్డా నొక్కసారి

"పా దా నీ సా" అని పాడటం మొదలు పెట్టాడు కళ్లు మూసుకుని నోరు తెరిచి

నాకు దాహం వేసింది

"నీకు నామీద కోపం వస్తే తిట్టు, లేకపోతే కొట్టు, అంతేకాని పాట మాత్రం పాడొద్దురా" అని కాళ్లా వేళ్లా పడి బ్రతిమాలాను

లాభం లేకపోయింది

"సానిదాపామాగారిసా " అంటూ మెట్లు దిగడం మొదలుపెట్టాడు

నాకేదో అనుమానం వచ్చింది అందుకనే అడిగాను "ఇంతవరకూ బాగానే ఉన్నావుకదురా ? ఇంతలోనే "

నా నోరు మూసేసి వాడి స్వంత నోరు మూడంగుళాల వ్యాసార్థంలో తెరచి 'ఆ '' అని రాగం మొదలుపెట్టాడు

ఏంచెయ్యాలో తోచక "గాడిద లొస్తాయేమోనని" అన్నాను పాత విట్టు పైకి తీస్తూ

"నేనే గాడిద ఎందుకు" అన్నాడు నాకేసి చూసి (తను మహా కొత్త విట్టు వేసినట్టు)

నవ్వకపోతే చిన్నబుచ్చుకుంటాడని లాంఛనంగా నవ్వాను

దాంతో వాడు మరీ రెచ్చిపోయాడు

"సరిగమపదనిస, సనిదపమగరిస" అని వెనక్కీ ముందుకీ ఊగిపోడం మొదలుపెట్టాడు

నాకు కళ్లు తిరిగాయి కాసిని మంచినీళ్లు తాగాను కొంచెం గుణమిచ్చింది

"ఎందుకురా నన్ను బాధపెడతావు అసలు సంగతి ఏమిటి ?" అనడిగాను ఏలాగో ఓలాగ ధైర్యం చేసుకుని

"సనిదపమ, నిసదపమ, దపమ దపమ, పదమ "

"ఎవర్నైనా ప్రేమించావా ? ఏమిటి నీ బాధ?" అనడిగేశాను

"పదమ, పదమ, పదమ " అని గాడిపడిన గ్రామఫోను రికార్డులా పాట సాగించాడు

"ఎవర్ని పద్మనా ?" అనడిగాను గత ఎదు వారాలుగా వాడి హృదయ వాతావరణం తెలుసు కాబట్టి

"పద కాదు" అని నాలిక్కరుచుకుని "అల వాటులో పొరపాటుయింది పద్మని కదు మరో కాంతాన్ని" అని గబుక్కుని ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలాగ కిటికీలోంచి పక్కింట్లోకి చూడ్డం మొదలుపెట్టాడు

ఇంతట్లో పక్కింట్లోంచి హార్మనీ వాయిద్యం మొదలయ్యింది

సాంబం నా చెయ్యి పుచ్చుకుని గట్టిగా నొక్కేశాడు ఆవేశంలో

"ఆ అమ్మాయే మనోరకాంతం ! ! !" అన్నాడు హాటల్లో అరువు పెట్టినంత ఆనందంతో

జాలిగా "ఆవ్" అన్నాను.

"సారిగామా" అని అక్కడ్నించి హార్మణితో కక్షి చెయ్యబడ్డ గాత్రం ఆరంభమైంది

నాకు ఉన్నట్టుండి 'చెవుడు' వచ్చినా బాగుండు నిపించింది

నేను పారిపోదా మనుకున్నా, కానీ నా చెయ్యి వాడి చేతిలో ఉండిపోయింది

"స్స (రి గ్గ మ్మ ప్ప ద్ద న్ని స్స " అని స్వంతంగా సంగీత సాహసం చెయ్య నారంభించాడు

కాస్సేపటికి వాడే కోలుకున్నాడు

కోలుకున్నట్టు దాఖలాగా కాబోలు "సస రిరి గగ మమ పప దద నిని సస" అన్నాడు

ఆవేశంలో 'నత్తి' వచ్చిందేమో అనుకున్నాను

"కాదు ఇవి జంట స్వరాలు నేనూ నా నూరే కాంతం కంబైన్డుగా కలిసి జంటగా పాడుకుంటాం' అన్నాడు

"ఈ నూరేకాంతావ్వా, నువ్వు ప్రేమించావు" అనడిగాను తాపీగా

"మరే ! నా హృదయంలో ప్రేమ చిక్కగా తోడుకొంది" అన్నాడు నూరేకాంతం సంగీతంలో సోలిపోతూ

"అయితే నువ్వెందుకు, సంగీత పరిశ్రమ చెయ్యడం" అనడిగాను భయపడుతూనే

"అందుకనే నేను నేర్చుకుంటున్నా ! ఆ అమ్మాయి సంగీతం అంటే చెవి కోసుకుంటుందట" అన్నాడు నిండు హృదయంతొ ఆవకాయ జాడీలా మొహం పెట్టి

"కానీ, నీ సంగీతం ఎంటే పీక లెగ్గోసుకుంటుం దేమో !" అని సందేహం వెలిబుచ్చాను

నా మాటలు విననట్టు ఇంకా ఆవకాయ జాడీ మొహంతోనే ఉన్నాడు

"నేను మంచి సంగీత విద్వాంసుణ్ణయిపోతేనా నూరేకాంతం నన్ను అప్పుడు చచ్చినట్టు ప్రేమి స్తుంది" అని వాడు పైకి అనేశాడు అనుకో కుండానే

అష్టగ్రహకూటమి తాలూకు ప్రళయం అప్పుడు రానందుకు, సర్పితో సహా త్వరలో వస్తోం దనుకోడానికి ఇదో తోకచుక్కలాగ కన్పిం చింది నాకు

"అవును నేనుకూడ సుగ్రీవుడిగారి దగ్గరే సంగీతం నేర్చుకుంటా" అన్నాడు ఒక్కసారి ఎగిరి గంతేసి

"ఎవరా సుగ్రీవుడు ? ఏవా కథ ?" అని నేను అడిగేలోపునే చెప్పేశాడు ఆయన 'నూరేకాంతానికి సారంచెప్పే సంగీతం మాష్టారని'

ఆలశ్యంచేస్తే వర్జ్యం వస్తుందని అర్జం టుగా బయల్దేరి రూముకి తాళం నొక్కేశాడు నన్ను లోపల పెట్టేసి

"బాబోయ్ !బాబోయ్ !" అని కాసేపు బ్రతి మాలాక తిరిగొచ్చి తాళం తియ్యబోయాడు కానీ తాళంచెవి రూములోనే ఉందట

హోలిలన్న నన్ను వెదికిమ్మన్నాడు నాద బ్రహ్మ ఫొటో వెనకాల ఉంటే తీసి ఇచ్చాను కిటికీలోంచి

అయినా తాళం తియ్యడానికి చాలా కష్ట పడ్డాడు మొత్తానికి ఎలాగో తీశాడు.

నాకు విసుగేసి "సంతాళంతా ఇది ?" అని కొప్పడ్డాను

"ఇది ఆదితాళం" అన్నాడు పరధ్యాన్నంగా

నాకు వళ్ళుమండి ఇంటికొచ్చేశా

మర్నాడు హీయంత్రం సాంబం నా దగ్గరికి వచ్చాడు వాడ్ని చూడగానే ఆశ్చర్యపోక తప్పలేదు వేషం పూర్తిగా మార్చేశాడు ఖద్దరు చొక్కా వేసుకుని ఎంచ కట్టుకున్నాడు దిష్టి తగల కుండా కాబోలు బొట్టు కూడా పెట్టుకున్నాడు

నాకు సిగ్గేసి తలుపులు మూసేశాను "ఎవ రైనా చూస్తే నవ్విపోతారని" నచ్చచెప్పాను

లాభం లేకపోయింది

"కావలిస్తే నా బట్ట లిస్తాను ఆ వేషం తీసెయ్యి" మని బ్రతిమాలాను

ఆఖరికి బాధగా బరువుగా "సాంబం" అన్నాను

"ఇకమీదట నా పేరు బాలసాంబం హ ! హ !" అని తాళయుక్తంగా నవ్వాడు

"బాలమురళి, బాలసుబ్రహ్మణ్యంల్లాగ ఒకా నొకరోజు ఈ బాలసాంబం కూడ గొప్ప పాటగా డయిపోతాడు కాని బట్టలు మార్చుకోమ్మా చిట్టి వెధవా" అని చివాట్లేసి బుజ్జగించాను

"మాటిమాటికి నన్నిలా అంటే వెళ్లిపోతా"నని బెదిరించాడు

ఏంచెయ్యాలో తోచలేదు

"ఇంతకీ నేను ఎలా ఉన్నాను ?" అనడిగాడ తమాషాగా ఫోజుపెట్టి

"తుంబురుడి పోలికలు కనిపిస్తున్నాయి తప్ప కుండా గొప్పవాడి వవుతావు" అని మెచ్చుకున్నాను పోనీ అలాగ అంటే అయినా బట్టలు మార్చు కుంటాడని

అంతరార్థం తెలియక అవును కాబో లను కున్నాడు

"తాన్‌సేన్ సినిమాకి తీసుకెళ్తా రా" అన్నాడు ఐస్ అయిపోయి

సరే అన్నాను వెళ్లాం

గుర్రు పెట్టడం మొదలుపెట్టాడు నన్ను నిద్రపోనియ్యకుండా

సినిమా ఐపోయింది

"ఇప్పుడు మళ్ళీ అంత దూరం ఎందుకు? మా రూంలో పడుకుందువుగాని రా" అని వాళ్ల రూంకి లాక్కుపోయాడు

ఎంకలో, నల్లులో తెలియలేదు కాని నాకు నిద్ర పట్టలేదు.

ఇంతలో ఎక్కడో కోళ్ళు 'కొక్కొరోకో' అన్నాయి

సాంబం ఉలిక్కిపడి లేచాడు ఎప్పుడూ లేంది లంక పుగాకు చుట్ట వెలిగించాడు నాకు నోట మాట రాలేదు అలాగే ఉండిపోయాను

మొహం కడుక్కొచ్చి, పాలల్లో మిరియాల పొడి కాబోలు కలుపుకుని జలపాతంలాగి చప్పుడు చేస్తూ తాగేశాడు

గట్టిగా ఊపిరి పీల్చాడు యోగాభ్యాసం చేస్తు న్నాడేమో అనుకున్నాను

"ఓం" అని ఓంకారం మొదలుపెట్టాడు సైరన్‌లాగ.

"హిస్ మాస్టర్స్ వాయిస్"

H. M V.

క్రొత్తమోడలు రేడియోలు
పనిచేయుటలోను, శ్రావ్యములోను
శ్రేష్ఠమైనవి

"లిటిల్ నిప్పర్" AC/DC
మోడలు-5270 ధర రు 250/-


"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"
మోడలు-5760 ధర రు 350/-

"8 ట్రాన్సిస్టర్ - ఫైర్‌బర్డ్"
మోడలు-5761 ధర రు 475/-

(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)

అనేకరకాల రేడియోలు, స్పేర్‌పార్ట్సులభించును

మాధవ & కో,
పార్కురోడ్. విజయవాడ-1



కీళ్ల వాతము వాతపునొప్పులు
కండరపు పట్లూ అంటివి
దూరంగా కలిగే బాధలకు
స్లోఅన్స్ లినిమెంట్ ఉపయో
గించండి స్లోఅన్స్ మీ నొప్పు
లను తక్షణం దూరంచేస్తుంది.

వార్నర్ లాంబర్ట్
ఫార్మస్యూటికల్ కంపెని
(మితబాధ్యతలతో యు ఎస్ ఎ లో స్థాపితము)

TEL

కార్మికులు లేచి చెమట తుడుస్తూ యజమా నుల కర్కశ ఇనప హస్తాల్లో నలిగిపోడానికి మందలు మందలుగా వెళ్ళిపోయారు

ఎదురింట్లో చంటిపిల్లాడు 'కేర్' మన్నాడు హనుమాయమ్మగారు మనవడికి విభూది రాశారు

ఇంటివాళ్ల బామ్మగారు ఆంజనేయ దండకం చదువుకుంది

సాంబం శాంతించాడు ఓంకారం పూర్త యింది

జోగులమ్మగారు "హమ్మయ్య" అనే కాకుండా ఎందుకైనా మంచిది తెల్లారాక అల్లప్పచ్చడి చెయ్యాలి" అని కూడ అనుకున్నారు

రాగాలాపన ప్రారంభించాడు సాంబం

జనన మరణ రిజిస్ట్రారుగారి ఆఫీసులో పని చేస్తున్న వరాహ నరసింహమూర్తి వెనక వీధిలో కాపుర ముంటున్నా కూడా, నిద్రలేచి పని తగిలిం దనుకున్నాడు

సాంబం మాత్రం సంగీతం మానలేదు చుట్టు పక్కల వాళ్లంతా లేచిపోయారు కిటికీల్లోంచి ఇటువక్క చూడ్డం మొదలుపెట్టారు

సూర్యుడికి కూడ సరదావేసి ఆకాశంలోకి లేచి వచ్చాడు

సూర్యభగవానుడికి నమస్కరించి, సుగ్రీవుడి గారి బొమ్మ కళ్ల కద్దుకుని, సంగీత సాధనా సమాధిలోంచి లేచాడు సాంబం

కానీ నేను అప్పటికే స్పృహతప్పి పడిపోయి నట్టు జ్ఞాపకం

ఇంతలో "ఈవాళ నాకు సుదినం" అన్నాడు సాంబం

ప్రాణంమీద తీపికొద్దీ "అవును మరే!" అని ఒప్పేసుకున్నాను లేకపోతే మళ్లీ పాడతాడని భయం కూడ వేసింది

"సాయంత్రం మా గురువుగారి గానకచేరీ ఉంది తప్పక వెళ్దాం" అన్నాడు

తప్పించుకోడానికి వీల్లేకపోతే కనీసం ఆత్మ హత్య అయినా చేసుకుందామనే నిర్ణయాని కొచ్చాను

అయినా ఫలితం శూన్యం సాంబం వచ్చి నన్ను లాక్కుపోయాడు

మేం వెళ్లేసరికి కచేరీ మొదలు అవుతూఉంది

ప్రక్క వాయిద్యగాళ్ళు శ్రుతులు సరిచేసు కుంటున్నారు "హే హే హ్హా హ్హా" అని సుగ్రీ వుడుగారు గొంతు సవరించుకున్నారు ఉన్నట్టుండి అందరూ ఉలిక్కిపడేలాగ "వాతాపి గణపతిం భజే" మొదలుపెట్టారు ప్రక్కవాయిద్యాలు అందు కున్నాయి

మధ్యలో రాగాలాపన చేస్తూ మొగ్గ లేసినంత పని చేశారు సుగ్రీవుడుగారు ప్రక్క వాద్యాలు వీలైనంత దోహదం చేసాయి

కానీ ఆయన చంటి పిల్లాడిలాగ గుక్క పట్టే శాడు రాగాలాపన కొనసాగిస్తూ

సకల ప్రాణులూ స్తంభించిపోయాయి కాస్సేప టికి ఆయనకి అందరిమీద జాలి వేసింది

రాగాలాపన మానేసి "తదరిన " అని మొదలు పెట్టారు తరువాత ఆయనకే వినుగే

సాంబం కథ

సింది కాబోలు ప్లేటు మార్చేశాడు

ముందు కూర్చున్న మొదలియార్‌గారు 'వహ్వా' "సెభాష్" అని ఏరువగా మెచ్చుకున్నారు

"మనసు నిలువ శక్తిలేకపోతే" అని మరో కీర్తన మొదలుపెట్టిన సుగ్రీవుడు గారు, మరో చరణంలో—

"సొమిదమ్మ సొగసుకాంద్ర కోరితే!
సోమయాజి స్వర్గార్హు డెట్లేను ?
సొమిదమ్మ
దని దద నీని దసరి దద నిని"

అని స్వరాలు వేస్తూ ఉక్కిరిబిక్కిరి అయి పోయారు

ఆయన అవస్థ చూడలేక ప్రక్కనే కూర్చుని తంబూరా శ్రుతి వేస్తున్న సూరేకాంతం కళ్లు మూసుకుంది

బందరు బజార్లో ఓ వ్యక్తి ఏవో అభ్యంతరకరమైన కాయి తాలు పంచిపెడ్తున్నాడని పోలీసు పట్టుకొన్నాడు. తీరా చూస్తే అవి తెల్ల కాగితాలు.

"ఏమిటిదంతా" దబాయిస్తూ అడిగాడు పోలీసు

"నీకు తెలియక పోయినా ప్రజలందరికీ తెలుసులే ఇదే మిటో" తెల్ల కాగితాలు చూపిస్తూ చిరునవ్వు నవ్వా డా వ్యక్తి

కుటుంబరావు, (కూనవపూడి)

తన్మయత్వంలో తనుగూడ అలాగే చెయ్యా లనుకుని సాంబం కూడ కళ్లు మూసుకున్నాడు

తర్వాత సుగ్రీవుడుగారు పంచరత్నాలు, నవ గ్రహకీర్తన పాడి ఆయాసపడుతూ స్టేజి అంతా దున్నేశారు ఆయన చమటోడ్చి అంత కష్టపడి నందుకు జనం చప్పట్లు కొట్టేశారు

నట్టి సగ్గాలులేక సుగ్రీవుడుగారు "ఎన్నగాను రామభజన" అని రాగం, తానం, పల్లవిలో రాగం దగ్గర కొచ్చారు

అప్పటిదాక పక్కలాగ కాచుక్కూర్చున్న ఫిడేలు ఆసామీ వెంటనే తన అక్కసు అంతా వెళ్లబుచ్చు కున్నాడు

"జనం మెచ్చుకునేలోపులో సుగ్రీవుడుగారు "తోం! తోం తత్తాన, తోం తత్తాన, తోంతదాన, అనంత తోం అనంతదోం" అని తోసుడం మొదలు పెట్టారు

పల్లవి స్వరాలు అయ్యేసరికి ఆయన జరిగి జరిగి స్టేజి అంచు మీదకి వచ్చేసి గరిమనాభి అటూ ఇటూ కాకుండా ఉండబట్టి అంచునే అలాగ ఉండి పోయారు

మృదంగం వాయించే పొట్టి సంతులుగారు తని కసి తీర్చుకోడం ప్రారంభించాడు ముక్తాయింపు అదురుకి గోడమీద పిల్లి వాటంలా ఉన్న సుగ్రీ వుడుగారు కింద పడిపోయారు

అంతా కలిసి లేవదీశారు అయినా ఆయన నిరుత్సాహ పడకుండా "చక్కని రాజమార్గ ముండగా" అని మరో కీర్తన మొదలుపెట్టారు ఉండబట్టలేని శ్రోతలు ఇదే సందనుకుని పారి పోయారు తరువాత సుగ్రీవుడుగారు ఒక జావళీ, ఇంకొక అష్టపది పాడి "ఇంతేనా ఇంకా కావు కోండి" అన్నట్టు మధ్యమావతిరాగం అందు కున్నారు కానీ ఆయన శరీరం ఇంక సహకరించ లేక సమ్మె చెయ్య నారంభించింది

కొన ఊపిరితో "పవమాన సుతుడు పట్టు, పాదార విందములకు, నీనామ రూపములకు నిత్య జయ మంగళం" అని మంగళం పట్టేసి బోర్లా పడిపోయారు సుగ్రీవుడుగారు సాంబం కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు

కచేరీ కంచికి మేం ఇంటికి వచ్చేశాం

అమ్మాయి మాత్రం కచేరీ హడావిడి చూసి జడుసుకుంది జ్వరం కూడ వచ్చిందట సుగ్రీవుడు గారికి, ఆయన సంగీతానికి నమస్కారం పెట్టేసి, సత్యం తీసుకుంది

మర్నాటి నుంచి శాస్త్రీయ సంగీతం వదిలేసి లలిత సంగీతం అభ్యసించడం ఆరంభించింది నేను మావాడి దగ్గర కెళ్లేసరికి "సాగుమా హో నీలి మేఘమా " అని పాట ప్రారంభం అయింది ప్రక్క ఇంట్లోంచి అప్పుడప్పుడు శ్రుతి విడిచి సాము చేసినా మొత్తానికి సాఫీగానే సాగిపోయింది

"లలిత సంగీతానికీ జై !!!!" అన్నాడు సాంబం గట్టిగా ఆనంద్ దగ్గరికి పరిగెట్టుకెళ్లి లాల్చీ, పైజమా అరువు తెచ్చుకున్నాడు

జుట్టంతా పైకి దువ్వేసాడు బుర్రని భూమికి నరీ తొంభై డిగ్రీలలో కాకుండా కొంచెం అటూ యిటూ చేస్తూ వీలయినప్పుడు చిర్నవ్వు నవ్వుతూ అప్పుడప్పుడు చేతు లాడిస్తూ మాట్లాడ్డం మొదలు పెట్టాడు

"నీలాల నింగిపై చందమామా " అని పాట మొదలుపెట్టాడు కానీ నరసకుదరలేదు పాత వరస మరీ బొత్తిగా పోలిక పట్టలేనంతగా మారి పోయింది ఆవేశపడడం మానేసి ఆలోచించాడు

హాస్పటల్ దగ్గరున్న డాక్టరు డిక్కీగారి దగ్గ రికి పరిగెత్తాడు (ఆయనకి లలిత సంగీతంలో అబ్బో! చాలా పేరుందిట)

పరిస్థితి అంతా అరటిపండు ఒలిచినట్టుగా దాఖలు చేసుకున్నాడు

అనుగ్రహించకపోతే ఆత్మహత్య చేసుకుంటా నన్నాడు తనకి లలితసంగీతం నేర్పి తద్వారా దేశా నికి సేవ చెయ్యమని ఇదయ్యాడు

ఆయన చెప్పిన ప్రకారం చినవాల్తేరుకి వెళ్లి అక్కడ ఉన్న 'చందు' అనే భావకవి దగ్గరకెళ్లి పాట ఒకటి రాయించుకొచ్చాడు సాంబం

సాయంత్రం అయ్యేసరికి ఆ పాటని ట్యూన్‌చేసి ఇచ్చారు డాక్టరు డిక్కీ

"సుందరీ నా సురేఖా !
విన్నైను నా డెల్లవ్
హృదిలోన ఆ నల్లవ్
నా యెదయే మందిరమూ ... . మూ . .
నీ వేనా దేవతవూ   వూ . వూ .
నేనే నీ భక్తుడను   ను   ను .
చేసెద నీ భ   జ   న   "

అని పాడి వినిపించాడు సాంబం వెంటనే డాక్టరు డిక్కీ సాంబానికి దండంపెట్టి 'నన్నూ, నా సంగీతాన్ని చిత్రహింస చెయ్యకు నీకు పుణ్యం ఉంటుంది కావలిస్తే నా పుట్టబోయే అబ్బాయికి నీపేరు పెట్టుగుంటాను నన్నిలా వదిలెయ్యి" అని విలపించి మొత్తానికి సాంబం గుండె కరిగించి పాడ వని ఒప్పించారు

"చ చ" అనుకుని రూంకి వచ్చాడు సాంబం అయినా "సుందరీ—సురేఖా" పాట ఇంకా వాడి చెవులో మారు మ్రోగుతూనే ఉంది

"నేనే నీ భక్తుడను
చేసెద నీ భజన "

"అవును ! భజన ! కవాలి ! కవాలి ! కావాలి!" అని హఠాత్తుగా శివాలయానికి పరిగెత్తాడు

అక్కడ "హ్యాపీ భజన మండలి" వాళ్ళు కూర్చుని భజన చేసుకుంటున్నారు

అదేదో సినిమా వరసలో "ఓ దేవా దీనులను కావరావా" అని పాడుతున్నాడు వాళ్ళ గురువు బీడీ కాల్చుకుంటూ భక్తులంతా అందుకున్నారు

చరణానికీ, చరణానికీ మధ్యలో హార్మణీ అతను నాగిన్ మ్యూజిక్ వాయించేశాడు నేనూ ఉన్నా నన్నట్టు డోలక్‌వాడు 'ధన్ ధన్' లాడించాడ

సాంబం భజనలో తీసమయ్యే లోపులో భజన అయిపోయింది బీడీ గురువుని తనకి కూడ పాడటం నేర్పమన్నాడు కొత్త బీడీల కట్ట ఒకటి కొనిచ్చి

"సరే రేపు రా" అన్నాడు బీడీ గురువు కొత్త బీడీ వెలిగించి

మర్నాడు బయల్దేరాడు సాంబం శవం ఎదురయింది శకునంగా "భళే భళే !!" అనుకున్నాడు శవం తీసుకుపోయే సమూహంలో ముందు నుంచుని నిన్నటి బీడీ గురువు భజన బృందం భజన చేస్తున్నారు (కొంచెం నిషాలో కూడ ఉన్నట్టున్నాయి వాలకాలు చూస్తే)

మళ్ళీ రెండోసారిగా "ఛ ఛ" అనుకున్నాడు సాంబం తిన్నగా స్టేషన్ దగ్గర కెళ్ళాడు అక్కడ ఒక గుడ్డివాడు డాల్డా డబ్బామీద తబలా వాయించుకుంటూ పాడుకుంటున్నాడు

తన్మయత చెందిన సాంబం "సంగీతం గొప్పది" అనుకుని రూంకి వచ్చేశాడు

గాయపడిన అతని హృదయానికి సాయపడడానికి కాబోలు పక్కింట్లో హార్మణీ 'కీ' యంది

"రావోయి చందమామ   "

సాంబం చెవుల తుప్పు రాలిపోయింది అతని హృదయగాయం పోయింది పర్యవసానంగా పది డజన్ల సినిమా పాటల పుస్తకాలు పట్టుకొచ్చాడు, సినిమా సంగీత సాధకం మొదలుపెట్టాడు

రెండు మూడు పాటలు మ్యూజిక్‌తో సహితం నేర్చుకున్నాడు అయినా వాడి హృదయంలో సంగీత పిపాస సశేషంగానే ఉండిపోయింది పెళ్లిళ్ల దగ్గరా, పందిళ్ల దగ్గరా మైక్‌లో వేసే పాటల నిమిత్తం వీధులన్నీ తిరగడం మొదలుపెట్టాడు పావలా, అర్థణాతో అయినా సరే ప్రతి సినిమాకివెళ్లి ప్రతి పాటతో కలిసి పాడటం నేర్చుకున్నాడు

నూరేకాంతాన్ని ప్రేమించడం మొదలుపెట్టిన రోజున అతను ప్రణయచిహ్నంగా నాటిన ప్రేమలత రాను రాను మాడిపోయి ఎండిపోయింది

"అమధ్య అక్క డెక్కడో సంగీతం సహాయంతో పంటలు విరివిగా పండించారుట అదే నిజమైతే దీనికి అర్థం ఏమిటి ?" అని వాడు ఆలోచించలేదు

అయితే దైవానుగ్రహంవల్ల సాంబం అన్ని వీధులూ తిరగక్కర్లేకుండా వాళ్ళ వీధిలోనే పక్కింటిముందే పందిరి వేశారు

మైక్ పెట్టి రికార్డులు వేయసాగారు

"భళే భళే !!" అనుకున్నాడు సాంబం

"తన నూరేకాంతానికి రాత్రి పెళ్లవుతోందని తెలిస్తే ఎంత బాధపడతాడో" అని నేను చాలా బాధపడ్డాను

"పందిట్లో పెళ్లవుతున్నది   " పాట వేశారు. కళ్ళు మూసుకు వింటున్నాడు సాంబం ★

మనమూ-మన దేహస్థితి

27-వ పేజీ తరువాయి

వెయిను ద్వారా తగిన పరిమాణాల్లో గ్లూకోజు ద్రావణమును ఇవ్వవలసిన అవసరం ఏర్పడవచ్చును అయితే ఇది పరికరములున్న సమర్థమయిన డాక్టర్లు మాత్రమే చేయదగిన పని

బాధా, వికారమూ వాంతి తగ్గిన 12 గంటల తర్వాత రోగికి పళ్లరసముగానీ, గంజిగానీ ఇవ్వవచ్చును మరునాటినుంచీ పరిస్థితులనుబట్టీ, రోగి జీర్ణశక్తిని బట్టీ పాలు, ఓవల్టీన్, కోకో మొదలయిన ద్రవాహారములు ఇవ్వవచ్చును తరవాత నూకలజావ నాను రొట్టె, బిస్కట్లు— అది యిమిడిన తరవాత క్రమంగా మామూలు భోజనం ఇవ్వవచ్చును కాని, వ్యాధి నయమైన రెండు వారములదాకా మసాలా వస్తువులూ, ఊరగాయలూ, వేపుడు పదార్థములూ మానెయ్యాలి సారాయములు తీసుకోడం, పొగ త్రాగడం నిలిపెయ్యాలి

విషజ్వరములలో ముఖ్యంగా జీర్ణకోశగతమయిన ఇన్‌ఫ్లుయెంజాలో జఠరాశయం ఇన్‌ఫ్లేం అయి, కడుపులో నొప్పి, తీసుకున్నదంతా వెళ్ళిపోవడమూ జరుగుతుంది ఈ స్థితిలోనూ కడుపు కాచడం సోడియం బైకార్బనేట్ నీళ్ళూ సహకరిస్తవి కాని, జ్వర కారణమైన క్రిమిదోషం నశించేవరకు జఠరాశయం బాగుపడదు క్రిమిరోగ వైద్యం కేవలం వైద్యుల పని రోగమును నిరూపించి, ఆ రోగకారక క్రిమిని సంహరించగల ఆధునికౌషధములను, వయస్సు, ఇమడడం, దృష్టిలో ఉంచుకుని, ఉపయోగించవలసి ఉంటుంది

దేహాంతర్గతమైన వస్తువులవల్ల ఎల్లర్జీ ఏర్పడి జఠరాశయం చెడ్డప్పుడు చికిత్సా విధానం పైవిధంగానే ఉంటుంది పొరపాటువల్లనో, ఆత్మహత్యాభిలాషవల్లనో, పాషాణం, నవాసాగరం, ద్రావకములు మైలతుత్తంవంటి వస్తువులను కొందరు మ్రింగినప్పుడు ఏర్పడే గేస్ట్రైటిస్ చాలా ప్రమాదకరమైనది. వెంటనే వైద్య సహాయం పొందడం అత్యవసరం ద్రావకములు తీసుకున్నప్పుడు క్షార వస్తువులు ఇవ్వాలి ఏం తీసుకున్నాడో తెలియనప్పుడు వెంటనే కడుపు కడిగి, ఆ నీటిని సిరింజి ద్వారా బయటకు లాగివేయాలి వెయిను ద్వారా ఆహారం పంపి బాధా నివారణకు మార్ఫియావంటి ఔషధములు వాడవలసి ఉంటుంది కాని, వైద్య సహాయం లభించేదాకా ప్రమాదంలేని తైల ద్రవ్యములు ఇస్తే కడుపులో మ్యూకస్‌పొర కాలి పుండు కాకుండా ఉపకరిస్తోంది ఎనిమిది ఔన్సుల ఆలివ్ ఆయిల్, పాడి చేసిన పీమునున్నం త్రాగిస్తే కొంత ఉపశాంతి చిక్కుతుంది

క్రిములు నేరుగా కడుపులోకి పోయి బాధ ఏర్పడ్డప్పుడు వైద్యులే చికిత్స చేయాలి పెన్సిలిన్‌వంటి క్రిమి సంహార కౌషధములు, వెయిన్ ద్వారా ఆహారం పంపడం అవసరమౌతుంది

నాగరిక జీవితంలో జఠరాశయం ఇన్‌ఫ్లేం కావడానికి ప్రధాన కారణం ఆల్కహాలున్న పానీయములు కొందరి కిది పడుతుంది కొందరికి పడదు పడని వారు వాటిని సేవించడమే మానివేయాలి పడే వారిలో కూడా కొందరికి అతిగా సేవించినప్పుడు గేస్ట్రైటిస్ ఏర్పడుతుంది పైన సూచించిన పద్ధతులమీదనే చికిత్స ఆధారపడిఉంటుంది గేస్ట్రైటిస్ తీవ్రస్థితి (Acute Stage) ఇక్కడ వివరించాను దీర్ఘస్థితిలోఉండే లక్షణములూ చికిత్సా కూడా వేరుగానే ఉంటవి వాటని తరవాత వివరిస్తాను. ★

కప్పు కాఫీ త్రాగుతూ చర్చిద్దాము


ఈసారి విందుకు ధరించవలసిన దుస్తులేవి? క్లబ్ పిక్నిక్‌కు చేయవలసిన ఏర్పాట్లేవి? మీ సమస్యలు ఎంత క్లిష్టమైనవి అయినా, వాటిని సత్వరమే పరిష్కరించాలంటే ఉత్సాహం కలిగించి, ఉత్తేజపరిచి, స్నేహాన్ని పెంపొందించగల కాఫీ త్రాగుతూ చర్చించండి.

కాఫీ ఎల్లవేళల తృప్తినిస్తుంది



మంచి కాఫీ తయారుచేయడం సులభం. ఉచిత కరపత్రం కోసం మాకు వ్రాయండి. ఏ భాషలో కావలసిందీ తెలుపండి.

కాఫీ బోర్డు, బెంగుళూరు



చిత్రసమీక్ష

'మదనకామరాజుకథ'

"కుక్కపిల్ల దగ్గర్నుంచి అగ్గిపుల్లవరకూ అన్నీ కవితామయమే. దేన్నీ హీనంగా చూడకు" అన్నాడో మహాకవి. ఈమాట తెలుగుసినిమాలో అక్షరాలా నిజం. సినిమాకు పనికిరానిదంటూలేదు. సారధి సరైనవాడైతే ఎలాంటికథా రథమైనా సాఫీగా, సాగిపోతుంది. చిత్రమైతే కనుపండువుగా రక్తి కడ్తుంది. అలాంటి చిత్రమే, చక్కని సంగీతంతో, ప్రతిభావంతులైన నటులతో తయారైన 'మదన కామరాజు కథ'.

అందరికీ తెలిసిన మదనకామరాజు కథనే కాస్త అటూ ఇటూగా సినీజనరంజకంగా మార్పులుచేసి దర్శకులు విఠలాచార్య నిర్మించారు. విఠల్ ప్రొడక్షన్స్ లోగడ చిత్రాలకు విభిన్నంగా ఉన్న ఈ చిత్రకథ ఇది :

మహేంద్రగిరి యువరాజు మదనకామరాజు, హరనాథ్) మంత్రికుమారుడు గుణకీర్తి (కాంతారావు) ప్రాణస్నేహితులు. వలచివచ్చిన తనను నిరాకరించాడన్న ద్వేషంపై రాజగురువు (ధూళిపాళ) పుత్రి కనకవల్లి (సుజాత) మదన కామరాజుపై బలాత్కారనేరం ఆరోపింపజేయటం, మహారాజు విధించిన మరణశిక్షణ అనుభవింపబోతున్న మదన కామరాజును గుణకీర్తి రక్షించి అతనితో పరదేశానికి పారిపోవటం జరుగుతుంది.

పరదేశంలో ప్రతిమాసుందరిని చూచి మదనుడు మతిపోగొట్టుకోగా ఆ సుందరిని వెతికేందుకు బయల్దేరిన గుణకీర్తి ప్రియరంజని (శాంతి)అనే ఒకానొక రాణీకామ ప్రళయంనుండి తప్పించుకుని రత్న రాజ్యం చేర్తాడు. గురుశాపంచేత తనమిత్రుడు భూపతి (రాజనాల) బ్రహ్మ రాక్షసుడై కన్నెపిల్లలను పీడిస్తుండగా గుణకీర్తి మదనునివలచిన రాకుమారి రత్నావళి (అనురాధ)ని భూతపతి వివాహం చేసుకోబోతూ బ్రహ్మరాక్షసిరూపు ధరించటంచూసి భూతపతికి శాపవిముక్తి కల్గించి మందలించిపంపుతాడు గుణకీర్తి అశాస్త్రీయమైన వివాహంద్వారా రత్నావళిని పెండ్లాడినట్లు నటించి, శయన గృహంలో ఓ పన్నెండు (పాతసినిమా) కథల అనంతరం తనవృత్తాంతవెల్లడిస్తాడు. రత్నావళిని మదనకామరాజుకు అప్పగిస్తాడు. తన ప్రతిమాసుందరి దొరికిన ఆనందంలోఉన్న మదనకామరాజును గండాలనుండి రక్షించటం, రత్నావళి తనకు దక్కలేదని ఆగ్రహపడిన భూతపతి మదనుని పెద్ద భార్య మోహనవల్లి (రాజశ్రీ) ద్వారా మదనునికి వశీకరణౌషధం పేర విషం పెట్టించి ఆనేరాన్ని గుణకీర్తిపై త్రోయటం, నిజంవెల్లడించిన గుణకీర్తి ఒకానొక శాపవశాత్తు, మరణించగా కాళికాదేవి అనుగ్రహం వల్ల మళ్లీ అందరూ సుఖంగా ఉండటం భూపతి మరణం కథాంతానికి కాస్త ముందుజరిగే సంఘటనలు.

నటీనటుల్లో గుణకీర్తిగా కాంతారావు, భూతపతిగా రాజనాల ప్రశంసనీయంగా నటించారు. ఇప్పుడిప్పుడే రంగంలో అడుగుపెడ్తున్న నటుడు ధూళిపాళ అవకాశమున్నంతలో తృప్తికరంగా నటించారు. తగిన అవకాశాలుంటే మంచినటన చూపగలనని ల్పాచార్యుడు కంపనగా కాశీనాథ్ నిరూపించుకొన్నాడు. కథానాయకుడు మదనకామరాజుగా హరనాథ్, తనకు ఋష్యశృంగ తర్వాత దొరికిన మంచి పాత్రను సద్వినియోగం చేసుకున్నాడు. మోహనవల్లిగా రాజశ్రీ ప్రశంసనీయంగాను రత్నావళిగా అనూరాధ బెరుకులేని నటనచూపారు. స్వరదోషాలు సరిదిద్దుకుంటే జయంతికి ఇంకా మంచిపాత్రలు లభించవచ్చు.

సంగీతం 'కనకదుర్గ పూజామహిమ' అంతకమనీయం కాకపోయినా, శ్రుతిపక్వంగా, హాయిగావుంది. అక్కడక్కడా అనుకరణలు కన్పించినా, నీలిమేఘమాలవో అనేపాట పదివాళ్లలపాటు మదిలో మెదుల్తుంటుంది. సాహితీ రసధుని (జి. కృష్ణమూర్తి), శ్రుతిగతుల నొరుసుకుంటూ ప్రవహించిందేమో అనికూడా అనిపిస్తుంది.

చిత్రంను వెనకటి విఠల్ చిత్రాలకు భిన్నమైన ధోరణిలో నడిపారు దర్శకులు విఠలాచార్య. వెనకటి చిత్రాల్లో అంతగా లేదనిపించిన సభ్యత ఈ చిత్రం అంతటా ఉంది. అన్ని పాత్రలను ఎంతో నైపుణితో తీర్చి దిద్దిన దర్శకులు భూతపతిపాత్రను కేవలం దుష్టపాత్రగాకాక ఆ పాత్రలోని దేష్ట్యాని చివరిదాకా గురుశాపంతో పొడిగించి, చివరకు ఆ పాత్రపై కొంతసానుభూతి కలిగింపజేస్తే చిత్రం ఇంకా ఉదాత్తంగా వుండేది

కళ, కాసులు, కాలక్షేపం అనే మూడింటిని సరసంగా పొందికగా కలిపి, ఏ తరగతి ప్రేక్షకులకైనా 'ఏ' తరగతి చిత్రం మనిపించే 'మదనకామరాజుకథ' కాలక్షేపానికి మంచి నిక్షేపం.

'నాగరాజ్' ★



'మదనకామరాజుకథ' లో కాంతి

పద్మనాభం

10-వ పేజీ తరువాయి

రికార్డులను విని, వాటిని ఖచ్చితంగా అనుకరించి పాడే వాడు. వాళ్లనూ, వీళ్లనూ అనుకరించటం అనే విద్య అతనికి చిన్నతనంనుంచీ సాధ్యమైంది. అతనికి అది బాగా సరదా కూడానూ. ఆరవఏటనే పద్మనాభం రంగస్థలం ఎక్కాడు—'చింతామణి' నాటకంలో కృష్ణుని పాత్రద్వారా. ఆరోజు రాత్రి అతను బాగా నిద్రపోయాడు. ఎంచేతంటే, ఆ పాత్ర నాటకాంతంలో గాని రాదు. పైగా నాటకం పదకొండున్నరకు తిరిగ్గా—ప్రారంభమైంది. అతని సీను వచ్చేముందు పద్మనాభం—వాళ్ల మాష్టారు అతన్నిలేపి, చెవి పట్టుకుని బాగా 'కీ' ఇచ్చి మరీ స్టేజిలోకి పంపారు. అతను అట్లాగే ఏడుస్తూనే వెళ్ళి, పద్యం చదివాడు—దానికి వన్స్‌మోరు వచ్చింది.

పద్మనాభం—వాళ్ల పల్లెలో బడిలేదు. అందుకని అతను ప్రొద్దుటూరులో, తన బంధువుల ఇంట ఉంటూ, చదువు సాగించాడు. ఒకటోఫారం చదువుతూ ఉండగానే అతనికి సినిమాలు చూడటం బాగా అలవాటు ఐంది.

వాళ్ల ఊళ్లో 'కృష్ణప్రేమ' సినిమా ఆడుతూ ఉండగా పద్మనాభం దాదాపు రోజూ ఆ సినిమాకు పోయేవాడు. అందులో అతన్ని బాగా ఆకర్షించినది—నారదపాత్రా—ఆ పాత్ర మేఘాలలోంచి ఎగురుతూ పాడటమూనూ. "ఈ నారదుడు పాడటమేకాదు—గాలిలో ఎగురుతున్నాడు కూడానూ" అని పద్మనాభం ఆశ్చర్యపోయేవాడు. సినిమా చూసిన తర్వాత అతను, ఏ అరుగోఎక్కి నారదుడల్లే ఒక చేతిని కడుపుదగ్గర మీటుతూ, రెండో చేతిని పైకెత్తి పాడుతూ, అరుగు మీదనుంచి గాలిలోకి ఎగిరి, దభీమని కిందపడేవాడు. ఐతే సినిమాల్లో వేస్తే—అట్లా ఎగరవచ్చునేమో అని కూడా అనుకున్నాడు. నారదుడిగా తను వేస్తే బావుంటుందన్న ఊహ కూడా అతనికి కలిగింది. ఏ నారదపాత్రనయితే అతను అమితంగా అభిమానిస్తూ వచ్చాడో, ఏ చిత్రాన్నయితే అతను పదేపదే చూశాడో అదే చిత్రంలో, అదే నారదపాత్రను తర్వాత ధరించినప్పుడు తన స్వప్నం ఎట్లా ఫలించిందోనని పద్మనాభం తలచుకున్నప్పుడల్లా—అతనికి ఒళ్ళు జలదరిస్తుంది. అతని జీవితంలో ఇది తమాషా సంఘటన—దివ్యమైన సంఘటన! ఇంతవరకూ అతను ఐదు చిత్రాల్లో నారద పాత్రలు ధరించి, సినిమా ఆకాశంలో ఎగిరాడు!

ఆ విధంగా పద్మనాభం చదువుకు స్వస్తిచెప్పి, మద్రాసు చేరుకొని కొన్నాళ్లు కన్నాంబగారింట్లోనూ, కొన్నాళ్లు దాసరి కోటిరత్నంగారింట్లోనూ గడిపాడు. అలాఉండగా, స్వర్గీయ గూడవల్లి రామబ్రహ్మం గారు ఒకనాడు పద్మనాభాన్ని పిలిచి—పాటలు పాడమన్నారు. అతను కృష్ణప్రేమలోని నారదుడి పాట అన్నీ పాడాడు. అప్పుడు ఆయన 'మాయలోకం' చిత్రం నిర్మిస్తున్నారు. ఆ చిత్రంలో పద్మనాభం 'చిన్నప్పుడు రాజకుమారు'నిగా నటించాడు. ఇది అతని మొదటి చిత్రం! అంతకంటె ముందుగానే అతను పాదుకా పట్టాభిషేకం' చిత్రంలో కోరస్ పాట పాడాడు. ఇది తొలి సినిమా అనుభవం.

'త్యాగయ్య' చిత్రంలో పద్మనాభానికి ఓ అవకాశం వచ్చింది. అందులో ఇంకా కొంతమంది పిల్లలున్నారు. ఈ పిల్లలందర్నీ ఒకనాడు—వరసగా కూచోపెట్టి నున్నగా 'గుండు'లు చేశారు. జుట్టు పోతున్నదని, పద్మనాభం అక్కడ విచారించినా—తర్వాత సంతోషించాడు. దానివల్ల అతని ఆరోగ్యం బాగుపడింది. 'త్యాగయ్య' చిత్రంలో పద్మనాభానికి నెలకు ఇరవై ఐదు రూపాయల జీతం ఇచ్చేవారు. కాఫీఇచ్చి అన్నంకూడా పెట్టేవారు.

ఆతర్వాత అతను "ముగ్గురు మరాటీలు'లోనూ, 'నారద నారది' లోనూ 'వేమన'లోనూ కూడా పాత్రలు ధరించాడు. ఒంటరిగా ఉంటూ, ఏదో తింటూ, ఎక్కడో పడుకుంటూ అతనిని అట్లా చాలా రోజులు కాలక్షేపం చేశాడు. ఆతర్వాత అతనికి మంచి అవకాశం వచ్చింది. అదేమిటంటే—'రాధిక' చిత్రంలో కృష్ణుని పాత్ర ధరించటం! ఈ పాత్ర మంచిపాత్ర; అతనికి కాస్త పేరు కూడా తెచ్చిపెట్టిన ప్రధమపాత్ర ఆ చిత్రంలో కృష్ణునికున్న పాటలూ,



"తండ్రులు — కొడుకులు"లో

పద్యాలూ అన్నీ పద్మనాభమే పాడాడు. అప్పుడే అతను 'భక్త శ్రియాళ' లో కూడా నటించాడు.

ఆ తర్వాత పద్మనాభానికి బాగా అవస్థలు ప్రారంభమయినాయి. ఎంచేతంటె అప్పుడు అతని వయస్సు అటూ ఇటూ కాని వయస్సు ఐపోయింది. కుర్ర తరహా వేషాలకుగాని—పెద్ద తరహా వేషాలకుగాని అతను పనికి రాకుండాపోయే వయస్సు వచ్చింది. అప్పుడింకచేసేదిలేక, అతను తన ఊరువెళ్ళిపోయినాడు.

ఐనా పద్మనాభాన్ని మద్రాసు విడిచిపెట్టదలచుకోలేదు. అందుకనే అతను—మద్రాసు మళ్లీ వెళ్లాలని—చిత్రాల్లో నటించాలనీ బాగా ఉబలాట పడేవాడు. సంవత్సరంపాటు అతను తన పల్లెలో ఉన్నాక ఇక లాభంలేదని ఒక రోజున మద్రాసుకు ప్రయాణం కట్టాడు. తీరా కట్టిన ప్రయాణం విప్పిచూడగా అతనిదగ్గర కానీకూడా లేనట్టు తేలింది. ఐతే ఎట్లా మరి—మద్రాసు చేరటం?—ఈ సమస్యతో అతను సతమతమయి—ఆఖరికి ఒక నిర్ణయానికి వచ్చాడు.

ఇచ్చి—పల్లెటూళ్లో ఉన్న వాళ్లందర్నీ పోగేసుకుని—తమాషాలు చేసి చూపించి, నవ్వించి, "నేను మద్రాసు వెళతాను. సినిమాలో నటిస్తాను. మన రాయలసీమకు పేరుప్రఖ్యాతులు తెస్తాను" అని ఉద్రేకంగా ఉపన్యాసాలు కూడా ఇచ్చి—కొంత డబ్బు పోగేసుకొని దాంతో మళ్లీ అతను మద్రాసు చేరాడు.

ఆ తర్వాత అతనికి ప్రసాద్‌గారితో పరిచయమైంది. పద్మనాభంలోఉన్న 'స్పార్క్'ను ప్రసాద్ గారు కనిపెట్టి విజయవారికి పరిచయంచేశారు. ఆ ప్రకారంగా అతను 'షావుకారు' చిత్రంలో పోలయ్య పాత్ర ధరించాడు. విజయవారు మూడు సంవత్సరాలవరకూ ఉండేట్టుగా అతనిచేత కాంట్రాక్టు రాయించుకున్నారు. 'షావుకారు' చిత్రంలోని పోలయ్య వేషం అతనికి మంచిపేరే తీసుకొచ్చింది. ఆతర్వాత అతను 'సదాజపుడి'గా, 'పాతాళభైరవి'లో అవతరించి—ప్రేక్షకుల దగ్గర్నుంచి 'మోసం గురో' అనే బిరుదు సంపాయించుకున్నాడు. ఈపాత్ర పద్మనాభం శక్తి సామర్థ్యాలను బాహాటంగా వెల్లడి చేసింది!

"నన్ను ఆర్టిస్టుగా నిరూపించింది—విజయా సంస్థ. నాగిరెడ్డి, చక్రపాణిగారలూ, కె. వి. ప్రసాద్ గారలూ—నామీద ఎంత వాత్సల్యాన్ని చూపించారో నేను చెప్పలేను. విజయసంస్థనుంచి నేను బయటకు వచ్చేసినప్పుడు నేను కళ్లమ్మట నీళ్ళు పెట్టుకున్నానంటే—ఆ సంస్థతో నాకున్న అనుబంధం అర్థమవుతుంది. తల్లిని విడిచిపెట్టిపోతున్నపిల్లవాడల్లే ఏడ్చాను" అన్నాడు పద్మనాభం—ఆనాటి స్మృతులన్నీ గుర్తుకు తెచ్చుకుంటూ.

ఈవిధంగా కృష్ణపాత్ర ధరించిన పద్మనాభం హాస్యనటుడై—ఇంతవరకూ దాదాపు 70 చిత్రాల్లో నటించాడు. ఇటీవలి చిత్రాల్లో 'వెలుగు నీడలు' 'భార్యాభర్తలు' చిత్రాలతో అతని పేరు మరింత బాగా మ్రోగింది. తర్వాతనుంచి, అతను చిత్రానికి చిత్రానికీ కూడా మంచి నేర్పూ, ఉషారూ చూపిస్తూ నటిస్తూ వస్తున్నాడు.

పద్మనాభానికి నాటకాలంటే చాలా అభిమానమున్నది. ఈ అభిమానంతోనే అతను వల్లం నరసింహారావుతో కలిసి, 'రేఖా అండ్ మురళి ఆర్ట్స్' అనే నాటకసంస్థ స్థాపించి—'శాంతినివాసం', 'కాళహస్తి మహాత్మ్యం' మున్నగు నాటకాలను ఊరూరా ఆడాడు. రంగస్థలం నటునికి పరిపూర్ణత నిస్తుందని పద్మనాభం విశ్వాసం. టెక్నికల్‌గా బాగుంటూ, తక్కువ రేట్లతో ప్రజలకు నాటకాలు చూపించాలనేది అతని లక్ష్యం. ఈ లక్ష్యసిద్ధికోసం అతను ఎన్ని కష్టాలయినా అధిగమిస్తాడు. దానికోసం అతను తీవ్రంగా కృషి చేస్తున్నాడు కూడా.

ఉన్న 'టాలెంటు'ను ఇంకా వృద్ధి చేసుకునేందుకని, అతను సినిమాలు చూస్తాడు. తీరిక ఉన్నప్పుడల్లా అతను నాటకాలు, ఆ విషయాలూ చర్చిస్తూ—రిహార్సల్సు చేస్తూ కాలం గడుపుతాడు. నాటకాల మీద పద్మనాభానికి విశేషమైన గౌరవమూ, భక్తి ప్రపత్తులూ ఉన్నై.

ప్రస్తుతం ఈ 'హాస్యనటుడు' అన్నపూర్ణావారి సాంఘికం, 'ఎదురీత', ఆర్. ఆర్. పిక్చర్స్‌వారి సాంఘికం, నావనీవారి సాంఘికం, వాల్మీకి మున్నగు చిత్రాల్లో నటిస్తున్నాడు. అతను నటించిన 'ఆత్మబంధువు' చిత్రం త్వరలో విడుదల కానున్నది.

—సుకుమార్

యజ్ఞమూర్తికిప్పుడొక పెద్ద చిక్కు సమస్యవచ్చి పడింది! ఆ నాటికానాటికి సామాన్య దైనందిన మఠనిర్వహణమే మిక్కిలి దుస్సాధ్యమయిపోతున్నది. శ్రీరంగంలో సంపన్నులనేకు లింతకుపూర్వం మఠానికి వచ్చి ఆచార్యుని సందర్శించి దేవరాజస్వామిని సేవించుకొని విరివిగా కానుకలర్పించి ధన్యులమయినామని ఆనందించేవారు. కాని హేమసుందరీ రంగనాయకుల రాకపోక లెక్కువయినకొద్దీ వారిలో చాలా మంది అక్కడికి రావడమే మానుకొన్నారు. ఆ భక్తులలో కొందరు సదా భాగ్య భోగాలతో తులతూగుతున్న సంపన్నులు! తమ జీవితంలో సమస్త సౌఖ్యాలు చాలా జాగ్రత్తగా సమకూర్చుకొన్ననిపుణులు! వారికిక కొదవయినది ఆముష్మికమయిన ఐశ్వర్యం ఒక్కటే! కనక ముదిమి బాగా పైబడిన కొద్దీ, అటువంటి పరలోక సంపత్తికోసం తహతహలాడడం ప్రారంభించారు! కాని వారందరు వైదిక ధర్మ నిష్ఠాగరిష్ఠులు! హేమాంబా ధనుర్దాసుల సాంగత్యంవల్ల మఠానికేగాక, ఆచార్యునికి కూడా ఎన్నటికి చెరగని పాతిత్యమాలిన్యం సంక్రమించిందని గట్టిగా విశ్వసించుకొన్నారు! ఒకరిద్దరా మాట యజ్ఞమూర్తి సమక్షంలో గట్టిగా ఉట్టంకించారు. కాని ప్రయోజనం కలగలేదు. క్రమక్రమంగా అతని అశక్తత గ్రహించి ఇక మఠం వైపే రావడం మానుకొన్నారు. మిగిలిన వారంతగా సంపన్నులుకారు, వారి హృదయాలలో రామానుజునియెడల అచంచలమయిన ప్రగాఢ భక్తి పాదుకొన్నది. కాని వారివల్ల మఠానికి లభించే కానుకలు చాలా తక్కువ. ఇంకా మిగిలినవారిలో ఎక్కువ మంది ఆపూటయినా గ గడవక గంపెడు సంసారాల తాపత్రయాలతో సతమతమవుతున్న సామాన్య గృహస్థులు! ఏదో తృణమో పణమో గాని అటువంటివా రేమి ఈయగలరు! క్రమక్రమంగా మఠంలో బ్రహ్మచారులు కొందరు కాషాయ వస్త్రాలు కూడా లేక చిన్నచిన్న అంగవస్త్రాలతోనే కాలక్షేపం చేస్తున్నారు! ఇటువంటి పరిస్థితులలో మఠనిర్వహణం కొనసాగించడం మిక్కిలి దుస్సాధ్యమయిపోతున్నదని అతని కనిపించింది.

యజ్ఞమూర్తి బక్కపలచని మనిషి. కొంచెం పొడగరి. కోలముఖము, శుష్కనాసిక. సూదులవంటి చూపులతో అతడెటువంటి దురవగాహమయిన శాస్త్ర రహస్యమయినా ఇట్టేచీల్చి పెకలించకలడు! అంతేకాదు. ప్రతి లౌకిక వ్యవహారము అత డామూలాగ్రంగా పరిశీలించి క్షణంలో అవగాహన చేసుకోగలడు! సాంప్రదాయికమయిన ప్రాచీన తర్కశాస్త్రమేకాక, బౌద్ధ జైన తర్కశాస్త్రాలు రెండు కూలంకషంగా మథించిన మహా విద్వాంసుడు! ఆనాడు దక్షిణాపథంలో చెదరువాటుగా మిగిలిన బౌద్ధ జైన విద్వాంసులెవ్వరయినా అతని కెదట పడి నిలిచి విశిష్టాద్వైత వేదాంత చర్చ ఆరంభించడానికే భయపడిపోయేవారు!

యజ్ఞమూర్తి శ్రీరంగం చేరుకోక పూర్వమే, రామానుజుని చరణాలాశ్రయించకమునుపే న్యసించి అద్వైతమత ప్రస్థానంతో వివదించే కొత్తరాహా మహాపండితుల నందరిని శాస్త్ర

విశాల నేత్రాలు

11—వ పేజీ తరువాయి

వాదంలో పూర్తిగా ఓడించి జయించి జేజేలందుకొన్నాడు! శ్రీరంగంలో రామానుజ యతీశ్వరులొకరు విశిష్టాద్వైతమన్న నూతన ప్రస్థానం వెలయిస్తున్నారని విని బళ్లకొలది భూర్జ తాళపత్రగ్రంథాలతో శిష్యప్రశిష్యుల కోలాహలంతో ఆ నగరంలో ప్రవేశించాడు! ఆ మరునాడే తనతో వివదించ వలసినదని రామానుజయతి కాహ్వాన పత్రిక పంపించాడు.

రామానుజునికన్న యజ్ఞమూర్తి వయస్సులో బాగా పిన్న. అయినా రామానుజుడు ఎంతో గౌరవంగా ఆ మహామనీషిని సందర్శించి ఉట్టిపడుతున్న అడకువతో విన్నవించాడు:

'నీను మిగిలిన విద్వద్వరేణ్యులు మీరు! ఎక్కడ అడుగుపెట్టినా విజయలక్ష్మి అనుక్షణము మిమ్ములనే వరిస్తున్నది! ఇక వాదోపవాదాల కక్కర ఏమి ఉన్నది? జితోస్మి అని అంగీకరిస్తున్నాను! మీవంటి పండిత ప్రకాండులీ భరతవర్షంలో ఇంకెవ్వరు లేరు!'

ఆ ప్రత్యుత్తరం వినీవినగానే యజ్ఞమూర్తి పట్టరాని అహంకారావేశంతో హుంకరించాడు:

'అయితే మీరిక ఈ శ్రీ వైష్ణవ సంప్రదాయానికి స్వస్తిచెప్పి పరిపూర్ణ మాయావాదమే పరమ ప్రమాణమని అంగీకరిస్తున్నారా?'

ఆ విధంగా హెచ్చరించినా రామానుజు డేమాత్రము చెక్కుచెదరలేదు! ఆ యతీశ్వరుని పెదవులపై అనంగీకార సూచకమయిన ప్రసన్న దరహాసం మాత్రమే తరళించింది:

"మాయావాదులీ ప్రపంచం యావత్తు మిథ్య అన్న సిద్ధాంతంతో తలమునకలై రవంతయినా తామేమని ప్రసంగిస్తున్నారో గమనించుకోవడం లేదు! లోకంలో ఉన్నవన్నీ మాయ అయినప్పుడు వాదోపవాదాలు. జయాపజయాలుమాత్రం మిథ్యలు కావా? అంతేకాదు! మరి మాయావాదంమాత్రం మిథ్యకాదా!'

ఒకాయన తన కొత్త ఇల్లు బేరం పెట్టాడు. కొనటానికి వచ్చిన పెద్దమనిషి ఇలాఅడిగాడు.

"మరేం అనుకోకండి! ఇంత కొత్త ఇల్లు అమ్మటంలో రహస్య మేమిటో?"

"ఇల్లు కట్టిన కంట్రాక్టరు బాకీ తీర్చటం" నదురు బెదురు లేకుండా సమాధానం చెప్పాడు ఇంటి యజమాని.

వాసంతి (విజయవాడ)

ఆ వ్యంగ్యాధిక్షేపణ యజ్ఞమూర్తి నిండు గుండెలో తీవ్రాతి తీవ్రమయిన త్రిశూలాగ్రంలా పొడుచుకొన్నది! మరుక్షణంలోనే తోకతొక్కిన తాచులా కస్సుమని చెలరేగి విశిష్టాద్వైత సిద్ధాంత చర్చ ప్రారంభించాడు! మహా విద్వద్వరేణ్యుల సమక్షంలో వారిద్దరిమధ్య ఎడతెగని వాదోపవాద ధూళి చెలరేగింది! కాని చిట్టచివరికి రామానుజుడే పరాజితుడయినాడు! ముఖం రవంత వివర్ణమయింది! అయినా తన సుస్థిర ధైర్యం విసర్జించలేదు! శిరస్సొకించుక వంచుకొని శిష్యులతోబాటు మఠానికి మరలిపోయాడు! ఆనాటి అర్ధరాత్రివేళ మఠంలో విజయంచేసి ఉన్న దేవరాజస్వామి సన్నిధిని సాష్టాంగ నమస్కృతి సమర్పించి మాటిమాటికి ఇనుమడిస్తున్న ప్రగాఢ గద్గదికతో బ్రతిమాలుకొన్నాడు:

'స్వామీ! పురాతనమయిన ఆళ్వారులందరు శ్రీ వైష్ణవ సంప్రదాయపద్ధతి అనుసరించి ఆనంద తన్మయతతో నీ పాదపద్మా లందుకొన్నారు! కాని క్రమక్రమంగా మాయావాద ధూళిధూసరితమై నీ అడుగుదోయి అదృశ్యమయిపోతున్నది! ప్రచండ వాద కోలాహలంతో శుద్ధాద్వైతవాదులన్నివైపుల విజృంభించి అమాయికులనందరిని భ్రమింపజేస్తున్నారు. అయ్యో! మానవులకీ నీచరణ యుగళి శీతలచ్ఛాయ లభించదా!'

మరి రామానుజుని నోట మాట వెలువడలేదు! కపోలాలపై కవోష్ణబాష్పధార నిరంతరమై ప్రవహించింది. దుస్సహ దైన్యభారంతో అవశుడై ఆ నాటిరాత్రి దేవరాజస్వామి పాదసన్నిధిలోనే నిద్రించాడు. అలాగ ఎంతసేపు గడిచినదో ఆ భక్తశిఖామణికే తెలియదు! ప్రభాతవేళ హృదయాంతరాళంలో 'యతీశ్వరా! ఎందుకు నీకింత తపన! అనతికాలంలోనే భక్తిప్రపత్తి మార్గం లోకంలో అంతట విశృంఖలమై విస్తరించ బోతున్నది!' అన్న గభీర సమాశ్వాసనం ఘోరుమని మారు మ్రోగింది! ఉల్లాసాతిరేకంతో తటాలున లేచి రామానుజయతి స్వామిపాదాంపై వాలి నిశ్చల నిశితదృష్టితో ముఖవైఖరి పరిశీలించాడు. వికసిస్తున్న చిరునగవుతో ఆ దివ్యమూర్తి తనతో ప్రసంగిస్తున్నట్లే భాసించింది. !

మరునాడు హర్షావేశంతో జాజ్వల్యమానమయిన రామానుజుని వదన భంగిమ గమనించి యజ్ఞమూర్తి మరి తన కన్నులే నమ్మలేక నిలువునా నిర్ఘాంతపడి 'నిన్న ఈయన ముఖం వివర్ణమై వెలవెలబోయినదే! ఈనా డెందుచేతనో హేమంత బాలభాస్కరమూర్తివలె ప్రజ్వలిస్తున్నదే! అలౌకికమయిన అపూర్వశక్తితో తరళిస్తున్నదే! ఏమి ఈ పుణ్యమూర్తి తేజోవైభవము!' అని నిశ్చల శిలామూర్తివలె నిలుచున్నాడు! అదే క్షణంలో యజ్ఞమూర్తికి తనశుష్కతర్కవాద ధోరణి యావత్తు ఎందుకు కొరగాని వట్టి మాటల పటాటోపమన్న దృఢనిశ్చయం కలిగింది! పనికిమాలిన తన వృథాహంకారం విడిచిపెట్టి ఆయన పాదాలపై

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి!

కీళ్ల వాతమా? ఎదిగే కురుపులు లేక చర్మ వాపులా? నరముల నొప్పా? కండరములు లేక నరములు పట్టేయా? నడుము నొప్పా? వాపుతో బాధా?

నొప్పినుండి త్వరితమైన ఉపశమనము పొందుటకు

జాన్సన్స్ బెల్లాడోనా ప్లాస్టరు వాడండి!

జాన్సన్స్ బెల్లాడోనా ప్లాస్టరు ఉపయోగించుటకు తయారుగా ఉంటుంది మరియు దానిని వాడుట ఎంతో సులభము. దానిని వేడిచేయనక్కరలేదు లేక గుడ్డమీద పట్టించనక్కరలేదు. దానిని అంటించుటకు మీకు ప్రత్యేకమైన నైపుణ్యముగాని, అక్షరలుగాని అక్కరలేవు. దాని రక్షణకైయున్న ప్లాస్టిక్ కవరును తీసి ప్లాస్టరును బాధగల దేహ భాగముమీద వేస్తే సరిపోతుంది. ప్లాస్టరు మీదనున్న రంధ్రముల వలన ప్లాస్టరు వేయబడిన దేహ భాగమునకు గాలి తగిలి ఎక్కువ సౌఖ్యముగా ఉంటుంది.

ఎల్లప్పుడూ జాన్సన్స్ బెల్లాడోనా ప్లాస్టరును అందుబాటులో పెట్టుకోండి!



జాన్సన్ & జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

విశాల నేత్రాలు

వాలి పసిపాపవలె విలపించి వేడివేడి కన్నీటితో అభిషేకించవలెనన్న తహతహ కలిగింది! పరుష ప్రసంగశూలాగ్రాలతో ఆ పునీతమూర్తి మనస్సెంతో నొప్పించినందుకు తనకెంతకన్న సముచితమయిన ప్రాయశ్చిత్తం మేదిలేదని నిశ్చయించుకొన్నాడు.

కేవలం కర్కశ తర్క చర్చలతో తన మనుగడ అంతా వ్యర్థమయిపోయినదని అనేక విధాల మథన పడి రామానుజుని పాదధూళిలో వాలి తనవాదం కేవలం భ్రాంతి మూలకమని నివేదించి, కరుణించి అంతేవాసిగా స్వీకరించి శ్రీ వైష్ణవదీక్ష అనుగ్రహించవలసినదని ప్రతిమాలుకొన్నాడు.

రామానుజుడు క్షణకాలం మిక్కిలి ఆశ్చర్యపడి అతని నెంతో ఆదరంతో లేవనెత్తి ప్రగాఢాశ్లేషంతో ఆదరించాడు:

'నాయనా! మహనీయ మనీషివి నీవు! ఎంతెంతటి అహంకారమయినా విడిచిపెట్టవచ్చునుగాని, పాండిత్యాహంకార పరిత్యాగంమాత్రం మిక్కిలి దుష్కరము! దేవరాజస్వామి కరుణాపూరమే నీకిట్టి పరిణతి కలిగించింది! సందేహంలేదు! ధన్యుడవు నీవు!'

ఆనాటినించి యజ్ఞమూర్తి దేవరాజముని అన్న ప్రత్యేక నామధేయంతో రామానుజులు ఏర్పరిచిన ప్రత్యేక మఠంలో నివసించాడు. కాని ఆచార్యుని అనురోధంవల్ల మరికొంతకాలానికదివిడిచిపెట్టి శ్రీవైష్ణవ మత నిర్వహణ విధి శిరసావహించాడు. అప్పటినించి సర్వదా యుమతంలోనే నివసించాడు. ప్రతి స్వల్పవిషయము వేయి కన్నులతో పరిశీలించాడు. అతని ఆధ్వర్యంలో ఆ మత ప్రశస్తి దక్షిణాపథంలోనేకాక భారత వర్షంలో నలువైపుల వ్యాపించింది. కాని నేటి కా ప్రతిష్ఠ అంతా క్రమక్రమంగామంటగలిసిపోతున్నదని యజ్ఞమూర్తి ఎంతో ఆందోళన పడ్డాడు! శ్రీ వైష్ణవ సంప్రదాయ ప్రవర్తకులు నాథముని స్వయంగా రూపొందించిన మతమది! ఆపైన యామునాచార్యుని కాలంలో అది అనేక విధాల పెంపొంది, విశాల వటవృక్షంవలె విస్తరించింది. రామానుజ డక్కడ అడుగుపెట్టినప్పటినించి ఆ మతమొక పుణ్యక్షేత్రమే అయినది! కాని, ఇటీవల ఆ ప్రాభవం క్రమక్రమంగా క్షీణిస్తున్నదని నిశ్చయించి యజ్ఞమూర్తి సుదీర్ఘ నిశ్వాసం విడిచిపెట్టాడు.

అప్పటికి మధ్యాహ్నం మూడోయామం కూడా గడిచిపోయింది. క్రమక్రమంగా నీలి నీలి నీడలు తూర్పు దిశవైపు ప్రయాణిస్తున్నాయి. గున్నమామిళ్లపై దట్టంగా అలముకొన్న కొండమల్లె తీగలనుండి పూలొకటొకటే నేలమీద రాలుతున్నవి. వేరొకచోట మిగల ముగ్గిన వేరు పనసపై వాలిన తేనెటీగల సవ్వడి ఝంఝమ్మని వినిపిస్తున్నది. యజ్ఞమూర్తి కెదురుగా వకుళవృక్షంమీద గూటిలో సాలీడు నీరెండలో విశ్రాంతంగా నిద్రిస్తున్నట్లు విశ్రమించింది. అతని పక్కనే చిన్న చీమల బారు క్షణ క్షణము మనుగడకోసం కలకండ రేణువులు సేకరించుకొంటున్నది! యజ్ఞమూర్తి దృష్టి అప్రయత్నంగా అటువైపు తిరిగింది. అలవోకగా ఇంకొక కవోష్ణ నిశ్వసం వెలువడింది.

"చిన్న చిన్న చలిచీమలు కూడా ఏ విషయమయిన లోటు లేకుండా సుఖంగా జీవిస్తున్నవి! కాని దేవరాజ స్వామి చరణాలే శరణ్యాలని నమ్ముకొన్న శ్రీ వైష్ణవ బ్రహ్మచారులకు మాత్రం పట్టెడన్నయే కరవై పోతున్నది! ఎంతటి దురదృష్టము!'

యజ్ఞమూర్తి నిశితమయిన నియమ పరిపాలన కలవాటుపడిన నిరంతర నిష్ఠాపరుడు. అతని పర్యవేక్షణలో మఠంలో ప్రతి చిన్న ఏర్పాటు సకాలంలో నిక్రమంగా యథాతథంగా సాగిపోవలసిందే! ఎక్కడయినా ఒక్క లోటు కనిపిస్తే ఆనాడతనికి ఒంటి మీద వేలకొలది తేళ్ళు, జెర్రులు పాకినట్లనిపిస్తుంది. అప్పుడప్పుడు హేమసుందరీ రంగనాయకుల రాకపోకలతో మఠంలో మాటిమాటికి ఎదురుపడుతున్న లోటుపాట్లతో సరిగా అతని కదే విధమయిన దుస్సహానుభూతి కలిగింది! అయినా ఇంతకాలంనించి అతడని కొంచెం ఓరిమి వహించి సహించాడు. ఇప్పుడది కాస్త అడుగంటింది. దాశరధితో సంప్రతించిన తరవాత ఏదో ఒక దారి తొక్కక తప్పదని నిర్ణయించుకొన్నాడు. అంతలోనే ద్వారంలో సవినయంగా నిలుచున్న అతని ముఖం ప్రత్యక్షమయింది. యజ్ఞమూర్తి దాశరథిని ఆర్ద్రకంఠంతో లోలోపలి కాహ్వానించాడు:

"రా! నాయనా! ఎందు కలాగ అక్కడే నిలుచుండిపోయావు!'

దాశరధి నెమ్మదిగా వచ్చి అతని సరసన కూర్చున్నాడు. యజ్ఞమూర్తి రవంతసే పాతని వైమనస్య ధోరణి పరిశీలించి ప్రశ్నించాడు:

"ఎందుచేత నాయనా! ఇంత ఆలస్య మయింది? విశేషమేమి లేదుకదా!'

దాశరధి కొంచెం సంకోచిస్తూ నెమ్మదిగా తన మనోవేదన వెళ్ళబోసుకున్నాడు:

'ఏమని చెప్పను! నిన్న, మొన్న బ్రహ్మచారు లందరు అర్ధాకలితోనే కాలక్షేపం చేశారని మీ కెరుగుదురు గదా! ఈసంగతి ఆచార్యుల చెవిని పడిందేమో! వా రిక వచ్చి మంచినీళ్ళయినా ముట్టడం మానివేశారు. నేను పాదాలమీద పడి ప్రాధేయపడిన తర్వాత పిడికెడు ప్రసాదం మాత్రమే ఆరగించారు. ఇక ఈవేళ స్వామి ప్రసాదానికి కూడా కొరత ఏర్పడ్డట్టు కనిపించింది. అయితే నేను కలగజేసుకుని ఏదోవిధంగా ఏర్పాటు చేయించాను. ఇక రేపటికి భక్తు లెవరయినా పదార్థాలు పంపిస్తే సరేసరి! లేకపోతే బ్రహ్మచారులతోబాటు దేవరాజ స్వామి కూడా పస్తుండవలసిందే! ఇందుచేతనే నా రాక కొంచెం ఆలస్యమయింది.'

ఆ ప్రసంగం వినగానే యజ్ఞమూర్తి ముఖం వెలవెలబోయింది:

'దాశరధీ! ఈ అప్రతిష్ఠ, పాతిత్యము ఒక్కమారుగా నా నెత్తిన పడవలసి ఉన్నది కాబోలు! లేకపోతే ఎప్పుడు లేనిది ఇంతటి లేమి ఎందుకు తటస్థపడుతుంది! ఇంతకుమునుపే నేనీ విషయం వారితో సంప్రతించవలెనని అనుకొన్నాను. అయితే కొంచెం సంకోచించాను. కాని మరి గత్యంతరం లేదు. మఠానికి సంబంధించిన వ్యవహారాలన్ని సర్వదా ఒక కంట కనిపెట్టి ఉండవలసిన విధి నాది. పట్టణంలో సంపన్నులు కొంతమంది హేమసుందరీ రంగనాయకుల పుట్టుపూర్వోత్తరాలు ఎట్టించి ఇటువంటివారిని మఠంలో అడుగుపెట్టనీయడం న్యాయ్యమేనా?' అని విలపరిస్తున్నారు. వారికేమని సమాధానం చెప్పగలను? పోని అనుకుంటే ఆచార్యు లిటువంటి విషయాలలో కేవలం తటస్థులు. ఇక మిగిలిన సదాచార పరాయణులు కొంద రిక్కడికి రావడమే మానుకొన్నారు. కొత్తగా శ్రీవైష్ణవ దీక్ష స్వీకరించిన ముగ్గురు బ్రహ్మచారు లీవేళ అకస్మాత్తుగా మఠం విడిచిపెట్టి వెళ్ళిపోయారు. ఇక మిగిలినవారు మాత్రం ఎంతకాలమని ఆకటి చిచ్చు భరించి నిలబడగలరు! .... పోని నీ వొక్కసారి వారితో ఈ సంగతి ప్రస్తావిస్తే .....'

దాశరధి అంతేవాసులందరిలోను మిక్కిలి పిన్న. అందుచేతనే ఆచార్యుని కతనియెడల అపార వాత్సల్యం పేరుకొన్నదని యజ్ఞమూర్తి అంతకు మునుపే గ్రహించుకొన్నాడు. కనకనే దాశరధి ద్వారా ఆ విషయం గురుదేవుని కెరిగించడం మిక్కిలి సముచితం కాగలదని నిశ్చయించుకొన్నాడు. కాని దాశరధి దానికంతగా అంగీకరించినట్లు కనబడలేదు:

"నేను తప్పక మీ ఆజ్ఞ శిరసావహించవలసినదే! అయితే తీరా వారి ఎదట నిలబడిన తరవాత నా నోట ఈమాట వెలువడదేమో అని భయపడుతున్నాను. నే నెక్కడ, వా రెక్కడ? తగదనని ఈ సంగతి ఆయన ఎదట ప్రస్తావించగలనా? పోని కూరేశులుగాని, అనంతసూరిగాని ఈ వ్యవహారం నిర్వహిస్తే ...."

యజ్ఞమూర్తి ఉసూరుమని నిశ్వసించాడు.

'అబ్బే! వారివల్ల ఏమవుతుంది? ఆచార్యులు కేవలం అవతారమూర్తులని వారి గట్టి నమ్మిక. అటువంటివా రీ సంగతి ప్రస్తావించగలరా?'

'పోని గోవింద యతీశ్వరుల నొక్కమారు ప్రార్థిస్తే—'

'ఇది మంచి ఆలోచనే కాని ఆయన ఇటీవల కొంతకాలంనించి మౌనవ్రతం అవలంబించారు అది ఇంతలో పరిసమాప్తం కాదు'

దాశరధికిక ఏమనడానికి పాలుపోలేదు

'మఠనిర్వహణభారం వహిస్తున్నది మీరేకదా! అటువంటప్పుడు మీరే స్వయంగా ఈవ్యవహారం వారితో విన్నవిస్తే అపచారం ఏమిటి?'

యజ్ఞమూర్తి కా ఆలోచన మొట్టమొదట తట్టక పోలేదు. అయితే మఠనిర్వహణలో అత డెన్నడు తన లౌకికదృష్టి విడనాడలేదు. లోకంతో వ్యవహరించినంతవరకు అది తప్పదని అతని గట్టి నమ్మిక. అందుచేత దాశరథివంటివా రెవ్వరయినా ముమ్మందుగా ఆచార్యునితో ఆ వ్యవహారం విన్నవిస్తే, ఆ తరవాత తన మార్గం సుకరం కాగలదని అనుకొన్నాడు. కాని దాశరధి ఆ విధంగా నెపం వేసిన తరవాత తానై స్వయంగా వ్యవహరించక తప్పదని నిర్ణయించుకొని దాశరధి కది తెలియజేశాడు. అత డంతకన్న వేరొక గత్యంతరమేది లేదని చెప్పి వేరొక విధి నిర్వహణకోసం రామానుజుని సన్నిధికి తరలిపోయాడు.

యజ్ఞమూర్తి ఆనాటి రాత్రి అంతేవాసు లందరు విశ్రమించిన సమయంలో నెమ్మదిగా ఆచార్యుడున్న గది ద్వారాని కవతల నిలుచున్నాడు. సందర్శనాని కనువయిన తరుణం కోసం నిరీక్షించాడు. అది మార్గశీర్ష శుద్ధ చతుర్దశి. గుమ్మపాలవంటి పండువెన్నెల తరగలతో జాబిల్లి లోకం

పండిత డి. గోపాలాచార్యులుగారి

అయణా

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్ళపాతుకుపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్ళిపడువారు పైపూతగా వాడిన వ్రేళ్ళతోసహా మాయంచేయగల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు. 4—25న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1—50

దాంపత్య రహస్యములు ... రు. 3—00

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభు అండ్ కో.

3, మలయ పెరుమాళ్ వీధి, మద్రాసు -1.

నెలకు రు. 200 సంపాదించండి

డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ గైడ్ ఫ్రీ హాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్, కలర్ స్కీముతో పెయింటింగ్ పనులు నేర్చుకొనడానికి 352 బొమ్మలతో పూర్తి గైడు ధర రు. 6/— దీనితో మీరు మంచి డ్రాఫ్ట్స్‌మన్ డ్రాయింగ్ మాస్టరు, పెయింటరు డిజైనరు, ఆర్టిస్టు కావచ్చును. ఎంబ్రాయిడరీ డిజైను బుక్కు 250 డిజైనులతో ధర రు. 5.

వివాహ జీవితం. 88 చిత్రపటములతో ధర రు. 5.

ప్రతి పుస్తకమునకు పోస్టేజి రు. 1 అదనం

VANDANA BOOK DEPOT,
(A.P-5) Rafatganj, Aligarh (U.P)

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు' రూ 3-50

యువతి:— స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు రూ 3 50

సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు రూ 3 50

అష్టుక రహస్యాలు - వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00

ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5 00

ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2-50

పోస్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణాలయం, ఏలూరు, ఆంధ్ర

మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును, ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును

వెల రూ 1-75 అన్ని షాపుల్లో కొనుకొనుడు.

JANITA PRODUCTS, ELURU A.P.

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి!

అతి తక్కువ ఖర్చుతో

అతి చిక్కని

అత్యంత రుచికరమైన తేనీరు

ముడీస్

సూపర్‌ఫైన్ తేయాకు

ముడీస్ సూపర్‌ఫైన్ తేయాకు పొడి అత్యంత మున్నతమైన తేయాకులతో తయారుచేయబడ్డది కనుక దీనితో తయారుచేసిన తేనీరు బాగా గుబాళింపు వాసనకలిగి, చాలా చిక్కగాను, బంగారు వన్నెలోను వుంటుంది. చిన్న పొట్లంతో చాలా ఎక్కువగా—అనగా అనేక దఫాలు కప్పుల కొలదీ చిక్కని తేనీరును తయారుచేసుకోవచ్చు. అందుచేతనే తక్కువ ఖరీదు తేయాకు పొట్లాలలో అమిత ప్రజాదరణ పొందిన ముడీస్‌వారి తేయాకు రకాలలో సూపర్‌ఫైన్ ఒకటి. ముడీస్‌వారి సూపర్‌ఫైన్ కొన్నపుడు మీ కుటుంబీకుల కందరికి మంచి తేనీరును మీరు ఇవ్వగలరన్నమాట. అతి తక్కువ ధర కలిగివున్న మేలిరకం తేయాకు ఇదే.

ముడీస్ తేయాకు రకాలు ఇతరంకూడా ఎంతో మేలైనవి కలవు.

జనతా— తేయాకు పొడుం; చిక్కనిదని రుచికరమైనదని పేరు పొందినది.

బెస్ట్ ముడీస్ బ్లెండ్— అనన్య సామాన్యమైన సువాసనకొరకై ప్రత్యేకంగా ఏరిన తేయాకులతో తయారుచేయబడ్డది.



BBTC-757 TEL EVEREST

విశాల నేత్రాలు

...వమస్తము ముంచెత్తుతున్నాడు. ఆపరిపూర్ణ జ్యోత్స్నా ప్రవాహంతో మేళవించిన సన్నని తెలి మంచు ముసుగులో సుదూర భవనాలు, పాటి మటు ఏపుగా పెరిగిన ఫలవృక్షాలు దృశ్యాదృశ్య స్వరూపాలతో సాక్షాత్కరించాయి. ఏపుగా గుబురుగా పెరిగిన చెట్లకింది నీలి నీడలు ఆ వెన్నెల వెల్లువలో మరింతగా చిక్కబడినట్లు స్ఫురించాయి. బాగా మందగించిన చిరుగాలి రెపరెపలలో కొబ్బరి పోకల ఆకు లల్లన కదిలినప్పు డుదయించిన గలగల ధ్వని లీలగా నలువైపుల వ్యాపించింది. క్రమక్రమంగా ప్రశాంతమయిన ఆ పరిసరంలో అంతట మనోజ్ఞమయిన హేమంత శోభ ఆదమరచి నిద్రిస్తున్నట్లు గోచరించింది. ఎక్కడ ఒక్క చిన్న కదలికయినా గోచరించని ధవళకౌముదీపూరం ప్రపంచంలో ప్రతి ప్రాణిని ఆనందావేశంతో అల్లనల్లన ముంచెత్తుతున్నట్లు పొడకట్టింది. సన్నని జాలి పిలుపులా వినిపించే కావేరి తరంగ ఘోషలో ఎక్కడో ఒక ఆల కాపరి మునివేళ్ల కొనలనుండి వెలువడిన మురళీ సంగీతధ్వని స్పష్టాస్పష్టంగా వినిపించింది. మఠావరణలో పూదోటలో పారిజాత పుష్పాలొకటొకటే ఆ గాన తన్మయతతో మైమరచినట్లు అప్పుడప్పుడు నేలపై తూలిపడుతున్నాయి.

ఆచార్యుని ప్రఫుల్లనేత్రాలా మనోహర చంద్రికా తరంగాలలో బెడిన మీనులవలె విహరిస్తున్నాయని గ్రహించడానికి యజ్ఞమూర్తి కెంతోసేపు పట్టలేదు. 'ఈ విశ్రాంతి సమయంలో సందర్శనం న్యాయ్యం కాదేమో! పోనీ రేపుదయమే ప్రసంగించవచ్చును. దానికేమి!' అనుకుని వెనక్కి తిరిగి వెళ్లిపోవాలని సంకల్పించుకొన్నాడు అంతలోనే రామానుజుని ఆర్ద్రాహ్వానం వినిపించింది.

'అదేమిటి నాయనా! అక్కడే నిలబడిపోయావు. లోపలికి రా!'

యజ్ఞమూర్తి రామానుజుని సమక్షంలో నిలుచున్నాడు. తన సరసన కూర్చోవలసినదని ఆయన చేయెత్తి ఆహ్వానించాడు. కాని శిరస్సు కొంచెం వంచుకొని అత డలాగే నిలుచున్నాడు క్రమంగా తన ప్రసంగం ప్రారంభించాడు:

'తమ కెరుకపడని దేమి ఉన్నది? అయినా ఒక ముఖ్య విషయం విన్నవించవలెనని వచ్చాను.'

'ఏమది?' అన్నట్లు రామానుజుని విశాల ఫాలతలిపై చిన్న బొమముడి విరిగింది

'ఎందుచేతనోగాని ఎంతో వ్యాకులపడుతున్నట్లున్నావే!' పెదవులపై చిరునవ్వు అలవోకగా తరళించింది

'అవును! ఎన్నడు తెలిసిన, దేవరాజస్వామి నిత్యధూప దీప నైవేద్యాలకు కూడా అనుదినము తడుముకోవలసిన దురవస్థ ఏర్పడినది'

రవంత సేపాలోచించిన రామానుజుని పెదవుల నుండి '—ఏమిటి కారణం?' అన్న ప్రశ్న వెలువడింది. అంతలోనే యజ్ఞమూర్తి అందుకొన్నాడు:

'ఏమని విన్నవించను! హేమాంబా ధనుర్దాసులిక్కడ అడుగుపెట్టి నప్పటినుండి మఠంలో సదాచారపరుల కెవ్వరికి అది సుతరాము రుచించలేదు. అయినా కొంతకాలంపాటు ఓరిమి వహించారు. మొన్న నాతో వయినా ఆ విషయం ప్రస్తావించి

ఉండా అకస్మాత్తుగా ముగ్గురు బ్రహ్మచారు లిక్కడినించి వెళ్ళిపోయారు ! అంతేకాదు. ఇటీవల సాంప్రదాయికులయిన సంపన్ను లెవ్వరు మన మఠంలో అడుగు పెట్టడమే మానుకొన్నారు.'

అంతలోనే రామానుజుని పెదవులపై అలక్ష్య సూచకమైన దరహాసితం వికసించి కపోలాలపై విస్తరించింది:

'యజ్ఞమూర్తీ ! శిష్యుల కోసం మన మిక్కడికి రాలేదుగదా ! అవి లేవని గమనించిన బ్రహ్మచారు లెవరయినా తీరని నైరాశ్యంతో తిరిగి వెళ్ళిపోయి ఉండవచ్చును. ఇక సంపన్నుల మాట ! భిక్షాన్నాలతో కాలక్షేపం చేయవలసిన మనకిక వారి ఐశ్వర్యాలవల్ల ప్రయోజన మేమి ఉన్నది! ఇంతకీ ఇక్కడికి చేరుకోవలసినవా రెప్పటికయినా వచ్చి తీరతారు. ఇక మిగిలినవా రేదోవిధంగా దూర దూరంగా తొలగిపోతారు. ఎందుకు నీ కీ లేనిపోని తపన ?'

ఆ ప్రతిసమాధానంతో మరి యజ్ఞమూర్తి నోట మాట వెలువడలేదు. ఆచార్యుని అచంచల ధైర్యం గమనించి అతడొక క్షణకాలం విభ్రాంత పడి తిరిగి ఒకింత అస్పష్టస్వరంతో విన్నవించాడు:

'అయితే ఇంకొక మనవి హేమాంబా ధనుర్దాసుల పుట్టుపూర్వోత్తరా లేమాత్రము తమకు తెలిసినట్లు లేదు. నిచుళాపురంలో అతడొక సామాన్య భూస్వామి కడగొట్టు కుమారుడని తెలిసింది. అయితే దీనిలో విడ్డూరమేమి లేదు పరమ భాగవతోత్తములు తిరుప్పాణాళ్వారు కడజాతివారు కారా ! ఆ మహా భక్తశిఖామణి చరణ ధూళి పురాతన శ్రీవైష్ణవులందరు శిరసావహించలేదా ? అంత మాత్రంచేత మించిపోయినదేమి ఉన్నది ? ....'

రామానుజుని జిజ్ఞాసా దృష్టి అతనిపైపు తిరిగింది. యజ్ఞమూర్తి తిరిగి కొంచెం తటపటాయిస్తూ ప్రస్తావించాడు:

'అయితే మన ధనుర్దాసు నిచుళాపురంలో ఒక భాగ్యశాలి ఇంట జొరబడి కాళ్ళ కీళ్ళు తొలగించి అపార సువర్ణరాశి చేజిక్కించుకొని శ్రీరంగంలో తలదాచుకొన్నాడట! రంగనాయకుడన్న మొదటి పేరు మార్చుకుని ప్రచ్ఛన్న వేషంతో సంచరిస్తున్నాడట. హేమాంబ యథావిధిగా వివాహమాడిన భార్యకాదట! ఆమె కేవలం వారాంగన; అదీగాక అతడు పట్టి తాగుబోతని లోకు లనేకు లంటున్నారు '

రామానుజు లా మాటలేని బొత్తిగా వినిపించుకోవడం మానివేసి వెన్నెల తేటపై నవలోకిస్తున్నారని యజ్ఞమూర్తి మరుక్షణంలోనే గ్రహించుకొన్నాడు. ఉసూరుమని నిశ్వసించి తొణికిసలాడుతున్న అడకువతో తిరిగి విన్నవించుకొన్నాడు:

'ఎంతటి పతితుల దుశ్చర్యలయినా తామేమాత్రము చెవిని పడనీయరని నాకు తెలియక పోలేదు. కాని మరి గత్యంతరం కానరాలేదు ఇందువల్లనే తిరిగి తిరిగి విన్నవించుకొంటున్నాను. హేమాంబా ధనుర్దాసుల బెడదవల్ల మఠ ప్రతిష్ఠ నానాటికి మంటగలిసిపోతున్నది ! క్రమక్రమంగా తమ అంతేవాసు లందరికి పట్టెడన్నమే కరువైపోగలదేమో అన్న ఆందోళన కలుగుతున్నది ఇంతకీ మఠనిర్వాహణ నా విధి కనుక ఇన్నివిధాల మీకిది విన్నవించుకొంటున్నాను.'

అంతలోనే రామానుజుని ముఖతః చిన్న కలకల హాసం వెలరేగింది :

"నాయనా ! ఎందుకీ లేనిపోని సాపాల స్ఫురణ! ఇంతకీ ఇతరుల దోషా లెన్నడానికి మన మెంతటివారము! సరే, దీనికేమిగాని, మహనీయులయిన ఆళ్వారులకాలంనించి ఈ మఠాన్ని కేవిధమయిన కొరత రానీయక అనుక్షణము రేయి కళ్ళతో సంరక్షించినవా రెవరో నీ వెరుగుదువా ?'

యజ్ఞమూర్తికా విషయమై రవంతయినా సందేహం కలగలేదు :

'నాథమునీంద్రులు, యామునాచార్యులు, మహా పూర్ణులు, కాంచీపూర్ణులు, శ్రీశైలపూర్ణులు మొదలయిన మహామహులు !'

'వాస్తవానికి వీరెవ్వరుమఠసంరక్షకులు కానేకారు!'

యజ్ఞమూర్తి ఎంతో ఆశ్చర్యపడి ప్రశ్నించాడు:

'మరి ఎవ్వరు ?'

'అయ్యో! నీ కీమాత్రం జ్ఞప్తికి రాలేదేమి ? ... సర్వదా మన సంరక్షకులు దేవరాజస్వామి! నీవు పేర్కొన్నవా రందరు కేవలం నిమిత్త మాత్రులే!'

యజ్ఞమూర్తి కప్పటికిగాని తన ప్రత్యుత్తరంలో గల తప్పిదం బోధపడలేదు. క్షణకాలం విస్తుపోయి అలతి నగవుతో తన పొరబాటు వ్యక్తీకరించాడు:

'అవును ! తా మన్నది యథార్థమే ! అయితే తెల్లవారితే ఆ స్వామి నివేదనకేమి లేదే అని సదా ఆందోళన పడవలసివస్తున్నది. మరి నేనేమి చెయ్యను!'

రామానుజుని ముఖతః చిన్న నిట్టూర్పు వెలువడింది.

'యజ్ఞమూర్తీ ! 'సర్వసంగ పరిత్యాగం చేసినా నీ కెందుచేతనో గాని సంసార తాపత్రయం మాత్రం వదలలేదు. తమ నివేదన కేమి లేదని స్వామికి తెలియదనుకొన్నావా !'

'ఎంత మాట ! తెలియదని కాదు అలాగని భారం యావత్తు స్వామిమీద విడిచివేసి మనం చేతులు ముడుచుకుని కూర్చోగలమా ? మానుష ప్రయత్న మన్నది ఒకటి ఉన్నదికదా !'

'నీవన్నది నిజమే ! యావచ్ఛక్తి వినియోగించి నీ కర్తవ్యం నీవు యథావిధిగా నిర్వహించుకొన్నావు. మరి నీవు గాని, నేను గాని చేయగలిగిన దేమి ఉన్నది? ఇకనయినా ఈ ఆందోళన విడిచిపెట్టి గుండెమీద చేయి పెట్టుకుని సుఖంగా నిద్రపో ! ఇంతకీ స్వామి సంకల్పం ప్రకారం ఏది ఎలాగ జరగవలసి ఉంటే అలాగజరిగిపోతుంది! మధ్య నీకెందుకీమథన!'

యజ్ఞమూర్తి కిక ప్రత్యుత్తరాని కెక్కడ అవంతయినా అస్కారం కనబడలేదు ! ఉసూరుమని నిట్టూర్చి రామానుజుని పాదాలపై వాలి నమస్కరించి వీడ్కొన్నాడు. హేమాంబా ధనుర్దాసుల యెడల ఆచార్యుని వైఖరి ఆతనికేమాత్రము సంతృప్తి కలిగించలేదు! సర్వ్యవహారాల యెడల, బ్రహ్మచారుల యెడల ఆయన ఔదాసీన్యం మరింతగా మనస్తాపం కలిగించింది. అందువల్ల ఆనాటి రాత్రి తెల్లవారుజాము పర్యంతము అతని కంటి కొక్క కునుకయినా పట్టలేదు !

—ఇంకా ఉంది.

RATNAM'S N-OIL
(నైపుణతమమాత్రమే)
అంగవరములు బలహీనత చెంది, చిన్న దనమునో తిరిగి యథాప్రకారం అంగ పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
ములక్ పేటబిల్డింగ్స్, అజంపూరా మూసీ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

ఐటెక్స్
(కాటుక)
శాస్త్రీయంగా తయారైనది
అరవింద్ బిందీ
కుంకుమ చాదు


6 ఆకర్షణీయమైన రంగులలో లభించుచున్నవి
అరవింద్ లేబరేటరీస్
పి. బి. 1415, మద్రాసు-17.
తెలంగాణా జిల్లాలకూ హైదరాబాదుకూ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు:
ప్రగతి ఏజెన్సీస్,
పులిపాటివారి వీధి, విజయవాడ-1.





ఈ రోజే రూ. 1.50
మనియార్డరు ద్వారా పంపండి
కునేగా
4 రకములైన నమూనా సీసాలను
పొందండి
Cunega
మరికొళుందు
మనోరంజితం • నైట్ క్వీన్
మొగిలి
మరియు విశేషమైన 12 రకములైన సెంట్లు
కునేగా, అడయారు, మద్రాసు-20

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మొదలగు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబువ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు 2.

ఫోను : 1259 గ్రాము : "ప్రెసిషన్"

దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)

మైకో-బాష్ సర్వీసు ఏజెంట్సు,
గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2.

పెర్కిన్సు	మెడోస్	డేవిడ్ బ్రౌన్	లిస్టర్
బెంజి	ఫోర్డుసన్	హైలారస్	సెంట్రల్
రేలెండ్	ఫెర్గూసన్	పెట్టర్	సిడ్లీ

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ కేలిబ్రేషన్, అరుగుదల తక్కువగా ఉన్న పాత నాజిల్సు రీకండిషనింగ్, ఆధునిక యంత్రములపై అనుభవముకల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణక్రింద సకాలంలో చేయబడును. అన్ని పంపులకు మైకో-బాష్ ఎలిమెంట్సు, డెలివరి వాల్వులు, నాజిల్సు సరసమైన ధరలకు మావద్ద లభించును.

నెలకు రు. 300 గడించండి
డ్రాయింగ్ & పెయింటింగ్
శ్రీ ఫాంకీ డ్రాయింగ్, స్టెన్సిల్సు, సైన్ బోర్డులుతయారీ నేర్చుకొని డబ్బుగడించండి. సమర్థులైన డ్రాయింగ్ మాస్టర్, డ్రాఫ్ట్సమన్, పెయింటర్, డిజైనర్ కండి. 400 చిత్రములు, ముఖ్యమైన పాఠములుగల సమగ్రమైన పుస్తకం రు. 5/- వివాహజీవితం: 88 పటములు కలదు. రు. 5/- పోస్టేజి రు. 1/- అదనం.
Globe Book Depot (A. 41)
Halka No. 23, ALIGARH CITY.

వరిమళ

బ్రాహ్మీ హేర్ ఆయిల్



కున్ని తముగా పరిమళం చేయబడిన ఈ ఆయుర్వేద హేర్ ఆయిల్ మెదడును చల్లపరచి, ఉపశమన గలిగించును. క్రమమైన బ్రాహ్మీ హేర్ ఆయిల్ వాడకం మెదడును కలుగు అలసటను తొలగించి, హాయిగా నిద్రపట్టించును. ఆరోగ్యమైన కురులు పెరుగుటకు తోడ్పడును.





బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు



స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

రాజధాని కబుర్లు

9 వ పేజీ తరువాయి

కార్పొరేషన్‌వారు నిలువెత్తు ఆయన విగ్రహం ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యాలయం ముందు స్థాపించటానికి చేసిన నిర్ణయం ఎంతైనా సముచితంగా ఉంది.

* * *

ఈ నెల రెండవ తేదీ హైదరాబాదు నగరంలో ఓ ఘోరం జరిగింది. దృఢకాయుడు, ఆజానుబాహుడు, నిండు విగ్రహం—ఆయన్ను చూసినవారెవ్వరు కూడా మృత్యుదేవత యింత త్వరలో ఆయన్ను ఆవహిస్తుందని అనుకోరు. మన మధ్య తిరుగుతూ, దైనందిన కార్యకలాపాల్లో నిమగ్నమవుతూ, ఎప్పుడూ ఆలోచనలో నిమగ్నుడయినట్టే కనబడుతూ కూడా ఎదుటివారితో ఆప్యాయతగానూ, అర్థవంతంగానూ మాట్లాడే నేర్పును అలవరుచుకుని చుట్టూ స్నేహబృందాన్ని అల్లుకుంటూ పైకి కనబడని తీవ్రమైన ఆవేదన పడుతున్నట్టుగా నారాయణగూడా ప్రాంతంలో నిత్యం అగపడుతూనే ఉండేవాడు.

సాత్విక రసాన్ని నిండుగా పోసుకుని కోపాన్ని ఎక్కడికో దూరంగా నెట్టేసి, ఆలిండియా రేడియోలో నైతేనేమి 'యువ' ఆఫీసులో నైతేనేం, సారథి స్టూడియోలో నైతేనేం, నిడిగా బజార్లో నైతేనేం, ప్రేమపాత్రుడుగానూ, హృదయానికి అత్యంత సన్నిహితుడుగానూ సాక్షాత్కరిస్తూ ఉండేవాడు. గూడకట్టు కట్టుకుని చిన్నపిల్లల్ని వెంటబెట్టుకుని సిగరెట్టు—పొగలు విడుస్తూ నారాయణగూడా హోటలు వైపుకు వెళుతుంటే ఆ వ్యక్తిని చూసినవారెవ్వరు కూడా ఆంధ్రరాష్ట్రానికి సమాచార డైరెక్టరుగాను, ఆంధ్రప్రదేశ్‌లో అడిషనల్ డైరెక్టరుగాను పెద్ద పదవులు అలంకరించారని అనుకోరు; అదే ఈయన నిరాడంబరత్వం.

ఆలిండియా రేడియోలో హైద్రాబాద్ కేంద్ర గ్రామీణ కార్యక్రమముల ప్రొడ్యూసర్‌గా ఉంటూ హఠాత్తుగా హృద్రోగంవల్ల ఆయన మన మధ్య నుంచి వెళ్ళిపోయారు. ఆయన యీ అకాల మరణానికి అశ్రువులు రాల్చని సాహితీబంధువు ఉండడు. ప్రఖ్యాత నవలాకారునిగానూ, నాటకకర్తగానూ, ప్రశంసలు పొంది, చలనచిత్ర పరిశ్రమలోకి దూకి అనేక చిత్రాలకు మాటలు వ్రాయటమే కాకుండా,—స్వయంగా దర్శకత్వం చేసిన ఘటికుడు. చివరి సమయంలో దేశంలో రక్షణ నిధికి మాటపదపొర్లు సమర్పించి చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి తన సంసిద్ధతను వెల్లడించారు.

బహురూపక, సాహిత్య వ్యాసకాల్లో సతమవుతూ నిత్యమూ కొత్తదనాన్ని అన్వేషిస్తున్న ఆయన భౌతిక శరీరాన్ని, యిక మనం చూడలేము. ఆయన రచనల్లోనే, ఆయన ప్రతిబింబం చూసుకో కలుగుతాం.

ఆయనెవరో కాదు; ఇంకా ఏభై సంవత్సరాలు కూడా నిండని, శ్రీ టి. గోపీచంద్‌గారే!

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.



"హారి! నా తస్సాగొయ్యా! ఖామందులు కొనుక్కురమ్మన్న ప్యారీ మిఠాయిలన్నీ తినేశాను!"

ప్యారీ మిఠాయిలు అనివార్యమైనవి. ప్రతీవారు అభిలషిస్తారు; రుచికరమైనవి, పుష్టికరమైనవి.


(ఈ రుచికరమైన రకరకాలు వారండి) కాఫి టాఫీ • మిల్క్ టాఫీ
సూపర్ బటర్ స్కాచ్
లెమన్ బార్లీ కోకోనట్సు

ప్యారీ అవునో కాదో గమనించండి రాపర్ మీద పేరు ఉంటుంది

Parry's

తయారీ: ప్యారీస్ కన్‌ఫెక్షనరి లిమిటెడ్, మద్రాసు


JWT/PRS/1986



MANUFACTURERS:
SEENU & CO MADRAS-21.

SELLING AGENTS:
DEVI AGENCIES, MADRAS-21.

స్టాకిస్టులు : M/s దాదా & కంపెనీ (మహబూబ్ గంజ్,) హైద్రాబాద్-1.





ఓం : తత్ : సత్

సుఖ జీవిత సేవ

"సిద్ధవైద్య మహిమ"

సిద్ధులసాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

కే. టి. కృష్ణమూర్తి ఆచారిగారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎఱ్ఱరంగు పొడలు, దద్దులు, పోట్లు, గజ్జి,(చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట,నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్ నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి(వేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదమునందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలు చేతులు (వేళ్లు తగ్గుట, ముక్కుసొట్ట పడుట, చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు 7/-
తపాల ఖర్చు రు. 1—75.

స్నానమునకు ఉత్తమమైన 8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 2-50
తపాల ఖర్చు రు. 1—25.

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

5/22, మేల్ మాయిల్ P. O. (N. A. Dt.)

విచిత్ర వివాహం

8-వ పేజీ తరువాయి

నుండి రాలుగాయితనం బాగా అబ్బింది. లేమివళ్ళ వంటిమీద నగానట్రా లేకపోయినా చూపరులను ఇట్టే ఆకర్షించే అందం, అవయవ సౌష్టవం భగవంతుడు ప్రసాదించాడు. తన తెలివితేటలతో ఇట్టే ఎదటివారికి టోపీ వేసేస్తుంది. అలాంటి చలాకీతనం ఆమెలో ఉంది. తన కూతురు చాలా తెలివిగలదని, తన బ్రతుకుతీరు ఏదో చూచుకోగలదు లెమ్మని రావుగారు సరిపెట్టుకుని కాస్త స్థిమిత పడ్డారు.

కామజ్యోతి చిన్నప్పటినుంచీ శాస్త్రిగారి కుటుంబంతో సన్నిహితంగా ఉండేదేమో, శాస్త్రిగారి కుటుంబాన్ని, తమ కుటుంబాన్ని పోల్చుకున్నప్పుడల్లా శాస్త్రి కుటుంబం అంటే ఆ పిల్లకు ఈర్ష్యగా ఉండేది. తమకూ ఇంత ధనం ఉంటే తనిలా పనిమనిషిగా ఉండేదా!

పైగా రోజ్ కు ఇప్పుడు పెళ్లి సంబంధాలు చూస్తున్నారుట. తన తల్లిదండ్రులకేమో తిండికే భారమైంది తను. తనతో పోలిస్తే రోజ్ పెద్ద అందగత్తెంకాదు. కాకపోతే కాస్త డబ్బుంది. ఎలాగైనా ఈ సంబంధం తప్పిపోయి రాజా తనను చేసుకుంటానంటే .... ఇలాంటి ఆలోచనలతో సతమతమైపోతున్న ఆ పిల్ల శాస్త్రిగారి ఇంట్లో అతి చనువుగా, అణుకువగా ప్రవర్తిస్తూ అందరి అభిమానం సంపాదించుకుంది.

ఈలోగా—అంటే ఓ వారం రోజుల తర్వాత శాస్త్రిగారికి ఓ తంతి వచ్చింది. అందులో రాజా రేపు వస్తున్నానని, ఫస్టుక్లాస్ వెయిటింగ్ రూములో తనను కలుసుకోవాలనీ ఉంది.

శాస్త్రిగారి హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఈశ్వరునికి తన సేవలన్నీ నచ్చాయనీ, తనకు ఈనాటికి ఆయన కటాక్షం లభించిందని పొంగిపోయాడు. ఆ మర్నాటిదాకా ఆ ఇంట్లో పూజలూ పునస్కారాలూ.....

తనను చూసేందుకు ఇంతకాలానికి ఎవరో పెళ్లికొడుకు వస్తున్నాడన్న వార్త వినగానే 'రోజ్' ముఖంలో కళాకాంతులు కాస్త చిందులాడాయి. మనిషి కొంచెం తేటగా కన్పించసాగింది.

అందరికన్నా సుబ్బు ఆనందం పట్టరానిదైపోయింది. అతగాడి ఆనందం తన చెల్లెలు పెళ్లవుతున్నందుకు కాదు; తన కాబోయే బావగారు పెద్ద ఉద్యోగస్తుడు కనుక. తన కేదైనా మంచి ఉద్యోగమిప్పిస్తాడని ఆశ. అప్పుడే ఆ విషయంలో తన చెల్లెలితో మంతనాలు ప్రారంభించాడు కూడా .... తన కేదన్నా మంచి ఉద్యోగం చూసిపెట్టమని రాజాను అడగాలనుకున్నాడు కూడా.

ఇహ కామజ్యోతి మనస్సులో ఈ సంబంధం రోజ్ కు నిశ్చయం కాబోతోందంటే ఎంత ఈర్ష్య పేరుకుపోయిందో చెప్పటం అనవసరం. అయినా అందరితోపాటు ఆమెకూడా ఈ తతంగం సర్దాగానే ఉంది.

ఈ విధంగా ఎవరి ఆలోచనల్లో వాళ్ళుండగా 'రాజా' చెప్పిన ఆ మర్నాడు రానే వచ్చింది

(సశేషం)

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తరువాయి

మంత్రి భావించారన్నమాట. అంటే దేశంలోని ప్రజలంతా ఒకేబిగిన యుద్ధసన్నద్ధు లౌతుంటే ప్రభుత్వం ఇదంతా భ్రాంతి అన్న దృక్పథంతో వ్యవహరిస్తున్న దనుకోవాలి. లోని పరిపాలనలో చూద్దామంటే దాన్ని క్రమబద్ధం చేసే ప్రయత్నాలు ఇంకా ప్రారంభం కానేలేదు. సమావేశాలు, సంఘాలు యథాప్రకారం ఏర్పాటవుతూనే ఉన్నాయి. కాఫీ ఖర్చు తప్ప ఫలితం సున్న. మీదా బిక్కలతో సహా జనమంతా, చెమటోడ్చి దాచుకున్న పొదుపు ధనాన్ని కూడా దేశరక్షణ నిధిలో పోస్తుంటే సాంస్కృతిక వ్యవహారాల శాఖ నాటకశాలల నిర్మాణాలకు నాటక ప్రదర్శనాలకు పథకాలేస్తున్నది. కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సిన్హా ఇటీవలే జపాన్‌నుండి వచ్చారు. కొలంబో ప్రణాళిక సమావేశానికి వెళ్లే భారతీయ ప్రతినిధివర్గ నాయకురాలుగా త్వరలో ఆస్ట్రేలియా వెళ్లబోతున్నారు. అసలీ ఉపమంత్రులు, ఉత్తరోత్తరా మంత్రులుగా శిక్షణ పొందేవారి జాబితాలో తృతీయశ్రేణి వాళ్లుట! దేశంమీది డబ్బుతో దేశం అంతా చూడటం వీళ్ల రివాజుట!

దేశరక్షణ నిధికి డబ్బు దస్కమూ వెండీ, బంగారం ఇస్తున్న ప్రజను ఆ పూపు అలాగే కొనసాగించమని ఆర్థికమంత్రి అర్థించారు. అయినా ఆయన మాత్రం అనవసరపు ఖర్చు తగ్గించే ప్రయత్నమేమీ చేయలేదు. "మధ్యనిషేధ మూర్తిత్రయంలో" శ్రీ మొరార్జీ దేశాయిది అధ్యక్షపీఠం. మిగిలిన ఇద్దరు శ్రీయుతులు దాతార్ (మంత్రి), శ్రీమన్నారాయణ్ (ప్రణాళికా సంఘ సభ్యుడు). ప్రతి కేంద్రానికి లక్ష రూపాయల ఖర్చుతో మద్యనిషేధ సేవకుల శిక్షణా కేంద్రాలు నెలకొల్పవలసిందిగా ఉత్తర్వులు చేయటం జరిగింది. ఈ లక్ష్యం అమలులో ఏ రాష్ట్రానికైనా నష్టం సంభవిస్తే ఆ మొత్తంలో సగం ధనం కేంద్ర సంబంధ నిధుల్లోంచి తీసి ఇస్తుందని కూడా ఆర్థికశాఖ మంత్రి ఒప్పుకోవటం జరిగింది కూడా.

చాలామంది కాంగ్రెసు సభ్యులు ఇంకా తదితర్వా గల అంతనా సంఘాల్లోంటివి—పనలేని పథకాలని ఎంత మొత్తుకున్నా కోట్లకొద్దీ ధనాన్ని ప్రధానమంత్రికి ప్రియమైన సంఘసేవా సంస్థ, సమాజ వికాస పథకాల పైన వెచ్చించటం జరుగుతున్నది.

యుద్ధానికయ్యే అతి భారీ వ్యయంకు తట్టుకునే స్తోమతు లేకనో ఏమో ప్రభుత్వం దేశరక్షణానికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందని ప్రజలను కోరుతూనే ప్రభుత్వం చైనా దుష్ట మృగం బారినుండి దేశాన్ని రక్షించుకునేందుకుగాను పరిపాలనా వ్యవస్థలో తన ఖర్చును తగ్గించుకునే ప్రయత్నమేమీ చేయటంలేదు. చేస్తుందనేందుకు ఇంత వరకు దాఖలా కూడా లేదు.

తనింతవరకు ఏదో ఊహాలోకంలో ఉన్నానని బహిరంగంగా ప్రకటించటం ఓ ఘరానా దేశపు ప్రధానమంత్రి లక్షణం కాదేమో! పైగా గతాన్ని త్రవ్వుకోవలసిన సమయం కాదని ప్రధానమంత్రి అనటం కూడా న్యాయంకాదు. ఎందుకంటే ఈ ఇంకా వెనక ఉన్నంత పటిష్ఠంగా చెక్కు చెదరకుండానే వుందన్న విషయం 1962 అక్టోబరు 31 న న్యూయార్కులో ప్రచురింపబడిన "శ్రీ నెహ్రూతో ఇంటర్వ్యూ"లో వెల్లడయింది:

సోవియట్ దృక్పథంలోని మార్పుపైన వ్యాఖ్యానించమని శ్రీనెహ్రూనుకోరగాఆయన"క్యూబాలాంటి చోట్ల ఏర్పడ్డ పరిస్థితులవల్లనే రష్యన్లకు, చైనా ప్రక్క చేరాల్సిన పరిస్థితి ఏర్పడిందని అనుకుంటున్నాను" అన్నారు. అంటే అమెరికన్లు క్యూబాలో రష్యన్లను రాకెట్లు నెలకొల్పుకోనిస్తే వాళ్ళ భారత దేశానికి సహాయం వచ్చేవాళ్లన్నమాట.

గతం విషయం కొంచెంచూస్తే, మన నీఫా ప్రాంతం 'చైనీయులకు జయం' అన్న భ్రాంతి ఎవరు ఎలా కలిగించింది తెలుసుకునే అధికారం దేశానికి ఉందంటే తప్పులేదు. వాస్తవానికి, అక్కడి సైన్యానికి తగినంత తిండీతిప్పలు, గుడ్డలు, ఆయుధాలులేవు. పైగా మంచులో నిలిచి పోట్లాడేందుకు కాన్వాస్ బూట్లుట! తమశాఖ జెట్ విమానాలు, టాంకులు, మెషీన్‌గన్‌లు ఉత్పత్తి చేస్తున్నదని శ్రీ కృష్ణమీనన్ భుజాలు చరుచుకోటానికిగల కారణం? యుద్ధరంగంలో ఉన్న మన సైనికులు దుప్పట్లు కూడా లేకుండా ఉండటానికి కారణం? విమానాలకు బదులుగా విమాన వాహక నౌకల కొనుగోలుకు కారణం?—ఇవన్నీ దేశం తెలుసుకోవాల్సిన విషయాలు.

పోనీ, ఈరోజు పరిస్థితేమిటటా! అసాధారణ పరిస్థితి ప్రకటించకముందే, ఉక్కుశాఖమంత్రి తన శాఖ అధికార్లను పంపి,— తమ ఉక్కు ప్రాజెక్టులను సందర్శించి, దేశరక్షణకు ఏమేం కావాలో చెప్పవలసిందని రక్షణశాఖ ఉన్నతాధికార వర్గాన్ని కోరటం జరిగింది. తమ కేంకావాలో ఇంకా తమకే తెలియదని రక్షణశాఖ జవాబు! రక్షణ శాఖకు కావలసిన ఏయే వస్తువులు తయారుచేయాలో సూచించవలసిందని అడిగినప్పుడుకూడా ఇలాంటి జవాబే ఎదురైంది!

ముపూరు పదేళ్ల క్రిందట ముందుగుండు సామగ్రి ఆయుధాలు సరఫరా చేయగలరా అని భారత ప్రభుత్వ రక్షణశాఖ బ్రిటిష్ ప్రభుత్వానికి అడిగ్గా పరే మ్యుబ బ్రిటిష్ ప్రభుత్వం తెల్పింది. ఒకవారం తరాత్వ ఆయుధాలను విమానాల్లో భారతదేశానికి పంపగలరా అని మన ప్రభుత్వం అడిగినప్పుడు కూడా బ్రిటిష్ ప్రభుత్వం పన్నెండు గంటల లోపలనే తమ ఆమోదాన్ని తెల్పటం జరిగింది. ఒకటి రెండు రోజులు గడిచింతర్వాత. బ్రిటిష్ ప్రభుత్వానికే విసుగేసి అసలుమీకు ఇంకా ఆయుధాలు కావాలా అక్కర్లేదా అని భారత ప్రభుత్వాన్ని అడిగింది. అప్పుడు "పచ్చజెండా" చూపటం వెంటనే విమానాల్లో ఆయుధాలను పంపటం జరిగింది. లేకపోతే 48 గంటలముందుగానే అవి రావాల్సింది. ఇలాంటి అవకతవకకు, ఏ ఇతర ప్రజాస్వామ్య దేశంలోనన్నా అయితే, సైన్యాధిపతిని సైనిక విచారణకు నిలబెట్టేవారు. మన ప్రధానమంత్రిమాత్రంకృష్ణమీనన్‌కు కొత్తపదవి కట్టబెట్టాలనుకున్నారు.

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.

ప్రతి విద్యాలయంలోను గ్రంథాలయంలోను ఉండవలసిన పుస్తకాలు

	రూ.పైసా
మన భారతరాజ్యాంగం	
ప్రొఫెసర్ ఎం. వెంకటరంగయ్య	1–25
మన పరిపాలకులు ,,	1–25
మన రాజకీయాలు ,,	0–75
మన వైదేశికవిధానం ,,	0–60
విచిత్రజీవులు(సాంఘికనాటకం)హితశ్రీ	2–00
సువర్ణరేఖలు (కథలసంపుటి)	
బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు	1–50
టామ్‌బ్రౌన్ స్కూల్‌డేస్ (తెలుగు)	
కె. వెంకట్రావు	1–20
రాబ్‌రాయ్ (తెలుగు) కె. ఉమాబాల	0–80
డేవిడ్‌కాపర్‌ఫీల్డ్ (తెలుగు)	
ఎస్. ఎస్. ఆర్. మూర్తి	0–60
గలివర్స్ ట్రావెల్స్ (తెలుగు)	
కె. వెంకట్రావు	0–70
లోర్నాడూన్ (తెలుగు) ,,	0–70

ప్రతులకు: తెలుగువిద్యార్థి ప్రచురణలు, పోస్టుబాక్సు నెం. 1, మచిలీపట్నం

మీరు ఉబ్బసముతో బాధపడుతూ ఉంటే ఎఫాజోన్ వాడండి



తయారీ మరియు పంపకపు దారులు:
జె ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ
JMEY-I-TEL

ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రకటనలు మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి

కేశకామిని (మూలికా తైలము)

బట్టతలను, తెల్లవెంట్రుకలు నల్లబడుట, మరియు ఇతర శిరోరోగములు నివారించుటలో ఉత్తమగుణము నిచ్చును. అనేక హిమాలయ మూలికలు, పుష్పరసములతో, నిపుణులచే పరిశోధనచేసి తయారుచేయబడినది.

ఈ తైలము వాడిన శ్రీ నందకుమార్ సక్సేనా, న్యూఢిల్లీ ఈ క్రింది యోగ్యతాపత్రమును ఇచ్చియున్నారు:


వాడేముందు



వాడిన 28 రోజుల తరువాత



కేశకామిని కాన్‌సన్‌ట్రేటెడ్ వాడిన 34 వారము తరువాత



"గత పది సంవత్సరములనుండి తల వెంట్రుకలు ఊడిపోవడం, గజ్జి దురదతో బాధపడుచున్నాను లభించిన అన్ని రకముల నూనెలు, లోషనులు, ఎంతో ఖరీదైనవికూడ వాడిచూచినాను లాభం లేకపోయినది. నుదురు భాగం, తల మధ్యభాగం బోడి అయిపోయే స్థితికి వచ్చినది. 28 సం॥లు. వయస్సుకే నాకు దురదృష్టసంప్రాప్తించినందుకు బాధపడ్డాను. ఏదో ఒక సందర్భంలో "కేశకామిని" ప్రకటన చూడటం తటస్థించింది. దీనిని వాడినతరువాత తల చర్మంమీద నూతన మార్పు గోచరించింది. పక్షం రోజుల్లో వెంట్రుకలు వూడిపోవడం నిలిచిపోయి తిరిగి వెనుకటి మాదిరిగా దట్టంగా వెంట్రుకలను పెంచుకోవలెనని తహతహ పుట్టింది. చేసేవారిని సంప్రదించి వారి సలహా ప్రకారం కేశకామిని కాన్‌సన్‌ట్రేటెడ్ మూలికా తైలం వాడాను. వెంటనే మెదడులోను, కళ్ళలోను చల్లదనం ఏర్పడి మంచిగుణం కన్పించింది. అది మెదడుకు, కళ్ళకు మంచి టానిక్ గా పనిచేస్తుందని గ్రహించాను. కేశకామిని మూలికా తైలము వాడాను. జుట్టు పెరగదని నిరాశ పొందిన నాకు మంచి ఫలితం చేకూర్చింది. వెంట్రుకలు మొలచినవి. శీఘ్రంగాను, అమోఘంగాను నాకు కలిగిన ఫలితాన్ని ఏవిధంగా వాగ్దానం చేసినానో తెలియడంలేదు.- నేను 'కేశకామిని' ఉత్పత్తిచేసినవారికి ఎంతో ఋణపడియున్నాను."

Manufacturers.

Sharman Brothers

(Botanical Research Division)

P. B. No. 2512, New Delhi-12.

Distributors for Andhra Pradesh excluding Hyderabad, Secunderabad

మినర్వా ఏజెన్సీస్ (ఇండియా)

పోర్కు రోడ్, విజయవాడ - 1.

న్యూఢిల్లీ లేఖ

ఆయనకన్నా, ఆయన కూతురే చయం కొన్నా మంచి రాజకీయవేత్త. పత్రికా విలేఖర్లతో ప్రసంగిస్తూ "ప్రస్తుతం దేశంలో ఉబుకుతున్న ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని, సహాయాన్ని ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోవాలని ! దురాక్రమణదారులను వెనక్కు తరిమికొట్టటమేకాక, దేశం ఎదుర్కొనే ఇతర సమస్యలను కూడా పరిష్కరించుకోవాలని" అన్నారు అయితే వూహాలోకంలో ఉన్న శ్రీ నెహ్రూ మేల్కొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలుగుతారా అనేదే ప్రశ్న !

చైనా చేసిన దురాక్రమణవల్ల ఏ ఉపయోగం జరిగింది భారతదేశాని మిత్రులెవరో తెలుసుకునే అవకాశం కలిగింది. ఒక్క కమ్యూనిస్టు దేశంగానీ, ముఖ్య ముస్లిం దేశం ఇంతవరకు భారతదేశంపట్ల సానుభూతిమాటే వల్కలేదంటే ఇంకా సహాయం సంగతి చెప్పటం దేనికి దీనికి వ్యతిరేకంగా కామన్వెల్త్ లోని శ్వేత జాతి రాజ్యాలు, అమెరికా తదితర నాటో రాజ్యాలు నిర్నిబంధంగా భారతదేశాన్ని బలపరచినై.

చైనా ఉద్దేశ్యాలను, పథకాలను గురించి ఇక్కడ వూహాగానాలు జరుగుతున్నాయి. గెరిల్లా యుద్ధ విధానంపైన మావ్—సే—టుంగ్ రచించిన పుస్తకం ఈ విషయాన్ని బాగా తెల్పుతుంది. కెప్టెన్ బి హెచ్ లిడెల్—హార్ట్ అలా అన్నారు. "గెరిల్లా, దురాక్రమణ యుద్ధాలను కలిపి ప్రయోగించటం, ఆగ్నేయ ఆసియాలో విపరీత విజయాన్ని సాధించిపెట్టింది ఇలాంటి ఉద్యమాలు ఎందుకు ఏర్పడుతున్నాయనే దానికి సమాధానం, ఈనాటి పరిస్థితికి ఇలాంటిదే తగిందని. దురాక్రమణ ఒక . నిర్ణీతమైన, పథకంలోనే ఉంటుంది. చక్కగా నెమ్మది నెమ్మదిగా ఆక్రమణ సాగించవచ్చు. చిన్న చిన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకోటం, ఇంకో పక్క సంప్రదింపులకు సంసిద్ధతను ప్రకటించటం జరుగుతుంది."

ఇప్పుడు భారత సరిహద్దుల్లో జరుగుతున్నది కూడా ఇదే ఇంక దేశంలో ఉన్న వర్గవర్గ విద్వేషాలు, జాతీయతాభావం, సంఘంలోని అసంతృప్తి రెచ్చగొట్టి సద్వినియోగ పర్చుకోవటం రెండో దశ. ఇంగ్లీషువాళ్ల పుస్తకాలు చదివి మెదడు మూసుకుపోయిన కొండజాతుల ప్రజలకు సన్నిహితు లయ్యేందుకు చైనీయులు ప్రయత్నిస్తున్నారు ప్రతి తెగలోనివారికి రేషన్‌కార్డులు ఇచ్చి అందరికీ చాలినంత తిండి, మద్యం ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. అంటే భారతప్రభుత్వం మద్యనిషేధ విధానాన్ని వీళ్ళు తమ కనుకూలంగా వినియోగించుకుంటున్నా రనేది తెల్లమవుతూనే ఉంది. కారల్ మార్క్స్ వదిలిన కల్లోల శక్తుల మయమైన ఈ ప్రపంచంలో ఒక స్వతంత్ర దేశంగా భారతదేశం నిలబడాలంటే ఎలాంటి సన్నాహాలు చేసుకోవాలనేది ఈ విషయం బోధపరుస్తున్నది. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Stret, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


రెమి
Remy
పౌడర్
MALINI